శనివారం
20•1•2018
హైదరాబాద్

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

శనివారం
20•1•2018
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 223
• పేజీలు : 20 + (24/16)

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE



PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD



పాఠకులకు వందనం

ఎదుగుదలలో నమస్తే తెలంగాణ పరుగు

గణనీయంగా పెరిగిన పాఠకులు

రాష్ట్రంలో మూడో స్థానం

నాలుగేండ్లలో **88%** పెరిగిన నమస్తే తెలంగాణ రోజువారీ పాఠకుల సంఖ్య



(అంకెలు లక్షల్లో)

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఇది తెలంగాణ విజయం! నమస్తే తెలంగాణ ఘన విజయం! ఏడేండ్లకాలంలో వడివడిగా అడుగులేసిన నమస్తే తెలంగాణ.. అసంఖ్యాక పాఠకుల ఆదరణ చూరగొంటున్నది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజూ 31,49,000 మంది పాఠకుల చేతుల్లోకి నమస్తే తెలంగాణ పత్రిక వెళుతున్నదని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే-2017 వెల్లడించింది. ఈ ఘన విజయాన్ని కట్టబెట్టిన పాఠకులకు వందనం. తెలంగాణ రాష్ట్రంలో నమస్తే తెలంగాణ మొత్తం పాఠకుల సంఖ్య 31,49,000 కాగా, ఈనాడు పత్రికకు 70.18 లక్షల పాఠకులున్నారు. 34.84 లక్షల పాఠకులతో సాక్షి పత్రిక ద్వితీయ స్థానంలో నిలిచింది. నాలుగో స్థానంలో ఉన్న ఆంధ్రజ్యోతి పత్రికకు తెలంగాణలో 23.49 లక్షల మంది పాఠకులు ఉన్నారని సర్వే లెక్క తేల్చింది.

దూసుకువచ్చిన నమస్తే తెలంగాణ

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆలంబనగా, రాష్ట్ర సాధన ఉద్యమానికి చోదకశక్తిగా 2011లో వచ్చిన నమస్తే తెలంగాణ.. అప్పటి నుంచి గణనీయంగా పాఠకుల సంఖ్యను పెంచుకుంటూ వస్తున్నది. 2012లో నమస్తే తెలంగాణకు రోజువారీ సగటు పత్రిక పాఠకులు (ఏఐఆర్) 5,06,000 ఉంటే.. 2013లో

మిగతా 4వ పేజీలో

సీతారామ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్

స్టేజ్-1కు కేంద్ర అటవీశాఖ చెన్నై ప్రాంతీయ కార్యాలయం అనుమతి

1531 హెక్టార్ల అటవీభూమి నీటిపారుదలశాఖకు

మంత్రులు హరీశ్, తుమ్మల హర్షం

ఇక మరింత వేగంగా ప్రాజెక్టు పనులు

హైదరాబాద్, ఖమ్మం, నమస్తే తెలంగాణ:

పూర్వ ఖమ్మం, ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాల్లోని సుమారు 6.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో తలపెట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావుల ప్రత్యేక చొరవ ఫలించింది. ఇప్పటిదాకా ఈ ప్రాజెక్టు పనులకు అడ్డంకిగా ఉన్న అటవీ భూముల అనుమతులు ఎట్టకేలకు లభించాయి. సీతారామ ఎత్తిపోతల పథకం స్టేజ్-1లో భాగంగా 1531 హెక్టార్ల (3781 ఎకరాలు) అటవీ భూముల సేకరణకు కేంద్ర అటవీశాఖ చెన్నై ప్రాంతీయ కార్యాలయం శుక్రవారం అనుమతులు ఇచ్చింది. తెలంగాణ రూపురేఖలను పూర్తిగా మార్చేయనున్నాయని

మిగతా 4వ పేజీలో

క్లీన్ అథారిటీ ఆఫ్ టోక్యోతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

ఐఎస్ఈ పుడ్స్‌తో లెటర్ ఆఫ్ ఇంటెంట్.. మంత్రి కేటీఆర్ సమక్షంలో సంతకాలు

జపాన్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులతోనూ భేటీ 4

వచ్చేనెల సెట్ నోటిఫికేషన్లు

ఆన్‌లైన్ ప్రవేశపరీక్షలు పూర్వ పది జిల్లాల్లోనే

స్వల్పంగా పెరుగనున్న పరీక్ష ఫీజులు



సిద్దిపేట జిల్లా రంగనాయకసాగర్ ఎడుమ కాల్వ పనులను శుక్రవారం ఉదయం బుల్లెట్‌పై తిరుగుతూ పరిశీలిస్తున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు. 18

కాంగ్రెస్ రాష్ట్రాల్లో కరంటు సంగతి చూద్దామా?

కాంగ్రెస్ నాయకులకు మంత్రి హరీశ్‌రావు ప్రశ్న 4

రాష్ట్ర బీజేపీ నేతల తీరు కుడితిలోపడ్డ ఎలుకలా ఉందని వ్యాఖ్య

ఆప్‌కు ఈసీ ఝలక్

20మంది ఢిల్లీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు రాష్ట్రపతికి కేంద్ర ఎన్నికల సంఘం సిఫారసు

చేటు తెచ్చిన లాభదాయక పదవుల వ్యవహారం 5





క్లీన్ అథారిటీ ఆఫ్ టోక్యోతో ఎంవోయూ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్, ప్రభుత్వసలహాదారు వివేక్, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్



ఐఎస్ఈ ఫుడ్స్‌తో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న మంత్రి కేటీఆర్, ప్రభుత్వ సలహాదారు వివేక్, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంవో అదనపు కార్యదర్శి శాంతికుమారి, మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

క్లీన్ అథారిటీ ఆఫ్ టోక్యోతో ఒప్పందం

- ఐఎస్ఈ ఫుడ్స్‌తో లెటర్ ఆఫ్ ఇంటెంట్
- మంత్రి కేటీఆర్ సమక్షంలో సంతకాలు
- జపాన్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులతోనూ భేటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రి కే తారకరామారావు ఆధ్వర్యంలో జపాన్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర బృందం శుక్రవారం పలు ఒప్పందాలపై సంతకాలు చేసింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. మున్సిపాలిటీల్లో ఘన వ్యర్థాల నిర్వహణపై పరస్పరం సహకరించుకొనేందుకు జపాన్‌కు చెందిన 'క్లీన్ అథారిటీ ఆఫ్ టోక్యో'తో ఒప్పందం చేసుకుంది. ఈ ఎంవోయూ ద్వారా మానవ వనరులు, సాంకేతిక వనరులను పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ ఒప్పందంపై మంత్రి కేటీఆర్, జపాన్‌లో భారత రాయబారి సుజన్ ఆర్ చినోయ్ సమక్షంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, టోక్యో క్లీన్ అథారిటీ ఉపాధ్యక్షుడు యేష్మిసాటో సంతకాలు చేశారు. మరో కార్యక్రమంలో ఐఎస్ఈ ఫుడ్స్‌తో కుదిరిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై జయేశ్‌రంజన్, ఐఎస్ఈ చైర్మన్ హికోనోబు ఐసీ సంతకంచేశారు. ఐఎస్ఈ ఫుడ్స్ సంస్థ రాష్ట్రంలో సోలార్‌పార్కు ద్వారా కోడిగుడ్ల నిల్వ సామర్థ్యాన్ని పెంచుకొనేందుకు ఉద్దేశించిన పైలట్ ప్రాజెక్టును చేపట్టనుంది. కోళ్ల పరిశ్రమలో స్థానికంగా మానవ వనరుల అభివృద్ధి, శిక్షణ ఇవ్వటానికి తోడ్పాటును అందించనుంది. మంత్రి కేటీఆర్ జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జేఈటీఆర్వో) ప్రతినిధులతో భేటీ అయ్యారు. జేఈటీఆర్వో ప్రధాన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో ప్రసంగించిన కేటీఆర్.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమ్యాలు, అందుబాటులో ఉన్న వనరులు, టీఎస్ఐపాస్‌ను వివరించారు. అంతకుముందు టోక్యోలోని బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్, సీఎంవో అదనపు కార్యదర్శి శాంతికుమారి, మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులున్నారు.



శుక్రవారం డిప్యూటీ సీఎం మహమూద్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శంకర్‌లూక్ (ఎడమవైపు). చిత్రంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్

రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా శంకర్‌లూక్

హైదరాబాద్/రాంనగర్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా బీ శంకర్‌లూక్ నియమితులయ్యారు. ఇప్పటివరకు కమిషన్ వైస్ చైర్మన్‌గా కొనసాగిన వరంగల్ జిల్లాకు చెందిన రాజారపు ప్రతాప్ తన పదవికి రాజీనామా చేయగా.. దీన్ని ఆమోదిస్తూ మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శి ఎం దానకిశోర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈయన స్థానంలో హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన శంకర్‌లూక్‌ను ప్రభుత్వం నియమించింది. మైనారిటీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా శంకర్‌లూక్ చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన సేవలను గుర్తించి, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు, ఎంపీ కవిత, హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్‌తో వెళ్లి డిప్యూటీ సీఎం మహమూద్ అలీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



శుక్రవారం టీపీయూఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి , ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు కూడా ఉన్నారు

వచ్చేనెల సెట్ నోటిఫికేషన్లు

ఆన్‌లైన్ ప్రవేశపరీక్షలు పూర్వ పదిజిల్లాల్లోనే

స్వల్పంగా పెరుగనున్న పరీక్షఫీజులు

సెట్స్-2018 కమిటీ సమావేశం నిర్ణయాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో 2018-19 విద్యాసంవత్సరంలో తొలిసారిగా ఆన్‌లైన్లో నిర్వహించనున్న ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీజీఈసెట్ పరీక్షా కేంద్రాలను పూర్వ 10 జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నామని, అందుకు సంబంధించి కన్వీనర్లు కేంద్రాలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని రాష్ట్ర ఉన్నతవిద్యా మండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం 2018 సెట్స్ కమిటీ సమావేశాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం పాపిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వచ్చేనెల ప్రవేశ పరీక్షల నోటిఫికేషన్లు వెలువడుతాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో పరీక్ష ఫీజులు కూడా స్వల్పంగా పెరుగుతున్నాయని పాపిరెడ్డి చెప్పారు. ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్ వంటి అన్నిరకాల ప్రవేశపరీక్షల షెడ్యూల్‌తో సహా వచ్చేనెలలో నోటిఫికేషన్లు విడుదల చేయాలని సెట్స్ సమావేశంలో చర్చించారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షల వారీగా విడివిడిగా కమిటీ సభ్యులు సమావేశమై ప్రవేశ పరీక్షల నిర్వహణ షెడ్యూల్‌ను విడుదల చేయాలని సూచించారు. వచ్చే నెలలో అన్ని జూనియర్ కాలేజీలలో నమూనా పరీక్షలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వం, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలలో ఉచితంగా నమూనా ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించనున్నారన్నారు. ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో పరీక్ష ఫీజులు కూడా స్వల్పంగా పెరుగుతాయని, త్వరలో విడివిడిగా నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల కమిటీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారని ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. సమావేశంలో టీఎస్‌టీఎస్ అధికారులు, టీసీఎస్ ప్రతినిధులు, ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్ వంటి పలు ప్రవేశ పరీక్షల కన్వీనర్లు అధికారులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కరంటు సంగతి చూద్దామా?

కాంగ్రెస్ నాయకులకు హరీశ్‌రావు ప్రశ్న.. టీపీయూఎస్ డైరీని ఆవిష్కరించిన మంత్రి

హైదరాబాద్, నమస్తే తెలంగా:దేశంలో మిగులు విద్యుత్ ఉంటే కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వలేకపోతున్నారో సమాధానం చెప్పాలని నీటిపారుదల శాఖ మంత్రి టీ హరీశ్ రావు ప్రశ్నించారు. 'పక్కనే ఉన్న కర్ణాటకలో వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నారో పోయి చూద్దాం పద' అంటూ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం(టీపీయూఎస్) డైరీని మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల మ్యానిఫెస్టోలో వ్యవసాయానికి పగటిపూట 9 గంటల కరెంటు ఇస్తామని చెప్పలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఫల్యంతోనే కరెంటును ఇయ్యలేకపోయారని విమర్శించారు. తెలంగాణ వస్తే అంధకారమవుతుందన్న ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి మాటలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిఉంటే నిజమయ్యేవని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో చీకట్లు కాకుండా వెలుగులతో రాష్ట్రం వెలిగిపోతున్నదని, అన్నిరంగాలకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు పరిశ్రమలకు కరెంటు సరఫరా చేయలేకపోవడంతో పరిశ్రమల్లో వారానికి మూడురోజులు పవర్‌హాలిడేలు ఇచ్చేవారని ఇలా నెలకు 12 రోజులు సెలవులు ఉండటంతో సగం జీతాలు వచ్చి ఉద్యోగులు కడుపులు మాడ్చుకున్నారని అన్నారు.

కుడితిలో పడ్డ ఎలుకలా బీజేపీ

రాష్ట్రంలో బీజేపీ నాయకుల పరిస్థితి కుడితిలో పడ్డఎలుకలా తయారైందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్రమంత్రులు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని, కానీ స్థానిక నాయకులకు అది మింగుడు పడటం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ఏదోరకంగా విమర్శించాలని బీజేపీ నాయకులు ఆగమాగం అవుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టాంకాం చైర్మన్ రంగారెడ్డి, గృహనిర్మాణ సంస్థ చైర్మన్ భూమిరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టు రాంచందర్ రావు, రాంబాబు యాదవ్, గంధమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్

మూడోపేజీ తరువాయి...

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఇండియా టుడే సదరన్ కాన్‌క్లేవ్‌లో చెప్పిన మూడు ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టులలో సీతారామ ఎత్తిపోతల పథకం ఒకటి కావడం గమనార్హం. కేంద్ర అటవీశాఖ చెన్నై ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పర్యావరణ సాధికార కమిటీ సమావేశంలో ప్రాజెక్టు ప్రతిపాదనలపై ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ సుధాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వీటిని డాక్టర్ ఎంఆర్‌జీ రెడ్డి చైర్మన్‌గా ఉన్న కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రానికి సానుకూలంగా సిఫార్సు చేసింది. దుమ్ముగూడెం నుంచి రోళ్లపాడు వరకు దాదాపు 100 కిలోమీటర్ల మేరకు ప్రాజెక్టును నిర్మించడంలో అభ్యంతరాలు లేవని చెన్నై ప్రాంతీయ కార్యాలయం అధికారులు నిర్ధారించారు.

నీటిపారుదల శాఖకు 1531 హెక్టార్లు

చెన్నై ప్రాంతీయ కార్యాలయం అనుమతుల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం అటవీ డివిజన్లలోని 1201 హెక్టార్లు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, ఖమ్మం డివిజన్లలోని 330 హెక్టార్లు.. మొత్తం 1531 హెక్టార్ల అటవీ భూమిని నీటిపారుదల శాఖకు బదలాయించనున్నారు. ప్రాజెక్టులోని పైపులైన్లు, గ్రావిటీ కాల్వలు, కాల్వలపై నిర్మాణాలు, విద్యుత్‌లైన్లు, డిస్ట్రిబ్యూటరీలు, టన్నెళ్లు నిర్మించడానికి ఈ అటవీ భూములు అవసరమవుతున్నాయి. మొత్తంగా ఈ పథకానికి 7032 హెక్టార్ల భూమి అవసరం ఉండగా, దీనిలో 1531 హెక్టార్ల మేరకు పూర్తిగా అటవీ భూములున్నాయి. మరో 5501 హెక్టార్ల అటవీయేతర భూమి ఉంది. అటవీయేతర భూముల సేకరణ కార్యక్రమం ఇప్పటికే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వేగంగా కొనసాగుతున్నది. భద్రాద్రి జిల్లాలోని తొమ్మిది మండలాల్లో 340 ఎకరాలను, ఖమ్మం జిల్లాలోని రెండు మండలాల్లో 103 ఎకరాలను ఇప్పటి వరకు సేకరించారు. నీటిపారుదల శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం చెన్నై ప్రాంతీయ కార్యాలయ అధికారులు ఈ నెల 4, 5 తేదీల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాజెక్టు నిర్మించతలపెట్టిన ప్రదేశాన్ని, అటవీ భూములను పరిశీలించారు. అనంతరం శుక్రవారం జరిగిన సమావేశంలో ఖమ్మం సీఈ సుధాకర్ అటవీ భూము ల అనుమతిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సంతృప్తి వ్యక్తంచేసిన కమిటీ సభ్యులు అటవీ భూమిని బదలాయించేందుకు అంగీకరించారు.

సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇచ్చేలా కృషిచేసిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు. సీఎంకు ఉన్న చతురత, చొరవ, మంత్రి హరీష్‌రావు పట్టుదల వల్లే ఇంత త్వరగా అనుమతులు వచ్చాయి. ఇప్పటికే అటవీయేతర భూముల సేకరణ కొనసాగుతున్నది. ఇక ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేస్తాం. నిర్దేశించిన సమయంలోనే పనులు పూర్తిచేసేలా కృషి చేస్తాం. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రోత్సాహంతో ముందుకెళతాం.

– తుమ్మల నాగేశ్వర్‌రావు, రోడ్లు భవనాలశాఖ మంత్రి

స్టేజ్-2 అనుమతులూ వస్తాయనే నమ్మకం ఉంది

సీతారామ ప్రాజెక్టు స్టేజ్-1కు అటవీ అనుమతులు రావడం హర్షణీయం. స్టేజ్-2 అనుమతుల ప్రక్రియకు కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతి కోసం కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు విజ్ఞప్తిచేశాం. స్టేజ్-2 అనుమతులుకూడా త్వరలో లభిస్తాయనే నమ్మకం ఉంది. ఈ ప్రాజెక్టుకు భూసేకరణ, అటవీ, పర్యావరణ, వన్యప్రాణి అనుమతులు, పంప్‌హౌజ్‌లు, కాల్వలు, ఇతర పనులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాను. సుమారు 6.74 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టాం. ఈ ప్రాజెక్టు పూర్తయితే 3,45,534 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ఈ ప్రాజెక్టుకోసం సేకరిస్తున్న అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా జగిత్యాల జిల్లాలో భూములను గుర్తించాం. దీనికి సంబంధించి ఆ జిల్లా కలెక్టరు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌కూడా ఇచ్చారు. ప్రత్యామ్నాయ అటవీ భూముల్లో అడవులు పెంచేందుకు అయ్యే వ్యయాన్ని అంచనావేసి నీటిపారుదల శాఖకు పంపించాలని అటవీ శాఖను కోరాం. సీతారామ ప్రాజెక్టులోని అన్ని ప్యాకేజీలనూ యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం.

– హరీశ్‌రావు, నీటిపారుదలశాఖ మంత్రి

పాఠకులకు వందనం

మూడోపేజీ తరువాయి...

అది 5,28,000కు, 2014లో 6,60,00కు పెరిగింది. ఈ మూడేండ్లలో రోజువారీ సగటు పత్రిక పాఠకుల సంఖ్య ఏకంగా 12,43,000కు పెరిగింది. అంటే.. ఈ కాలంలో ఏడు ఎడిషన్ల పరిధిలో నమస్తే తెలంగాణ పాఠకులు 88.3 శాతం పెరిగారని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే వెల్లడించింది. తెలంగాణలో ఏడు ఎడిషన్లు కలిగి ఉన్న ఈనాడు 2014తో పోల్చితే 31,77,000 మంది రోజువారీ (ఏఐఆర్) పాఠకులతో (17.8%) వృద్ధి పొందింది.

సాక్షి పాఠకుల సంఖ్య 2014లో 13,12,000 ఉంటే అది తాజాగా 12,88,000కు తగ్గింది. అంటే 1.8% తగ్గుదల ఉన్నది. ఇక ఆంధ్రజ్యోతికి పది లక్షల మంది (62.8%) రోజువారీ పాఠకులు ఉన్నారు.

తెలంగాణలో రోజువారీ పత్రిక సగటు పాఠకులు (ఏఐఆర్)

పత్రిక పేరు	పాఠకుల సంఖ్య
ఈనాడు	31,77,000
సాక్షి	12,88,000
నమస్తే తెలంగాణ	12,43,000
ఆంధ్రజ్యోతి	10,00,000
దక్కన్‌క్రానికల్	2,43,000
టైమ్స్ ఆఫ్ ఇండియా	1,30,000
హిందూ	1,17,000
వార్త	92,000
సియాసత్	74,000


తెలంగాణలో పత్రిక మొత్తం పాఠకులు (టీఆర్)


పత్రిక పేరు	పాఠకుల సంఖ్య
ఈనాడు	70,18,000
సాక్షి	34,84,000
నమస్తే తెలంగాణ	31,49,000
ఆంధ్రజ్యోతి	23,49,000
దక్కన్‌క్రానికల్	6,04,000
వార్త	3,63,000
హిందూ	3,35,000
టైమ్స్ ఆఫ్ ఇండియా	3,06,000
ఆంధ్రప్రభ	1,86,000
ఆంధ్రభూమి	1,45,000
సియాసత్	1,29,000
ఎకనామిక్ టైమ్స్	93,000
మున్సిఫ్	88,000
న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్	79,000

వార్తా ప్రపంచానికి పత్రికే రారాజు

- దేశంలో 11 కోట్లు పెరిగిన పాఠకులు
- అగ్రస్థానంలో హిందీ పత్రిక దైనిక్ జాగరణ్
- టాప్ టెన్‌లో కనిపించని ఆంగ్ల పత్రికలు
- హిందీ, ప్రాంతీయ భాషలకే పెద్దపీట

న్యూఢిల్లీ, జనవరి 19: టీవీలు, సామాజిక మాధ్యమాలెన్ని ఉన్నా.. వార్తా సామ్రాజ్యంలో పత్రికే రారాజని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే-2017 తేల్చింది. గడిచిన మూడేండ్లలో కొత్తగా 11 కోట్ల మంది పాఠకులు జతచేరారని వెల్లడించింది. 2014లో దేశవ్యాప్తంగా పత్రికలు చదివేవారి సంఖ్య 29.5 కోట్లు ఉంటే.. 2017 సర్వే నాటికి వారి సంఖ్య 40.7 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలలో పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన పాఠకుల సంఖ్యే ఎక్కువ. పట్టణ ప్రాంతాల్లో గతంలో 15.2 కోట్ల మంది పాఠకులుంటే.. తాజా సర్వే నాటికి వారి సంఖ్య 19.3 కోట్లకు పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో 14.3 కోట్ల నుంచి ఏకంగా 21.4 కోట్లకు పెరిగింది. టాప్ 10లో హిందీ, ఇతర ప్రాంతీయ భాషల పత్రికలే ఉన్నాయి. ఒక్క ఆంగ్ల దినపత్రిక కూడా టాప్‌టెన్‌లో చోటు సంపాదించలేక పోవడం విశేషం. అగ్రస్థానంలో నిలిచిన హిందీ దినపత్రిక దైనిక్ జాగరణ్ చదివేవారి సంఖ్య 7,03,77,000గా ఉన్నట్టు సర్వే వెల్లడించింది. ఆంగ్ల పత్రికల్లో టైమ్స్ ఆఫ్ ఇండియా 1,30,47,000 పాఠకులతో 11వ స్థానంలోకి వెళ్లిపోయింది. దక్షిణాదిలో మలయాళ దినపత్రిక మలయాళ మనోరమ ఏడోస్థానాన్ని దక్కించుకుంది. మన దేశంలో 12 ఏండ్లు పైబడినవారిలో 39శాతం మంది పత్రికలు చదువుతున్నారని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే వెల్లడించింది. మీడియా రిసెర్చ్ యూజర్స్ కౌన్సిల్ (ఎమ్మార్‌యూసీ) ఈ సర్వేను నిర్వహించింది. చివరిసారిగా 2014లో సర్వే జరిగింది. ఆ తర్వాత మూడేండ్ల అనంతరం తాజా సర్వే ఫలితాలను విడుదల చేశారు. ఈసారి మరింత సమగ్రంగా సర్వే ఫలితాలు వచ్చేందుకు కొత్త విధివిధానాలను ఎంచుకున్నారు. సర్వేలో భాగంగా దేశం నలుమూలల నుంచి 3.30 లక్షల మందిని ప్రశ్నించారు. గతంలో ఒక సంచికను ఎంత మంది చదివేవారు అనేది ప్రాతిపదికగా తీసుకునేవారు. ఇప్పుడు మరింత సమగ్రంగా ఉండేందుకుగాను నాలుగువర్గాలుగా విభజించారు. అందులో ఒక పత్రికను మరుసటిరోజు చదివేవారు, గత మూడు రోజులలో చదివినవారు, వారంలో చదివినవారు, గత నెలలో చదివినవారు.. అనే క్యాటగిరీలుగా విభజించారు.






దేశవ్యాప్తంగా పెరిగిన ఆవాసాలు

న్యూఢిల్లీ, జనవరి 19:

దేశవ్యాప్తంగా ఆవాసాలు 11% పెరిగాయని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే-2017 పేర్కొంది. 2014 నాటికి దేశంలో 26.76 కోట్ల ఆవాసాలుంటే.. అవి 2017 నాటికి 29.79 కోట్లకు పెరిగాయని తెలిపింది. వీటిలో 2014లో గ్రామీణ ప్రాంతాల్లో 17.75 కోట్లు ఉండగా, 2017 నాటికి అవి 19.46 కోట్లకు పెరిగాయి. అదే పట్టణాల్లో 9.02 కోట్ల నుంచి 10.33 కోట్లకు పెరిగాయని సర్వే వెల్లడించింది. దేశవ్యాప్తంగా చూసుకుంటే మూడింట రెండు వంతుల ఇండ్లు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని సర్వే తెలిపింది.

నివాసాలలో 11% వృద్ధి



ఎక్కువ రాష్ట్రాల్లో 90శాతానికిపైగా విద్యుదీకరణ

తెలంగాణలో వందశాతం

దేశంలోని ఎక్కువ రాష్ట్రాల్లో 90శాతానికి మించి విద్యుదీకరణ పూర్తయిందని సర్వే తెలిపింది. వీటిలో దక్షిణాదిలో తెలంగాణ, కేరళ రాష్ట్రాలు వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసిన రాష్ట్రాలుగా నిలువగా, ఉత్తరాదిన పంజాబ్, ఢిల్లీ రాజధాని ప్రాంతం, హిమాచల్ ప్రదేశ్ ఉన్నాయి. తమిళనాడు, ఏపీ, కర్ణాటక, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు (మేఘాలయ, త్రిపుర, అసోం మినహాయించి), గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, హర్యానా రాష్ట్రాల్లో 95% నుంచి 99% వరకు విద్యుదీకరణ జరిగినట్టు తెలిపింది. ఇక మధ్యప్రదేశ్, త్రిపుర, రాజస్థాన్, ఒడిశా రాష్ట్రాల్లో 90% నుంచి 94% విద్యుదీకరణ జరిగినట్టు వెల్లడించింది. ఇక 90%లోపు విద్యుదీకరణ జరిగిన రాష్ట్రాలుగా మేఘాలయ, అసోం, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ నిలిచాయి. పట్టిక 1 లో చూడవచ్చు

90శాతం ఇండ్లలో మొబైల్‌ఫోన్లు

దేశంలోని దాదాపు 90శాతం ఇండ్లలో మొబైల్ ఫోన్లు ఉన్నాయని సర్వేలో వెల్లడైంది. 2014లో 79శాతం ఇండ్లలో సెల్‌ఫోన్లు ఉంటే.. 2017 సర్వే నాటికి అవి 91 శాతానికి పెరిగాయి. నివాసాల పరంగా విద్యుత్ కనెక్షన్ ఉన్న ఇండ్లు గత సర్వే నాటికి 84% ఉంటే.. తాజా సర్వే సమయానికి అవి 93శాతానికి పెరిగాయి. సీలింగ్ ఫ్యాన్లు, గ్యాస్ స్టవ్‌లు, కలర్‌టీవీలు, రిఫ్రిజిరేటర్లు కలిగి ఉన్నవారి సంఖ్య కూడా పెరిగింది. విచిత్రమైన విషయం ఏమిటంటే.. దేశంలో ఏసీలు కలిగిన కుటుంబాల సంఖ్య 4శాతమే. అదికూడా గత సర్వేలో 2శాతం ఉంటే.. ఇప్పుడు రెట్టింపైంది. వివరాలు పట్టిక 2లో చూడవచ్చు. టీవీలు కలిగిన వారి సంఖ్య 2011 జనాభా లెక్కలతో పోల్చితే 14శాతం పెరిగినట్టు ఇండియన్ రీడర్‌షిప్ సర్వే తెలిపింది. మొత్తంగా 2011లో 47శాతం మందికి టీవీలు ఉంటే.. తాజా సర్వేలో అది 61శాతానికి పెరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 81శాతం ఇండ్లకు టీవీలు ఉన్నాయని తేలింది. దేశంలోని ప్రతి మూడు ఇండ్లలో ఒక ఇంటికి ద్విచక్రవాహనం ఉందని సర్వే వెల్లడించింది. అత్యధికంగా పంజాబ్‌లో 61శాతం ఇండ్లకు ద్విచక్రవాహనం ఉంది. గత సర్వేలో ఇది 47శాతంగా ఉండటం విశేషం. తెలంగాణ రాష్ట్రంలో గత సర్వే నాటికి 25శాతం ఇండ్లకు ద్విచక్రవాహనం ఉంటే.. తాజాగా అది 43 శాతానికి పెరిగింది.

20 కోట్ల ఇండ్లల్లో గ్యాస్ కనెక్షన్



దేశవ్యాప్తంగా 19.80 కోట్ల ఇండ్లకు గ్యాస్ కనెక్షన్ ఉందని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే తెలిపింది. గత సర్వే నాటికి ఇది (పట్టణ, గ్రామీణ ప్రాంతాలు కలుపుకొని) 44శాతం ఉంటే.. అది తాజా సర్వేలో 66శాతానికి పెరిగింది. 5వేల లోపు జనాభా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో గత సర్వేనాటికి 26శాతం ఇండ్లకు గ్యాస్ కనెక్షన్ ఉంటే.. తాజా సర్వే నాటికి అది 52శాతానికి పెరిగింది. 5వేలకు మించి జనాభా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఇది గత సర్వే నాటికి 37శాతం, ప్రస్తుత సర్వేనాటికి 62శాతం ఉన్నాయి.

దేశంలో 57శాతం ఇండ్లల్లోనే మరుగుదొడ్లు

తెలంగాణలో 71శాతం

దేశవ్యాప్తంగా మరుగుదొడ్లు ఉన్న నివాసాలు 57శాతమేనని ఇండియన్ రీడర్‌షిప్ సర్వే వెల్లడించింది. కేరళ ఈ విషయంలో మెరుగైన స్థానంలో ఉంది. ఇక్కడ 93శాతం నివాసాల్లో మరుగుదొడ్లు ఉన్నాయి. 29శాతంతో బీహార్ చిట్టచివరి స్థానంలో నిలిచింది. తెలంగాణలో 71శాతం ఇండ్లలో మరుగుదొడ్లు ఉన్నాయని సర్వే పేర్కొంది.

కేజ్రీవాల్‌పై ఈసీ కత్తి!

20మంది ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు నిర్ణయం

రాష్ట్రపతికి ఎన్నికలసంఘం సిఫార్సు

చేటు తెచ్చిన లాభదాయక పదవుల వ్యవహారం

ఈసీ దిగజారి వ్యవహరిస్తున్నదన్న ఆప్

హైకోర్టును ఆశ్రయించిన ఏడుగురు ఎమ్మెల్యేలు

అనర్హతవేటు పడినా కేజ్రీవాల్ ప్రభుత్వానికి ముప్పు లేదు

అసెంబ్లీలో ఆప్‌కు పూర్తి మెజారిటీ



న్యూఢిల్లీ, జనవరి 19:

ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఢిల్లీ ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన 20మంది శాసనసభ్యులను అనర్హులుగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది. రాజ్యాంగానికి విరుద్ధంగా లాభదాయక పదవులు చేపట్టారని తేల్చిన ఈసీ, ఎమ్మెల్యేలపై చర్యలకు సిఫార్సు చేస్తూ రాష్ట్రపతికి శుక్రవారం నివేదిక పంపింది. 2015లో ఆప్ ప్రభుత్వం 21మంది ఎమ్మెల్యేలను పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించింది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70మంది సభ్యులుండగా, ఆప్‌కు 67మంది ఎమ్మెల్యేలున్నారు. ఈసీ నిర్ణయంతో కేజ్రీవాల్ ప్రభుత్వానికి ముప్పులేనప్పటికీ, పార్టీకి మాత్రం పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈసీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఈసీ నిర్ణయం వెలువడిన వెంటనే ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ ప్రారంభించిన కోర్టు ఈసీ వివరణను కోరింది. ఈసీ చేసిన సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్రపతి 20మంది ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకోవడం దాదాపు ఖాయంగా కనిపిస్తున్నది. రాష్ట్రపతి అనర్హత వేటు వేస్తే, ఢిల్లీలోని 20 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమవుతాయి.

ఇదీ వివాదం..

నిబంధనల ప్రకారం కేజ్రీవాల్ ప్రభుత్వంలో ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలి. కానీ కేజ్రీవాల్ 2015 మార్చి13న 21మంది ఎమ్మెల్యేలను పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమిస్తూ, క్యాబినెట్ హోదాకు సమానమైన సౌకర్యాలను ఇచ్చారు. 1997లో తీసుకువచ్చిన చట్టం ప్రకారం ఓ ప్రజాప్రతినిధి ఆర్థిక ప్రయోజనాలు కలిగిన జోడు పదవుల్లో కొనసాగరాదు. దీనిపై 2015 జూన్19న న్యాయవాది ప్రశాంత్ పటేల్ అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ ప్రభుత్వం లాభదాయక పదవుల నుంచి పార్లమెంటరీ కార్యదర్శులను మినహాయిస్తూ ఢిల్లీ మెంబర్స్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ (రిమూవల్ ఆఫ్ డిస్‌క్వాలిఫికేషన్)-1997 చట్టానికి సవరణలు చేయగా, అసెంబ్లీ ఆమోదించింది. అయితే ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదించలేదు. లాభదాయకమైన జోడు పదవులు అనుభవిస్తున్న కారణంగా ఈ 21మందిని అనర్హులుగా ప్రకటించాలా? వద్దా? అన్నది తేల్చాలని ఈసీని రాష్ట్రపతి ఆదేశించారు. దీనిపై 21మంది ఆప్ ఎమ్మెల్యేల వివరణను కూడా ఈసీ తీసుకున్నది. వివాదం తీవ్రమవుతుండటంతో 2016 సెప్టెంబర్ 8న ఢిల్లీ ప్రభుత్వం పార్లమెంటరీ కార్యదర్శుల్ని తొలిగించింది. అనంతరం పంజాబ్‌లో పోటీకి సిద్ధమైన రాజౌరీగార్డెన్ ఎమ్మెల్యే జర్నైల్‌సింగ్ తన ఢిల్లీ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మిగిలిన 20మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఈసీ శుక్రవారం రాష్ట్రపతికి నివేదించింది.

హైకోర్టును ఆశ్రయించిన ఏడుగురు ఎమ్మెల్యేలు

ఈసీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలు శుక్రవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనర్హత విషయమై రాష్ట్రపతికి సిఫార్సులు చేశారా? అన్నది స్పష్టంచేయాలని ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం ఆదేశించింది. విచారణ కొనసాగించేందుకు వీలుగా త్వరగా సమాచారం ఇవ్వాలని న్యాయమూర్తి కోరారు.

ఈసీ దిగజారి వ్యవహరిస్తున్నది: ఆప్

తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తూ ఈసీ సిఫార్సు చేయడాన్ని ఆమ్ ఆద్మీపార్టీ తీవ్రంగా తప్పుపట్టింది. ఎన్నికల సంఘం దిగజారి వ్యవహరిస్తున్నదని విమర్శించింది. ప్రధానమంత్రి కార్యాలయ లెటర్ బాక్స్‌లా ఈసీ మారిపోయిందని ఆప్ నేత అశుతోష్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మోదీని ప్రసన్నం చేసుకుని, పదవీకాలం పొడిగించుకునేందుకే రిటైర్మెంట్‌కు మూడురోజుల ముందు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకే జోతి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించింది. ఆప్ ప్రభుత్వం నైతికంగా ఓడిపోయినందున, దానికి బాధ్యత వహిస్తూ సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బీజేపీ ఢిల్లీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు మనోజ్ తివారీ డిమాండ్ చేశారు. నైతిక ప్రమాణాలను పాటిస్తూ కేజ్రీవాల్ సీఎం పదవినుంచి వైదొలుగాలని కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది. ఈసీ నిర్ణయాన్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ తీవ్రంగా తప్పుపట్టారు. రాజ్యాంగ సంస్థ రాజకీయ సంస్థగా మారిపోయిందని విమర్శించారు. కేజ్రీవాల్‌కు అండగా ఉంటామని ప్రకటించారు.

ఆప్ ముందు రెండు ప్రత్యామ్నాయాలు

20మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం వల్ల ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వానికి వచ్చే ముప్పేమీ లేకపోయినా, ఆ పార్టీకి మాత్రం ఇది కోలుకోలేని దెబ్బ. 70 సీట్లు కలిగిన ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ బలం ప్రస్తుతమున్న 67 నుంచి 47కు పడిపోతుంది. ప్రభుత్వ మనుగడకు 36మంది ఎమ్మెల్యేల మద్దతు సరిపోతుంది కాబట్టి ఆప్ ప్రభుత్వం కొనసాగుతుంది. ఈ తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఒకటి ఉపఎన్నికలకు వెళ్లడం కాగా, రెండోది ఈసీ నిర్ణయంపై స్టే కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం. ఇప్పటికే పలు వివాదాలతో రాజకీయ ప్రాబల్యం క్రమంగా సన్నగిల్లుతున్న నేపథ్యంలో ఉపఎన్నికలకు ఆప్ సిద్ధంగా లేదు. ప్రభుత్వ పనితీరుపై కూడా ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నది. గత ఏడాది మార్చిలో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆగస్టులో జరిగిన ఉపఎన్నికల్లో బవానా అసెంబ్లీ స్థానాన్ని తిరిగి గెలుచుకోవడం ద్వారా ఆ పార్టీ తన బలాన్ని కొంత పెంచు కోగలిగింది. ఈ నేపథ్యంలో ఉపఎన్నికలకు వెళ్లడం కన్నా, ఈసీ నిర్ణయంపై న్యాయపోరాటానికి దిగేందుకే కేజ్రీవాల్ మొగ్గుచూపుతున్నట్లు సమాచారం.

బరితెగించిన పాక్

అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు

ఓ జవాను, ఇద్దరు పౌరుల మృతి.. 23 మందికి గాయాలు



ఆర్‌ఎస్ పురా సెక్టార్‌లోని ఓ గ్రామంలో పాక్ మోర్టార్‌షెల్స్ పేలుడు

జమ్ము, జనవరి 19: పాకిస్థాన్ సైనికులు మరోసారి రెచ్చిపోయారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి విచక్షణరహితంగా కాల్పులు జరిపారు. జమ్ముకశ్మీర్‌లోని జమ్ము, సాంబా, కథువా జిల్లాల్లో సరిహద్దు గుండా మోర్టార్ షెల్స్‌తో దాడులు చేశారు. ఈ కాల్పుల్లో 173 బెటాలియన్‌కు చెందిన బీఎస్‌ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ జగ్‌పాల్‌సింగ్ (49) మరో ఇద్దరు పౌరులు సాహిల్ (25), బచ్నో దేవి (50) మృతిచెందారు. ఇద్దరు బీఎస్‌ఎఫ్ జవాన్లు సహా 23 మంది గాయపడ్డారు. జగ్‌పాల్ సింగ్ స్వస్థలం ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ అని అధికారులు తెలిపారు. 1988లో ఆయన బీఎస్‌ఎఫ్‌లో చేరినట్టు వెల్లడించారు. గాయపడ్డవారిలో కథువా జిల్లాకు చెందిన వారు తొమ్మిది మంది, జమ్ము జిల్లాకు చెందినవారు ఎనిమిది మంది, సాంబా జిల్లాకు చెందినవారు నలుగురు ఉన్నట్టు పేర్కొన్నారు. వీరిలో 13 మందిని జమ్ములోని జీఎంసీ దవాఖానలో చేర్చినట్టు వెల్లడించారు. దీంతోపాటు రాజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద కాల్పులు విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ సైనికులు ఉల్లంఘించారు. ఆర్‌ఎస్ పురా, ఆర్నియా, రామ్‌ఘర్ సెక్టార్ల వద్ద శుక్రవారం ఉదయం 6.40 గంటలనుంచి కాల్పులు జరిపారు. ఈ మూడు సెక్టార్లలోని 45 సరిహద్దు సైనిక శిబిరాలు లక్ష్యంగా 82 ఎంఎం, 52 మోర్టార్ షెల్స్, ఆటోమెటిక్ ఆయుధాలతో దాడులు జరిపారని.. ఇందుకు భారత భద్రతాదళాలు దీటుగా సమాధానం ఇచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

‘పద్మావత్’ సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయలేం

శాంతి భద్రతలను రాష్ట్రాలు చూసుకుంటాయన్న సుప్రీంకోర్టు; వ్యాజ్యం కొట్టివేత



న్యూఢిల్లీ, జనవరి 19: వివాదాస్పద సినిమా పద్మావత్‌కు సెన్సార్‌బోర్డు మంజూరు చేసిన ఫిల్మ్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలన్న విజ్ఞప్తిపై వెంటనే వాదనలు వినాలని దాఖలైన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సినిమాను విడుదల చేయడం వల్ల శాంతి భద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదముందన్న పిటిషనర్ వాదనను తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, జస్టిస్ చంద్రచూడ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత తమది కాదని, ఆ పనిని రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకుంటాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఒక్కసారి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ మంజూరు చేస్తే దానిలో జోక్యం చేసుకోవడానికి అవకాశం ఉండదని తెలిపింది. దేశవ్యాప్తంగా పద్మావత్ సినిమా విడుదలకు అనుమతి ఇస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశామని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తుచేసింది. పద్మావత్ సినిమా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే.

నిర్ణయం తీసుకోలేదు: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

సుప్రీంకోర్టు ఆదేశాలతో దేశవ్యాప్తంగా ‘పద్మావత్’ చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా.. మధ్యప్రదేశ్‌లో మాత్రం సినిమా విడుదలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివ్‌రాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ‘సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించాలని రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌కు సూచించాం. దీని తర్వాత ఏమైనా చెప్పాలనుకుంటే న్యాయస్థానానికి వివరిస్తాం. ఇప్పటివరకు చిత్రం విడుదలపై నిర్ణయం తీసుకోలేదు’ అని విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

మరో 9 ‘స్మార్ట్ సిటీలు’

ఎంపిక చేసిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ, జనవరి 19: ప్రతిష్ఠాత్మక స్మార్ట్ సిటీ పథకం కింద మరో తొమ్మిది నగరాలను ఎంపిక చేశామని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. దీంతో స్మార్ట్ సిటీల సంఖ్య 99కి చేరిందని చెప్పారు. నూతనంగా ఎంపికైన నగరాల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని బరేలీ, మొరాదాబాద్, సహరన్‌పూర్, తమిళనాడులోని ఈరోడ్, బీహార్‌లోని బీహార్ షరీఫ్, దాద్రానగర్ హవేలీలోని సిల్వాస, దామన్ డయ్యూలోని డయ్యూ, లక్షదీప్‌లోని కవరాటి, అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్ ఉన్నాయని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీల అభివృద్ధిలో రాష్ట్రాలతో పాటు కేంద్రం భాగస్వామ్యం వహిస్తుందని, తన వాటాగా రూ.500కోట్లను అందజేయనుందని మంత్రి తెలిపారు.



పరిశుభ్రత, అవినీతి, పేదరికం, మతతత్వం, కులతత్వం, ఉగ్రవాదం వంటి ఆరు వ్యాధులు భారత్‌ను పట్టిపీడిస్తున్నాయని ప్రధాని మోదీ గుర్తించారు. వృద్ధి రేటు నెమ్మదించడానికి కారణం ఇవే. భారత్ సాధించాల్సిన వృద్ధి కోసం వీటన్నింటిని మోదీ పరిష్కరించనున్నారు. మోదీ ఎంబీబీఎస్ డాక్టర్ కాదు. కానీ ఏవైతే వ్యాధులు భారత్‌ను పట్టి పీడిస్తున్నాయో, వాటికి తగిన చికిత్స చేయడానికి మోదీయే మంచి వైద్యుడు.

అర్జున్ రామ్ మెహ్వాల్, కేంద్రమంత్రి

హర్యానా రాష్ట్రం నేరాలకు అడ్డాగా మారింది. బేటీ బచావో ఉద్యమం ఏ రాష్ట్రంలో ప్రారంభమైందో అదే రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కువ శాతం లైంగికదాడుల కేసులు నమోదవుతున్నాయి. నేరాలను తనిఖీ చేయడంలో ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వల్లనే ఇలాంటి నేరాలు జరుగుతున్నాయి.

రణదీప్ సూర్జేవాలా, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి




చరిత్రలో నేడు



1942
రెండో ప్రపంచ యుద్ధంలో బర్మాపై దాడి చేసిన జపాన్.

1945
నాలుగోసారి అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్.





1979
అయతుల్లా ఖొమేనీకి మద్దతుగా ఇరాన్‌లోని టెహ్రాన్‌లో పది లక్షల మంది ప్రదర్శన.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు చెప్పకుండానే కొన్ని దేశాల నుంచి వలసలను అడ్డుకుంటామని పరోక్షంగా చెప్పాడు. లాటరీ పద్ధతిలోగానీ, కుటుంబ సంబంధమైన వీసాలు కానీ ఇవ్వబోమని ప్రకటించాడు. నైపుణ్యాలు, ఇంగ్లీష్ మాట్లాడే తీరుపై ఆధారపడే మాత్రమే వీసాలు ఇస్తామని చెప్పకొచ్చాడు. మరో వైపు భారత్ నైపుణ్యాల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధనలు కుంటుపడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశీయంగా ఉద్యోగ కల్పనతో పాటు ఇక్కడి మానవ వనరులను ఇక్కడే వినియోగించుకునేందుకు ఆలోచించాలి. ఇదే ట్రంప్ బెదిరింపులకు సమాధానం కాగలదు.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

భావప్రకటనా స్వేచ్ఛ, శాంతి భద్రతల పరిరక్షణలో ఏదో ఒక దానిని ఎంచుకునే పరిస్థితిలో రాష్ట్రాలు ఉండకూడదు. ఈ రెండింటి పరిరక్షణకు రాష్ట్రాలు కట్టుబడి ఉండాలని సుప్రీంకోర్టు సూచించటం సమర్థనీయం. 'పద్మావత్'సినిమా విషయంలో శాంతిభద్రతలకు విఘాతం పేరిట సినిమా ప్రదర్శనకు అనుమతి నిరాకరించటం భావప్రకటనా స్వేచ్ఛను గుర్తించకపోవటమే. గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు సినిమాను నిషేధించటం, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రదర్శనపై కోర్టుకు పోవటం భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగకరమే. ఇప్పటికైనా సినిమాను అడ్డుకును చర్యలను నియంత్రించాలి.

ది హిందూ

అనర్హతా వివాదం

ఢిల్లీ శాసన సభలోని ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇరువై మంది ఎమ్మెల్యేలు లాభదాయక పదవుల్లో ఉన్నందుకు, వారిని అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల కమిషన్ రాష్ట్రపతికి సూచించడంతో ఈ అంశం మళ్ళా చర్చానీయాంశం అయింది. ఈ ఎమ్మెల్యేలు ఎన్నికల కమిషన్ సూచనను వ్యతిరేకిస్తూ న్యాయ స్థానాన్ని ఆశ్రయించవచ్చు. అనర్హత తప్పకపోతే ఈ ఇరువై స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతయి. ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఉన్నందు వల్ల వీరు అనర్హులైనప్పటికీ ప్రభుత్వానికి ముప్పేమీ లేదు. కానీ ఇరువై స్థానాలకు ఒకేసారి ఉప ఎన్నికలు జరిగితే మాత్రం సంచలనమే. వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున, ఈ ఉప ఎన్నికలు ఆసక్తికరంగా మారుతయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పార్లమెంటరీ కార్యదర్శులను నియమించడంపై కొంతకాలంగా వివాదం సాగుతున్నది. వీరికి జీత భత్యాలు, వసతులు కల్పించడం లేదని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పార్లమెంటరీ కార్యదర్శి పదవి లాభదాయక పదవి పరిధిలోకి రాకుండా, ఢిల్లీ అసెంబ్లీ మొదట్లోనే తీర్మానం కూడా చేసింది. కానీ ఈ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదించలేదు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం లేదనే కారణంగా వీరి నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. దీంతో వీరు ఆ పదవులను కోల్పోయారు. ఇప్పటికే లాభదాయక పదవులు నిర్వర్తించిన నేపథ్యంలో వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఒకరు రాష్ట్రపతికి పిటిషన్ పెట్టుకున్నారు. దీని పర్యవసానంగా వీరిపై కత్తి వేలాడుతున్నది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభ ప్రభుత్వాన్ని నియంత్రిస్తుంది. ఈ నేపథ్యంలో చట్టసభ సభ్యులు ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరించాలనే ఉద్దేశంతో, వీరు లాభదాయక పదవులు నిర్వహించకూడదని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. అయితే ఏది లాభదాయక పదవి అనే సందిగ్ధత నెలకొన్నది. వివిధ సందర్భాలలో న్యాయస్థానాల తీర్పుల ప్రాతిపదికగా కొంత స్పష్టత ఏర్పడ్డది. అయినప్పటికీ ఈ విషయంలో సందర్భానుసారం విజ్ఞతతో వ్యవహరించాల్సిందే తప్ప స్పష్టంగా రేఖ గీయడం సాధ్యం కాదు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విధాన నిర్ణయాలలో సోనియాగాంధీ క్రియాశీల పాత్ర తెలిసిందే. సోనియా ఎంపీగా ఉంటూనే, జాతీయ సలహా మండలి అధ్యక్షురాలిగా వ్యవహరించారు. దీనివల్ల ఆమె లాభదాయక పదవిలో ఉన్నారనే వివాదం తలెత్తింది. ఈవివాదం నుంచి బయటపడటానికి సోనియా ఎంపి సీటుకు, జాతీయ సలహా మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆ వెంటనే జరిగిన ఉప ఎన్నికలో మళ్ళా లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ సలహా మండలితో పాటు, మరో 55 రకాల పదవులను లాభదాయకత నుంచి మినహాయించే బిల్లును పార్లమెంటు ఆమోదించింది. కానీ నాడు రాష్ట్రపతిగా ఉన్న అబ్దుల్ కలాం ఈ బిల్లును తిప్పిపంపారు. లాభదాయక పదవి నిర్వచనం అస్పష్టంగా ఉన్నదని, దీన్ని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఏకరీతిలో వర్తింపజేయాలని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. కానీ ఏ సవరణలు చేయకుండానే బిల్లును రెండవసారి పంపడంతో కలాం ఆమోదించారు. ఈచట్టం ద్వారా మినహాయింపు లభించిన తరువాత సోనియా మళ్ళా జాతీయ సలహా మండలి అధ్యక్ష పదవి చేపట్టారు.

ఢిల్లీ శాసన సభ్యుల సంఖ్య 70 అయినందున, రాజ్యాంగం ప్రకారం అక్కడ ముఖ్యమంత్రితో సహా ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలె. ఈ సమస్యను అధిగమించడానికి, పాలనా సౌకర్యం కోసం కొందరిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించుకునే విచక్షణ ముఖ్యమంత్రికి ఉండకూడదా? ఈ మాత్రం దానికి కొంపలు మునిగినట్టు- న్యాయస్థానాలలో పిటిషన్లు వేసి పరిపాలనకు ఆటంకం కలిగించడం అవసరమా? రాజకీయాలలో విలువలను కాపాడవలసిందే. చట్టబద్ధ పాలన సాగించవలసిందే.

పార్లమెంటరీ కార్యదర్శుల విషయమై వివాదం సాగుతున్నప్పటికీ, ఈ నియామకాలు కొత్తవేమీ కాదు. బ్రిటన్‌తో సహా పలు దేశాలలో పూర్వ కాలం నుంచి ఉన్నాయి. సహాయ మంత్రి మాదిరిగా, దీనిద్వారా మంత్రి పదవికి తర్ఫీదు లభిస్తుంది. మంత్రులకు భారం తగ్గుతుంది. 1990 దశకం చివరిలో బీజేపీకి చెందిన సాహిబ్‌సింగ్ వర్మ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఎమ్మెల్యేను పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముగ్గురు ఎమ్మెల్యేలు పార్లమెంటరీ కార్యదర్శులుగా ఉన్నారు. హర్యానా, పంజాబ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక తదితర పదకొండు రాష్ట్రాలలో పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్నారు. ఈ పార్లమెంటరీ కార్యదర్శుల నియామకంపై పంజాబ్- హర్యానా హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో నియామకాలకు హైకోర్టు స్టే ఇచ్చింది. గోవా, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఈ తరహా నియామకాలను ఆయా న్యాయస్థానాలు కొట్టివేశాయి. పార్లమెంటరీ కార్యదర్శి పదవులు ఇవ్వడం నేరమేమీ కాదు. కాకపోతే చట్టపరంగా కొందరికి వెసులుబాటు ఉంటే మరికొందరికి లేదు. రాజ్యసభ సభ్యురాలైన లతా మంగేష్కర్‌కు యూపీలో చలన చిత్రాభివృద్ధి సంస్థ అధ్యక్ష పదవిని కట్టబెట్టడాన్ని లాభదాయక పదవిగా తప్పుపట్టవచ్చు. కానీ ఢిల్లీ శాసన సభ్యుల సంఖ్య 70 అయినందున, రాజ్యాంగం ప్రకారం అక్కడ ముఖ్యమంత్రితో సహా ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలె. ఈ సమస్యను అధిగమించడానికి, పాలనా సౌకర్యం కోసం కొందరిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించుకునే విచక్షణ ముఖ్యమంత్రికి ఉండకూడదా? ఈ మాత్రం దానికి కొంపలు మునిగినట్టు- న్యాయస్థానాలలో పిటిషన్లు వేసి పరిపాలనకు ఆటంకం కలిగించడం అవసరమా? రాజకీయాలలో విలువలను కాపాడవలసిందే. చట్టబద్ధ పాలన సాగించవలసిందే. కానీ రాజకీయవాదులు, పరిపాలకులు అనగానే అందరినీ ఒకే గాటన కట్టి స్వార్థపరులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. రాజ్యాంగ కోవిదులు, రాజకీయ నాయకులు, న్యాయవేత్తలు అందరూ ఆలోచించవలసిన విషయమిది.

జనగళం

ప్లాస్టిక్ జెండాలు వాడొద్దు

గణతంత్ర దినోత్సవాన ప్లాస్టిక్ జెండాలు ఎక్కడా వాడరాదని కేంద్రం అన్నిరాష్ట్రాలకు సూచించింది. అలంకరణ కోసం పేపర్ జెండాలకు బదులు ప్లాస్టిక్ జెండాలు వాడుతున్నారు. పేపరు జెండాలు ఉపయోగించడం వల్ల అవి భూమిలో తొందరగా కలిసిపోతాయి. అదే ప్లాస్టిక్ జెండాలు వినియోగిస్తే కిందపడి రోడ్ల మీద ఎక్కడపడితే అక్కడ అలాగే ఉంటున్నాయి. దీంతో కొందరు వాటిని తొక్కుకుంటూ వెళ్తుంటారు. దీనివల్ల జెండాకు అవమానం జరిగినట్లు భావించాల్సి వస్తున్నదని కేంద్ర హోం శాఖ పేర్కొన్నది. కాబట్టి జాతీయ జెండా ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నది. ప్లాస్టిక్ జెండాల వల్ల ఎదురవుతున్న సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. జాతీయ జెండా నియమావళి గురించి అందరికీ అర్థమయ్యేలా విస్తృత ప్రచారం కల్పించాలి. ప్లాస్టిక్ జెండాలు వాడకుండా ప్రజల్లో చైతన్యం తేవాలి.

-గూరుడు అశోక్, గోదూర్, జగిత్యాల

శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి

నగరాల్లో శబ్ద కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నది. ఈ విషయాన్ని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. సాధారణంగా నివాస ప్రాంతాల్లో పగటిపూట 55 డెసిబుల్స్, రాత్రి 45 డెసిబుల్స్ శబ్ద అవధి మించకూడదనే నిబంధనలు ఉన్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా కొంతమంది నివాస ప్రాంతాల్లో 70 శాతానికి మించి శబ్దం చేస్తున్నారు. అలాగే కొంతమంది సిగ్నల్స్ దగ్గర అవసరం లేకున్నా హారన్ మోగిస్తున్నారు. దీనివల్ల చాలామందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటి వారిపట్ల ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా హారన్ మోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. అలాగే శబ్ద కాలుష్యం వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు వివరించాలి.

- ఎ. సమ్మయ్య, హైదరాబాద్

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

ముక్తసరి



దేవులపల్లి ప్రభాకరరావు

దాల్ మే కుచ్ కాలా హై!

ఇటీవల హైదరాబాద్ నగరంలో ప్రపంచ తెలుగు మహాసభల మూడవరోజు పాల్కురికి సోమన ప్రాంగణంలో (ఎల్బీ స్టేడియంలో) బమ్మెర పోతన వేదికపై సాయంకాల సమావేశం జరుగుతున్నది. మౌఖిక వాఙ్మయంపై పండితులు ప్రసంగిస్తున్నారు. సభికులలో చాలా జాగ్రత్తగా ప్రసంగాలను వింటున్న ఇద్దరితో పరిచయమయింది.

ఇద్దరు తల్లి, కొడుకు. ఇద్దరూ తెలంగాణబిడ్డలు, హైదరాబాద్ వాళ్లే. కొడుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ గోల్డ్ మెడలిస్ట్. ఇంగ్లీష్‌లో మంచి వక్త, రచయిత అని మాటల్లో తెలిసింది. దేశంలోని ఒక పెద్ద ఇన్‌స్టిట్యూట్‌లో ఎంబీఏ డిగ్రీ పొంది ఒక అమెరికన్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రసంగాలను జాగ్రత్తగా విన్న తర్వాత నావైపు తిరిగి అన్నాడు– 'మా అమ్మకు తెలుగు సామెతలు చాలా తెలుసు. సామెతలు లేకుండా మాట్లాడదు...'అని. నిజమే. మన తెలుగు పదజాలం మాటలు, పాటలు, సామెతలు, సూక్తులు, సంస్కృతి, సంప్రదాయాలు తల్లుల గుండెల్లో నోళ్లల్లో మిగిలి ఉన్నాయి, ఇంకా బతికి ఉన్నాయి. అమ్మ స్త్రీల రామాయణం చదివి విన్పిస్తుంటే చిన్నప్పుడు కండ్లు కన్నీటి కుండలయ్యేవి. ఇక సామెతల సంగతి. తరచు అమ్మ మాటల్లో ఎన్నో సామెతలు పుంఖానుపుంఖంగా వినిపించేవి. ఎవరు ఏం మాట్లాడినా సామెతల జల్లు కురిసేది. 'చెప్పేవి శ్రీరంగనీతులు–చొచ్చేవి..' ఈ సామెత తరచూ విన్పించేది. 'చెప్పే వాడికి వినేవాడు లోకువ' గనుక దాదాపుగా గత నాలుగేండ్లనుంచి పెద్దలు విరామం లేకుండా విన్పిస్తున్న శ్రీరంగనీతులను వింటున్నాం. నోరు విప్పితే నీతి పాఠాలు. నోరు కదిపితే అవినీతి పై ఖండన మండనలు. ఇప్పుడే ఈ భువికి ఆ దివి నుంచి అతి పావనులుగా దిగి వచ్చినట్లు నిత్య భాషణం. గతమంతా అవినీతిమయమని, ఇక ఈ క్షణం నుంచే నీతి అధ్యాయం ఆరంభమైందని ప్రచార ఆర్భాటం.

దేశంలో అన్ని వ్యవస్థలు అవినీతి కూపాలైనాయని విరుచుకుపడ్డారు. అన్ని వ్యవస్థల క్షాళనం బాధ్యత తమ భుజస్కంధాల మీద పడిందని ఢంకా బజాయించారు. ఇదంతా కేవలం వాగాడంబరమని, ఇవి శుష్క ప్రియాలని, సొల్లు కబుర్లని మొన్న సంక్రాంతి శుభవేళ దేశ రాజధాని ఢిల్లీలో సంభవించిన ఒక అసాధారణ సంఘటన దేశానికే కాదు మొత్తం ప్రపంచానికి వెల్లడించింది. ప్రపంచంలోనే అన్నింటికంటే పెద్దదని మనం ప్రతి నిమిషం ప్రచారం చేస్తున్న ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎన్ని లోపాలున్నాయో, ఎంత కుళ్లు ఉందో, అధికారం ఎంతగా దుర్వినియోగమవుతున్నదో, అన్యాయాలకు, అక్రమాలకు, ఘోర నేరాలకు నిలయంగా మారిందో తేటతెల్లం అయ్యింది. ఖండ పరశువుగా వర్తించవలసిన న్యాయ వ్యవస్థ అధికార మదోన్మత్తుల ముందు ఎంతగా తలవంచి తన పవిత్ర విధులను, బాధ్యతలను విస్మరిస్తున్నదో 2018 జనవరి 12 నాడు ఢిల్లీలో సంభవించిన అసాధారణ సంఘటన స్పష్టం చేసింది. ముక్తసరిగా చెప్పాలంటే ఇది దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని నలుగురు సీనియర్ న్యాయమూర్తుల (న్యాయమూర్తులు కురియన్ జోసెఫ్, జాస్తి చలమేశ్వర్, రంజన్ గోగోయ్, మదన్ బి. లోకుర్) తిరుగుబాటు సంఘటన. ఈ నలుగురు సాధారణ న్యాయమూర్తులు కాదు. ప్రధాన న్యాయమూర్తి తరువాత ఏదో ఒక రోజు ఆ అత్యున్నత స్థానంలో కూర్చోవలసిన సీనియర్ న్యాయమూర్తులు. న్యాయమూర్తులను, ప్రధాన న్యాయమూర్తులను నియమించే అధికారం ఉన్న కొల్లీజియం సభ్యులు వీరు. ఈ నలుగురిలో ఒకరైన రంజన్ గోగోయ్ ఇప్పటి ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా 2018 అక్టోబర్ 2వ తేదీన రిటైర్ కాగానే ఆ అత్యున్నత పదవిలో కూర్చోవలసిన వారు. అందువల్ల, వారు నలుగురు మూడు మాసాల కిందట 2017 అక్టోబర్‌లో సుప్రీంకోర్టులోని అవకతవకలను, లోపాలను, ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా వ్యవహారసరళిని విమర్శిస్తూ, తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆయనకే రాసిన లేఖను ఈ జనవరి 12వ తేదీన ఢిల్లీలో నిర్వహించిన పత్రికాగోష్టిలో బయటపెట్టారు. మూడు నెలలైనా ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా తన నలుగురు సీనియర్ న్యాయమూర్తులు తనకు ఒక లేఖలో చేసిన తీవ్ర ఆరోపణలపై ఎటువంటి చర్య తీసుకోకుండా మౌనం వహించడంతో జనవరి 12న నలుగురు వెళ్లి కలిసి తమ ఆరోపణలను వివరించినప్పటికీ ఆయన స్పందించకపోవడం, నలుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చివరికి ఒక పత్రికా గోష్టి జరిపి దేశ ప్రజల దృష్టికి తమ ఆరోపణలను తీసుకు రావలసిన క్లిష్ట పరిస్థితి ఉత్పన్నం కావడం తీవ్ర పరిణామాలు. దేశ న్యాయవ్యవస్థలో మొదటిసారి న్యాయమూర్తులు బాహాటంగా బయటికి వచ్చిన సంఘటన.

సుప్రీంకోర్టుపై, సుప్రీంకోర్టు న్యాయమూర్తులపై తీవ్ర ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. సామాన్య పౌరులు ఎవరైనా న్యాయస్థానాలపై, న్యాయమూర్తులపై ఆరోపణలు చేసినా, విమర్శలు కురిపించినా కోర్టు ధిక్కరణ (Contempt of the Court) అంటూ కారాగారాలలో నిర్బంధించేవారు. పత్రికలలో ఏవైనా విమర్శలు వస్తే, పాత్రికేయులకు కారాగారవాసం తప్పకపోయేది. కానీ ఇప్పుడు దేశంలోని అత్యున్నత న్యాయస్థానంపై, ప్రధాన న్యాయమూర్తిపై తీవ్ర ఆరోపణలు చేసింది సహచర న్యాయమూర్తులే. ఈ నలుగురు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారా? కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న సి.ఎస్. కర్నన్ సుప్రీంకోర్టులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, కొందరు అప్పటి న్యాయమూర్తులపై, మాజీ న్యాయమూర్తులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ లేఖలు రాశారు. కొంతకాలం నుంచి సుప్రీంకోర్టు పరిస్థితి సరిగా లేదని ఇప్పుడు నలుగురు సీనియర్ న్యాయమూర్తులు నిర్ధారించారు. సి.ఎస్. కర్నన్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డాడని నిర్ణయించి సుప్రీంకోర్టు ఆయనను కోల్‌కత్తా జైలులో నిర్బంధించింది. అప్పుడు కర్నన్ ప్రవర్తన సరిగా లేదని ముక్కు మీద వేలేసుకున్న వారందరు ఇప్పుడు పునరాలోచన చేయక తప్పడం లేదు. నలుగురు న్యాయమూర్తులు తమ అక్టోబర్ లేఖలో, జనవరి 12 పత్రికా గోష్టిలో చేసిన ఆరోపణలు తీవ్రమైనవి – నిజానికి, దేశ ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు, న్యాయవ్యవస్థ స్వేచ్ఛను కోరే వారికి అమిత ఆందోళన కల్గించేవి. న్యాయవ్యవస్థ స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యం భవిష్యత్తుకు ప్రమాదం వాటిల్లిందని నలుగురు న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాకు రాసిన లేఖలో వాదించారు. అంతేకాదు 'The administration of the Supreme Court is not in order. Many things undesirable have happened in the last few months..' అని నలుగురు న్యాయమూర్తులు తమ లేఖలో పేర్కొన్నారు.

వారు గతం గురించి చెప్పడం లేదు. ఇందిరా హయాం, ఎమర్జెన్సీ నిరంకుశ పాలన గురించి వారు ప్రస్తావించడం లేదు. నిజానికి అప్పుడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ లోక్‌సభ ఎన్నికను రద్దు చేసిన ఘనత అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జగ్‌మోహన్ సిన్హాది. ఇప్పటి న్యాయవ్యవస్థకు అప్పటి స్వేచ్ఛ ఉందా? ఉంటే, నలుగురు సీనియర్ న్యాయమూర్తులు ఢిల్లీ రోడ్ల మీద, పత్రికా గోష్టితో ప్రజల ముందుకు రావలసిన పరిస్థితి ఉత్పన్నమయ్యేదా? ఇప్పుడు సుప్రీంకోర్టు నిర్వహణ సక్రమంగా లేదని, గడచిన కొద్ది మాసాలలో అభిలషణీయం కాని చాలా విషయాలు జరిగాయని నలుగురు న్యాయమూర్తులు అన్నారు. దేశానికి తీవ్రమైన పరిణామాలను కల్గించ గల కేసులను ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా శాస్త్రీయ ప్రాతిపదిక ఏదీ లేకుండా, ఇంత కాలం నుంచి అనుసరిస్తున్న సంప్రదాయాలను, నియమాలను పాటించకుండా తనకు ఇష్టమైన జూనియర్ న్యాయమూర్తుల విచారణకు అప్పగిస్తున్నారని ఈ నలుగురు ఆరోపించారు. ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా తనకు ఇష్టమయిన జూనియర్లకు అప్పగించిన కేసులు ఏవి? ఎవరా జూనియర్ న్యాయమూర్తులు? ఎవరైనా ఒత్తిడి చేయడం వల్ల ఆయన ఈ పని చేస్తున్నారా? దేశ ప్రజలు ఈ ప్రశ్నలు అడగడం సహజం.

దీపక్‌మిశ్రా తర్వాత అక్టోబర్ 3వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిలో కూర్చోబోతున్న సీనియర్ న్యాయమూర్తి రంజన్ గోగోయ్ ఈ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పారు. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో విచారణ జరుపుతున్న సీబీఐ కోర్టు న్యాయమూర్తి బ్రిజ్ మోహన్ లోయా హఠాన్మృతికి సంబంధించిన కేసు ఇది. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో అప్పటి గుజరాత్ హోమ్ శాఖ సహాయమంత్రి, ఇప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఒక నిందితుడు. 2014 మే నెలలో కేంద్రంలో బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2014 డిసెంబర్‌లో, నాగపూర్‌లో ఒక పెళ్లికి వెళ్లిన సీబీఐ న్యాయమూర్తి లోయా గుండెనొప్పితో మరణించారు. తర్వాత లోయా స్థానంలో వచ్చిన మరో న్యాయమూర్తి అమిత్‌షా నిర్దోషి అని తీర్పు ఇచ్చాడు. లోయా మరణం అనుమానాస్పదంగా ఉందని, ఆ మరణంపై విచారణ జరుపాలని ఒక 'పిల్' సుప్రీంకోర్టులో దాఖలైంది. ఇందుకు సంబంధించిన కేసు విచారణను ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా సుప్రీంకోర్టులో పదవ స్థానంలో ఉన్న జూనియర్ న్యాయమూర్తి అరుణ్‌మిశ్రా బెంచికి అప్పగించారు. లోయా కేసు విచారణను ఒక సీనియర్ న్యాయమూర్తి బెంచి విచారణకు అప్పగించాలని నలుగురు న్యాయమూర్తులు భావిస్తున్నారని స్పష్టమైంది. మూడవ మిశ్రా గూడ ఉన్నాడు. ఆయన నృపేంద్ర మిశ్రా. ఈయన ప్రధాని మోదీ కార్యదర్శి. నలుగురు న్యామూర్తులు పత్రికా గోష్టి తరువాత జనవరి 13నాడు ప్రధాని కార్యదర్శి మిశ్రా ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా ఇంటికి వెళ్లారు. కారణం ఏమీ లేదు, జస్ట్ చుట్టపు చూపుగా వెళ్లానని నృపేంద్ర మిశ్రా అన్నాడు. 'ఊరక రారు మహాత్ములు' అని అంటారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మానస్ కుమార్ మిశ్రా మరో పెద్ద మనిషి. సుప్రీంకోర్టులో అంతా సవ్యంగానే ఉందని, సంక్షోభం ఏమీ లేదని, రాజకీయ నాయకులు అనవసరంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మానస్‌జీ ఉవాచ. కాదు, ఇప్పుడు సుప్రీంకోర్టు సంక్షోభంలో పడిందని అటార్నీ జనరల్ కె.కె. వేణుగోపాల్ అన్నారు. ఏమైనా **'దాల్ మే కుచ్ కాలా హై'!** సుప్రీంకోర్టులోనే కాదు, గత నాలుగేండ్ల నుంచి దాదాపుగా అన్ని ప్రభుత్వ వ్యవస్థలలో వ్యవహారాలు చాటుమాటుగా జరుగుతున్నాయి. ఇందుకు ప్రబల నిదర్శనం ఏడాది కిందటి నోట్ల రద్దు. బ్యాంకాక్‌లో, రష్యాలో భారత్, పాక్ భద్రతా సలహాదారులు రహస్యచర్చలు జరుపుతున్నారని నిన్న, మొన్న వెల్లడైంది. ఈ రహస్య చర్చలు జరుగుతున్నా, 2017లో భారత సరిహద్దుల మీద పాక్ దాడులు 200శాతం పెరిగాయని ప్రభుత్వ వర్గాల వల్లనే వెల్లడయ్యింది. ఈ రహస్య చర్చలు సాధిస్తున్నదేమిటో దేశ ప్రజలకు వెల్లడిస్తే సంతోషిస్తారు కదా..

> ఏమైనా 'దాల్ మే కుచ్ కాలా హై'! సుప్రీంకోర్టులోనే కాదు, గత నాలుగేండ్ల నుంచి దాదాపుగా అన్ని ప్రభుత్వ వ్యవస్థలలో వ్యవహారాలు చాటుమాటుగా జరుగుతున్నాయి. ఇందుకు ప్రబల నిదర్శనం ఏడాది కిందటి నోట్ల రద్దు. బ్యాంకాక్‌లో, రష్యాలో భారత్, పాక్ భద్ర తా సలహాదారులు రహస్య చర్చలు జరుపుతున్నారని నిన్న, మొన్న వెల్లడైంది.

కొత్త చట్టాలతో గ్రామస్వరాజ్యం

స్థానిక సంస్థలు

నాగుల వేణు

పాత చట్టాలను పాతరవేసి కొత్త చట్టాలతో ముందుకువెళ్లే కాలం ఇది. కాలం చెల్లిన చట్టాలతో కాలయాపన తప్ప ప్రయోజనం లేదని అనేక అనుభవాలు తెలియజేస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలంటే, ఉన్న చట్టాలను సవరించి వాటి స్థానంలో కొత్త చట్టాలను రూపొందించి అమలు చేయటం తప్ప మరోమార్గం లేదు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా పాలనావ్యవస్థలో మార్పులు రావాలి. సమాజాన్ని వేగంగా మార్చటంలోను, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింతగా బలోపేతం చేయటంలోనూ పంచాయతీరాజ్ సంస్థలదే కీలక పాత్ర. అలాంటి వ్యవస్థలు అలంకారప్రాయంగా మిగిలిపోతే దీర్ఘకాలంలో సమాజంపైన తీవ్ర ప్రభావం చూపి, ప్రజాస్వామ్యవ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిపోయే ప్రమాదం ఉన్నది.

ప్రజాస్వామ్యవ్యవస్థకు స్థానికప్రభుత్వాలు ఆయువు పట్టు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావాలన్నా దానికి సంపుర్ణత రావాలన్నా ప్రజల భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుంది. పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయటం అంటే ప్రజలను అధికంగా పాలనలో భాగస్వాములను చేయటమే. పాలనాపరమైన, రాజకీయపరమైన చైతన్యాన్ని ప్రజలలో తీసుకు వచ్చే శక్తివంతమైన సాధనంగా వీటిని భావించాలి. తెలివైన, నిపుణులైన వారి సేవలను సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవటానికి వీటికిమించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు.

నేడు సమాజమంతా విస్తరించి ఎంతో ప్రభావం చూపుతున్న స్థానిక ప్రభుత్వాలు మనకు కొత్తేమి కాదు. స్వాతంత్రోద్యమ కాలంలో జాతిపిత మహాత్మాగాంధీ 'గ్రామ స్వరాజ్యం' గురించి అనేక సందర్భాల్లో ప్రస్థావించారు. 'గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు' అని, గ్రామాలు అభివృద్ధి చెందినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని విశ్వసించచారు. గ్రామంలోని ప్రజలందరూ పాలనాప్రక్రియలో, నిర్ణయాలు తీసుకోవటంలోను వాటిని అమలు చేయటంలోను సమీక్ష చేయటంలోను భాగస్వాములు కాగలిగినప్పుడే నిజమైన గ్రామస్వరాజ్యంగా భావించారు. ప్రాచీన భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలు సమర్థవంతంగా పని చేయటం వల్ల గ్రామాలు స్వయంసమృద్ధిని సాధించగలిగాయి.

1959లో దేశంలో మొదటిసారి మూడంచెల పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేశారు. కిందిస్థాయి పాలనలో అత్యధిక మంది ప్రజలను భాగస్వాములను చేయటంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థను గురించి చైతన్యం రావటానికి ఈ సంస్థలు దోహదం చేశాయి. ప్రారంభంలో చక్కగా పని చేస్తూ, ఫలితాలను సాధించింది. దీంతో ప్రజల దృష్టిని ఆకర్షించి వారి జీవనంలో పెనవేసుకున్నాయి. తర్వాత కాలంలో అనేక కారణాలతో పంచాయతీ వ్యవస్థ మసకబారింది. దీంతో వీటిని శక్తివంతం చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కమిటీలు వేశాయి. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా వీటికి చట్ట బద్ధత, రాజ్యాంగబద్ధ హోదా కల్పించటంతో దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణంలోను అవి పని చేసే తీరులో స్పష్టమైన మార్పు వచ్చింది.

> రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు మన ప్రణాళిక', 'గ్రామ జ్యోతి' వంటి గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళటంలో పంచాయతీరాజ్ సంస్థలదే కీలక భూమిక. కొత్త చట్టాలు చేసి పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడమంటే గ్రామ స్వరాజ్యాన్ని సాధించటమే.

పంచాయతీరాజ్ సంస్థలకు వివిధ స్థాయిలో ఎన్నికైన పదవులలో కొనసాగుతున్న ప్రజాప్రతినిదులు తాము ప్రజా సేవకులం అన్న విషయాన్ని మరిచిపోయి ప్రవర్తిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి పనులను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేర వేయటంలో పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధిలు చిత్తశుద్ధితో వ్యవహరించటం లేదు. చట్టాల సామాజికతకు, వార్షికంగా నిర్దేశిత పని గానీ, బాధ్యత గానీ ఉండటం లేదు. ఈ పరిస్థితుల్లో ఎవరైనా తమ విధులను సరిగా నిర్వహించని పక్షంలో సంజాయిషీ కోరి తొలిగించాలి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రజాప్రతినిధులను రీకాల్ విధానంతో మధ్యలోనే పదవి నుంచి తొలగించే వెసులుబాటు ఉంటే కొంత మేలు జరిగే అవకాశం ఉన్నది.

ప్రజలను చైతన్యపరిచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయటానికి చొరవ చూపటం లేదు. యువతను, విద్యావంతులను, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దటంలో నాయకత్వం వైఫల్యం చెందుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధుల కోసం ఎదురు చూడటం తప్ప, స్వతహాగా నిధులను సమకూర్చుకోవటంలేదు. గంగదేవిపల్లి వంటి ఆదర్శ గ్రామాల నుంచి పాఠాలు నేర్చుకోవటం లేదు. గంగదేవిపల్లి ఒకరోజుతో వెలుగులోకి రాలేదు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో కృషిచేయటం వల్లనే ఆ గ్రామం నేడు అందరి దృష్టిని ఆకర్షించింది. పాలనాపరమైన సేవా దృక్పథాన్ని వారిలో పెంపొందించటానికి అవసరమైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరాన్ని ఇది గుర్తు చేస్తున్నది.

గ్రామసభను విలేజ్ లెవల్ అసెంబ్లీగా 73వ రాజ్యాంగ సవరణ చట్టం పేర్కొన్నది. ఈ చట్టం గ్రామసభకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చింది. గ్రామసభ ఏ విధంగా నిర్వహించాలో కూడా స్పష్టంగా వివరించింది. వీటి నిర్వహణ పైన అవగాహన లేని సర్పంచులు వాటి నిర్వీర్యానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కారణం అవుతున్నారు. గ్రామసభ మసకబారక ముందే, చికిత్స చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన **'మన ఊరు మన ప్రణాళిక', 'గ్రామ జ్యోతి'** వంటి గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళటంలో పంచాయతీరాజ్ సంస్థలదే కీలక భూమిక. కొత్త చట్టాలు చేసి పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడమంటే గ్రామ స్వరాజ్యాన్ని సాధించటమే. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తీసుకు రావాలంటే కొత్త చట్టాలతో ప్రజాప్రతినిధుల బాధ్యతను, జవాబుదారీతనాన్ని పెంచాలి.

(వ్యాసకర్త: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078,
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

స్వరాష్ట్రంలోనే పశుసంవర్ధకశాఖ పటిష్ఠం

- 70 ఏండ్ల చరిత్రలో గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు
- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



తెలంగాణ నాన్‌గెజిటెడ్ వెటర్నేరియన్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. చిత్రంలో ఎమ్మెల్యే రాజాసింగ్, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి తదితరులు

బేగంబజార్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మూడున్నరేండ్లలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, గత 70 ఏండ్లలో ఏ ప్రభుత్వమూ శాఖను పట్టించుకున్న దాఖలాలు లేవని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నీటిపారుదల రంగం తర్వాత అత్యధిక బడ్జెట్‌ను పశుసంవర్ధక శాఖకే కేటాయిస్తున్నదని గుర్తుచేశారు. గోషామహల్ నియోజకవర్గంలోని సీతారాంబాగ్‌లో తెలంగాణ నాన్‌గెజిటెడ్ వెటర్నేరియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన అసోసియేషన్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ నడుంబిగించారన్నారు. రూ.ఐదు వేల కోట్లతో చేపట్టిన గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ విజయవంతంలో అధికారులు, సిబ్బంది, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పాత్ర కీలకమని అభినందించారు. రూ.రెండువేల కోట్లతో బర్రెల పంపిణీ, అత్యాదునిక డెయిరీ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. భవనాన్ని ఆధునీకరించేందుకు రూ.20 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. నియోజకవర్గ ఫండ్ నుంచి రూ.10 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కోరగా, అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సంచాలకుడు వెంకటేశ్వర్లు, మేకలు,గొర్రెల అభివృద్ధి సహకార సమాఖ్య ఎండీ లక్ష్మారెడ్డి, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, తెలంగాణ నాన్‌గెజిటెడ్ వెటర్నేరియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహా, సహాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పరమేశ్వరీసింగ్ పాల్గొన్నారు.



సెమినార్‌ను ప్రారంభిస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ. చిత్రంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి తదితరులు

బస్సుల కోసం ప్రత్యేక రహదారులు

త్వరలో రోడ్లపైకి 40 బ్యాటరీ బస్సులు: ఆర్టీసీ చైర్మన్ సోమారపు

ఖైరతాబాద్: హైదరాబాద్‌లో ట్రాఫిక్ చిక్కులను అధిగమించేందుకు ఆర్టీసీ బస్సుల కోసం ప్రత్యేక రహదారులు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో 'ట్రాన్సిట్ ఓరియంటెండ్ డెవలప్‌మెంట్ ఇన్ అర్బన్ ఏరియా' అనే అంశంపై నిర్వహించిన సదస్సును జీహెచ్‌ఎంసీ కమిషనర్ బీ జనార్దన్ రెడ్డి, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంపీ నాయుడు, ఐఈఐ చైర్మన్ ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి జీ రామేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం నగరరోడ్లపై 3,900 బస్సులు రోజుకు 10 లక్షల కిలోమీటర్లు తిరుగుతూ 36 లక్షల మందిని గమ్యస్థానాలకు చేరుస్తున్నాయన్నారు. ట్రాఫిక్ వల్ల సగటున గంటకు 14 కి.మీల వేగంతో ప్రయాణిస్తున్నాయని, దీంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారన్నారు. ఫలితంగా ఆర్టీసీకి రూ.400 కోట్ల నష్టాలతో నడుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక లైన్లు ఏర్పాటుచేస్తే లాభం చేకూరుతుందన్నారు. త్వరలో బ్యాటరీతో నడిచే 40 బస్సులను ప్రవేశపెడుతామని, ఒక్కో బస్సుకు రూ.1.10 కోట్లు ఖర్చవుతుందని, ప్రభుత్వం రూ.కోటి సబ్సిడీ అందించేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు. దీంతో కిలోమీటరుకు మూడు రూపాయలు ఆదా అవుతుందన్నారు. ఏడేండ్ల తర్వాత బ్యాటరీని మార్చే క్రమంలో రూ.కోటి ఖర్చు వస్తుందన్నారు.


మెట్రోకు 'పన్ను' సెగ!

- ఆస్తిపన్ను మదింపునకు జీహెచ్‌ఎంసీ సన్నాహాలు
- సర్వీసు చార్జీ చెల్లిస్తామంటున్న ఎల్ అండ్ టీ

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మెట్రో రైలు ప్రాజెక్టుకు ఆస్తిపన్ను మదింపుచేసేందుకు జీహెచ్‌ఎంసీ సన్నాహాలు చేస్తున్నది. మెట్రో రైలు ప్రాజెక్టు ఆస్తులకు యథావిధిగా ఆస్తిపన్ను విధించాలని జీహెచ్‌ఎంసీ ఏర్పాట్లు చేస్తుండగా, రైల్వేశాఖ చెల్లిస్తున్న విధంగా 33 శాతం సర్వీసు చార్జీ మాత్రమే చెల్లిస్తామని ఎల్ అండ్ టీ సంస్థ వాదిస్తున్నది. రైల్వేశాఖకు అమలుచేస్తున్న విధానాన్నే అమలుచేయాలని ఎల్ అండ్ టీ కోరుతుండగా, వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నందున ఆస్తిపన్ను విధిస్తామని బల్దియా చెప్తున్నది. నిబంధనల ప్రకారం రైల్వేస్టేషన్‌లో రైళ్లు ఆగే ప్రాంతానికి పార్కింగు ఫీజును వసూలుచేయాల్సి ఉండగా, స్టేషన్‌లోని క్యాంటిన్, ఏటీఎంలు, దుకాణాలు, నిర్మించిన మాల్స్ తదితర వాటికి జీహెచ్‌ఎంసీ యాక్టులో పేర్కొన్న విధంగా ఆస్తిపన్ను విధించాలని బల్దియా నిర్ణయించింది. గతంలో మెట్రోలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కాకముందు వెస్ట్‌జోన్ ప్రాంతంలోని డిపోపై జీహెచ్‌ఎంసీ పన్ను విధించింది. దానికి వ్యతిరేకంగా ఎల్ అండ్ టీ కోర్టును ఆశ్రయించింది. తమకు ఆస్తిపన్ను వర్తించదని, రైల్వేశాఖ మాదిరిగా 33 శాతం సర్వీసు చార్జీ మాత్రమే చెల్లిస్తామని ఎల్ అండ్ టీ చెప్తున్నది. ఆస్తుల మదింపు నిర్వహించి యథావిధిగా పన్ను విధిస్తామని, కేసు పరిష్కారమయ్యాక దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు.

వచ్చే నెలలో వాననీటి సంరక్షణ కేంద్రాలు

- నగరం చుట్టుపక్కల 1250 కేంద్రాల ఏర్పాటు
- ఫిబ్రవరి 1న నిర్మాణాన్ని ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌తోపాటు, శివారుల్లో పెద్ద ఎత్తున వాననీటి సంరక్షణ కేంద్రాలను (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్) నిర్మించనున్నట్టు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సచివాలయంలో పురపాలకశాఖకు చెందిన వివిధ విభాగాల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1న పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు ప్రారంభిస్తారన్నారు. 500 వర్షపు నీటి సంరక్షణ కేంద్రాలను టీఎస్‌ఐఐసీ వివిధ పారిశ్రామికవాడల్లో చేపడుతుందని, జీహెచ్‌ఎంసీ, జలమండలిలు 250 చొప్పున నగరంలో నిర్మిస్తాయని తెలిపారు. నగరం చుట్టూ ఉన్న ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో మరో 250 కేంద్రాలను నిర్మించనున్నట్టు వెల్లడించారు. భూగర్భజలాలను పెంపొందించడానికి నీటి సంరక్షణ కేంద్రాలపై ప్రజల్లో అవగాహన పెరుగాల్సిన అవసరముందన్నారు. వాననీటి సంరక్షణ కేంద్రాలు అన్నింటి డిజైన్ ఒకేరకంగా ఉండాలని, వాటిని చూడగానే గుర్తుపట్టేలా డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాతనీటి సంరక్షణ కేంద్రాలకు మరమ్మతులుచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జలమండలి ఎండీ దానకిశోర్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బిల్డర్లు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలను భాగస్వామ్యులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, డీఎంఏ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 95 మంది ప్రముఖుల జీవిత విశేషాలతో రూపొందించిన మోనోగ్రాఫ్స్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న సాహితీప్రియులు

బుక్‌ఫేర్‌కు విశేష ఆదరణ

వేలాదిగా తరలివస్తున్న సందర్శకులు

ప్రత్యేక ఆకర్షణగా 95 మంది ప్రముఖుల మోనోగ్రాఫ్స్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్‌స్టేడియం)లో కొలువుదీరిన హైదరాబాద్ ప్రస్తక ప్రదర్శనకు శుక్రవారం సందర్శకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఉదయం నుంచే సందర్శకుల తాకిడి మొదలైంది. దాదాపు 15వేల మందికిపైగా పుస్తక ప్రియులు తరలివచ్చారు. దేవాదాయ, గృహనిర్మాణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బుక్‌ఫేర్‌ను సందర్శించారు. పలు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 95 మంది ప్రముఖుల జీవిత విశేషాలతో రూపొందించిన మోనోగ్రాఫ్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజ్ఞానం, సాహిత్యం, కళలు తదితర అంశాలకు చెందిన పుస్తకాలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి. బాలల సాహిత్యం, నీతి కథలు, సైన్స్ రహస్యాలు తదితర పుస్తకాలపట్ల చిన్నారులు, విద్యార్థులు మక్కువ చూపుతున్నారు. సినారె వేదికపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన స్టోరీ టెల్లింగ్ పోటీల్లో పలువురు చిన్నారులు పాల్గొని చిన్న చిన్న కథలను వినిపించారు. పిల్లల కోసం వెలువడుతున్న మాసపత్రిక 'కొత్తపల్లి' స్టాల్, తెలుగులో బాల సాహిత్యానికి పెట్టింది పేరైన 'మంచి పుస్తకం' స్టాల్‌ను చిన్నారులు ఎక్కువగా సందర్శిస్తున్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్, విశాలాంధ్ర, జనవిజ్ఞానవేదిక, నవతెలంగాణ తదితర స్టాల్లవద్ద సందడి నెలకొన్నది. లక్షలాది పుస్తకాలతో విజ్ఞాన భాండాగారాన్ని తలపిస్తున్న ఈ ప్రదర్శన ఏర్పాటు పట్ల సాహితీవేత్తలు ఎంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు.



ప్రముఖ కవి సినారె జీవిత విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి. చిత్రంలో బుక్‌ఫేర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్

కొత్త బాటలు వేస్తున్నారు!

రోడ్ల నిర్మాణంలో సరికొత్త టెక్నాలజీ

- ఖర్చు, సమయం తక్కువ.. మన్నిక ఎక్కువ
- కంకర అవసరం లేకుండానే బీటీ రోడ్లు
- వ్యర్థాల పునర్వినియోగంతో పర్యావరణ హితం
- ఎన్‌ఐఆర్డీ, టీఎస్ ఐపార్డ్ ప్రాంగణాల్లో ప్రయోగం
- 12 కి.మీల మేర 17 రకాల రోడ్లు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/మణికొండ, నమస్తే తెలంగాణ: అభివృద్ధి చెందిన దేశాల రోడ్లకు, మన రహదారులకు మధ్య వ్యత్యాసం అంతాఇంతా కాదు! అక్కడ ఒక్కసారి వేశారంటే దశాబ్దంపాటు తిరిగి చూడాల్సిన అవసరం ఉండదు. అలాంటి విధానాలను మన దగ్గర అనుసరించడం ద్వారా నాణ్యతను, మన్నికను పెంచుకోవడం సాధ్యమేనని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్‌ఐఆర్డీ), రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ నిరూపిస్తున్నాయి. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో రాజేంద్రనగర్‌లోని ఎన్‌ఐఆర్డీ, టీఎస్ ఐపార్డ్ ప్రాంగణాల్లో అతి తక్కువ ఖర్చుతో 17 రకాల రోడ్లను వేశారు. వీటి నిర్మాణానికి ప్లాస్టిక్ వ్యర్థాలు, జనుపనార, అరటినార వంటివి ఉపయోగించడం విశేషం. ఎన్‌ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ రఘువీరారెడ్డి ఆలోచనకు పంచాయతీరాజ్‌శాఖ రాజేంద్రనగర్ డీఈఈ ఎస్ సంజీవరెడ్డి సహకారం తోడు కావడంతో ఇది సాధ్యమైంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కేటాయించిన రూ.2.25 కోట్లతో 12 కి.మీల మేర ఆధునిక శాస్త్రసాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి 17 రకాల రహదారులను రూపొందించారు. ఈ రెండు సంస్థల్లో వేసిన రహదారులపై దేశవిదేశీ ప్రతినిధులు ప్రశంసలు కురిపిస్తున్నారు. వైట్‌ట్యాపింగ్ రోడ్ల ఆవిష్కర్త, ఐఐటీ ఖరగ్‌పూర్ రిటైర్డ్ ప్రొఫెసర్ బీబీ పాండే రెండురోజుల పాటు ఇక్కడే ఉండి నాణ్యతను పరిశీలించి ప్రశంసించడం విశేషం. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో వ్యర్థాలతో వేసే ఈ రోడ్డు నిర్మాణ పద్ధతులు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు అనుకూలమని అధికారులు చెప్తున్నారు. ఇవి మన్నికైనవని, వ్యర్థాల పునర్వినియోగంతో పర్యావరణ హితమైనవని, కాంట్రాక్టర్లకు సైతం లాభాలు ఉంటాయని భరోసా ఇస్తున్నారు.

రసాయనాలతో మట్టిని స్థిరీకరించి..

మట్టికి రసాయనాలు కలుపడం ద్వారా స్థిరీకరించి (స్టెబిలైజ్) చేస్తారు. జైడెక్స్, టెర్రాసిల్, జైకోబాండ్, టెర్రాప్రైమ్, జైకోథర్మ్ వంటి రసాయనాలను వినియోగించి మట్టిని రాయిలా గట్టిపరుచవచ్చు. 5-6గా ఉన్న సీబీఆర్‌ను 80-100గా మార్చవచ్చు. దీంతో కంకర అవసరం లేకుండానే దానిపై బీటీ వేయవచ్చు. జార్ఖండ్, జమ్ముకశ్మీర్‌లోని కార్గిల్, పుల్వామా, లేహ్ వంటి ప్రాంతాల్లో ఈ పద్ధతిలో రోడ్లను నిర్మిస్తున్నారు.



ప్లాస్టిక్ వ్యర్థాల మిశ్రమంతో నిర్మించిన రహదారి

8 శాతం ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంతో..

ప్లాస్టిక్ వ్యర్థాలను 2.36 ఎంఎం నుంచి 4.75 ఎంఎం వరకు కట్ చేస్తారు. 165 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వాటిని కరిగించి బీటీ యంత్రంలో కలుపుతారు. ఇలా 8 శాతం వరకు వర్థాలను వాడుతారు. వర్షపునీళ్లు నిలిచినా ఈ రోడ్లు చెడిపోవు. అల్ట్రావయలెట్ వంటి రేడియేషన్ ప్రభావం కూడా ఉండదు. అంతేకాకుండా వ్యర్థాల పునర్వినియోగం జరుగుతుంది. ఈ రోడ్లు పర్యావరణ హితంగా ఉంటాయని అధికారులు చెప్తున్నారు.

కంకర అవసరం లేకుండానే..

జైడెక్స్ టెక్నాలజీతో కంకర అవసరం లేకుండా రోడ్డును వేశారు. ముందుగా మట్టిని రోటవేటర్‌తో తిప్పుతారు. ఆ తర్వాత వాటర్ ట్యాంక్‌లో జైడెక్స్ రసాయనాలను కలిపి స్ప్రే చేసి టిల్లర్, రోటవేటర్‌తో తిప్పుతారు. దీంతో మట్టి రాళ్లమాదిరిగా గట్టిగా (స్టెబిలైజ్) అవుతుంది. దీనిపై కంకర వాడకుండా నేరుగా బీటీ వేశారు. 20 ఏండ్లపాటు మన్నేట్టు ఈ రోడ్డును డిజైన్ చేసినట్టు జైడెక్స్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ ఎంజీ ప్రశాంత్ తెలిపారు.





మట్టిపై జైడెక్స్‌ను స్ప్రే చేస్తున్న సిబ్బంది

జనుప, అరటి నారతో..

రోడ్డు నిర్మాణంలో జనుపనార, అరటినార వంటివాటిని వినియోగించడం వల్ల వర్షపు నీరు కిందికి వెళ్లకుండా అడ్డుకోవచ్చు. దీంతో ఎక్కువ కాలం మన్నుతుంది. మట్టిని స్టెబిలైజ్ చేసిన తర్వాత చాపల వంటి జనుప, అరటి నారను పరిచారు. ఆ పైన బీటీ వేశారు. ఇక్కడ కూడా కంకరను వినియోగించలేదు.

సెల్‌ఫిల్డ్ కాంక్రీట్ పేవ్‌మెంట్

రోడ్డును చదును చేసిన తర్వాత పాలిథీన్ కవర్లను బాక్సులుగా అమర్చారు. వాటిలో కాంక్రీట్‌ను నింపడం సిమెంటు రోడ్డును నిర్మిస్తారు. ఇందులో ఒక్కో బాక్స్ ఒక రాయిలా తయారవుతుంది. ఎక్కువకాలం మన్నుతుంది. ఇలాంటి రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపడితే ఉపాధి కల్పించడంతో పాటు యంత్రాల వినియోగం లేకుండా నాణ్యమైన రోడ్లను నిర్మించొచ్చని చెప్తున్నారు.



సిమెంట్ రోడ్లలో ఇతర విధానాలు

- వైట్ ట్యాపింగ్ ప్యానల్డ్ కాంక్రీట్ పేవ్‌మెంట్
- ఫ్లైయాష్ వినియోగం ద్వారా సిమెంటు రోడ్లు
- సింథటిక్ ఫైబర్ వినియోగంతో సిమెంటు రోడ్లు
- అల్ట్రాథిన్ స్టీల్ వినియోగంతో రోడ్లు

అన్ని ప్రాంతాల్లో వేయొచ్చు



ఎన్‌ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ నన్ను పిలిచి రోడ్లన్నీ బాగు చేయాలని, కానీ వైవిధ్యంగా ఉండాలని సూచించారు. కొన్ని రోజుల అధ్యయనం తర్వాత తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో ఎక్కువ కాలం మన్నే రోడ్లు ప్రయోగాత్మకంగా వేయాలని నిర్ణయించుకున్నాం. ఈ మేరకు 12 కి.మీల్లో 17 రకాల రోడ్లు వేశాం. ఇలాంటి రోడ్లను అన్ని ప్రాంతాల్లో వేయొచ్చు. దీంతో సమయం, డబ్బు ఆదా అవడంతో పాటు ఎక్కువ కాలం మన్నుతాయి. టీఎస్‌ఐపార్డు సీఈవో కోరిక మేరకు అక్కడా జనుప, అరటి నారతో రోడ్లను వేస్తున్నాం.

– ఎస్ సంజీవరెడ్డి, డీఈఈ, పంచాయత్‌రాజ్ శాఖ

జైడెక్స్ విధానంతో డబ్బు ఆదా



జైడెక్స్ నానో టెక్నాలజీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రోడ్లు వేయొచ్చు. ఈ రసాయనంతో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. కార్గిల్ వంటి ప్రాంతాల్లోనూ ఇలాంటి రోడ్లు వేశాం. బంకమట్టి ప్రాంతాల్లోనూ సురక్షితమైన, నాణ్యమైన రహదారులను నిర్మించొచ్చు. ఈ విధానంలో దేశవ్యాప్తంగా 687 కి.మీల మేర రోడ్డు పనులు నడుస్తున్నాయి.

– ఎంజీ ప్రశాంత్, జనరల్ మేనేజర్, జైడెక్స్ ఇండస్ట్రీస్

వాటర్ క్యూరింగ్ లేకుండా..



సిమెంటు రోడ్డు వేసిన తర్వాత కనీసం పది రోజులు క్యూరింగ్ చేయాలి. ఆ అవసరం లేకుండా జియో పాలిమర్ కాంక్రీట్ పేవ్‌మెంట్ విధానం వచ్చింది. ఎన్‌ఐఆర్డీ అతిథిగృహం దగ్గర అందంగా ఈ తరహా రోడ్డును రూపొందించారు. భవన నిర్మాణ రంగంలోనూ ఇది వినియోగించదగ్గ విధానమేనని చెప్తున్నారు.

యాంకర్ ప్రదీప్ లైసెన్స్ మూడేండ్లు రద్దు



బంజారాహిల్స్, నమస్తే తెలంగాణ: మోతాదుకు మించి మద్యం తాగి కారు నడిపిన కేసులో యాంకర్ ప్రదీప్ డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడేండ్లపాటు రద్దు చేస్తూ నాంపల్లి కోర్టు తీర్పునిచ్చింది. దీంతోపాటు రూ.2,100 జరిమానా విధించింది. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-45లో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ప్రదీప్ పట్టుబడిన సంగతి తెలిసిందే. బ్రీత్ అనలైజర్‌లో 178 బీఏసీ పాయింట్ల మేర మద్యం తాగినట్టు తేలడంతో పోలీసులు కేసు నమోదు చేసి కారును సీజ్ చేశారు. కేసును నాంపల్లి కోర్టు శుక్రవారం విచారించింది. తనకు డ్రైవర్ ఉన్నాడని, అనుకోకుండా తప్పు జరిగిపోయిందని ప్రదీప్ న్యాయమూర్తి ముందు అంగీకరించారు. డ్రంకెన్ డ్రైవ్ నష్టాలపై అవగాహన ఉన్నా తప్పు చేసినందుకు ప్రదీప్ లైసెన్స్‌ను మూడేండ్లు రద్దు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

30 మంది లైసెన్స్‌లు సస్పెండ్

ఒక్కరోజే 105 మందికి జైలు శిక్ష

డ్రంకెన్ డ్రైవ్‌పై కఠినంగా వ్యవహరిస్తున్న కోర్టులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మద్యం తాగి వాహనాలు నడిపినవారిపట్ల న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 105 మందికి ఒక్కరోజే జైలు శిక్షలు విధించడం, 30 మంది లైసెన్స్‌లు రద్దు చేయడమే ఇందుకు నిదర్శనం. మద్యం తాగి వాహనాలు నడుపొద్దంటూ పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మందుబాబులు మాత్రం పట్టుబడుతునే ఉన్నారు. మరోసారి తప్పు చేయకుండా ఉండేందుకు వారికి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తూ కోర్టులో హాజరు పరుస్తున్నారు. నగర ట్రాఫిక్ పోలీసులు ప్రతి ఉల్లంఘనను డాటాబేస్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. దీంతో పదేపదే తప్పు చేసినవారు సులభంగా దొరికిపోతున్నారు. న్యాయస్థానాలు సైతం మార్పురాని వాహనదారులకు శిక్షలను కఠినతరం చేస్తున్నాయి. ఓపక్క జైలు శిక్షలు, జరిమానాలతో పాటు మరోపక్క లైసెన్స్‌లను సస్పెండ్ చేస్తూ తీర్పులు ఇస్తున్నాయి. గురువారం ఒక్కరోజే 105 మందికి జైలు శిక్షలు, 30 లైసెన్సులపై వేటు పడింది. ఇందులో ఒకరోజు నుంచి గరిష్ఠంగా నెల రోజుల వరకు శిక్షలు ఉన్నాయి. గత ఏడాది నుంచి లైసెన్స్‌ల సస్పెన్షన్‌కు శ్రీకారం చుట్టిన న్యాయస్థానాలు 2017లో 203 మంది లైసెన్స్‌లను రద్దు చేశాయి. నేరాన్ని బట్టి ఆరు నెలలు, ఏడాది, రెండు మూడేండ్ల వరకు లైసెన్స్‌లను రద్దు చేశాయి. తరుచూ ఇదే నేరం చేస్తూ పట్టుబడిన 12 మంది లైసెన్స్‌లను పూర్తి కాలం రద్దు చేశాయి. ఈ సమయంలో వాహనం నడిపితే మరో నేరం అవుతుంది.

డ్రంకెన్ డ్రైవ్‌లో నమోదైన కేసులు.. శిక్షలు

సంవత్సరం	కేసులు	లైసెన్స్‌ల సస్పెన్షన్	జైలు శిక్షలు
2014	15,389	–	2,569
2015	16,333	–	2,940
2016	17,452	–	7,323
2017	20,811	203	4,015

ఉద్యోగాల పేరుతో మహిళల అక్రమ రవాణా

- ఐదుగురు ముఠా సభ్యులు అరెస్ట్
- నిర్లక్ష్యం వహించిన ఎస్సై సస్పెండ్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సౌదీలో ఉద్యోగమని ఆశచూపి మహిళలను అక్రమరవాణా చేస్తూ షేక్‌లకు విక్రయిస్తున్న ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. రాచకొండ సీపీ మహేశ్‌భగవత్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. సౌదీలో స్థిరపడిన ఏపీలోని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన దుబాయ్ శ్రీను, మరియమ్మ, కరీం, అల్పాశ్రీను, సత్యవతి, లక్ష్మి, శ్రీనివాస్‌గౌడ్ గోదావరి జిల్లాలతోపాటు, ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఏజెంట్లను నియమించుకున్నారు. వారు అక్కడి నుంచి విజిటింగ్ వీసాలు పంపితే ఇక్కడి ముఠా వాటిని ఉద్యోగ వీసాలుగా నమ్మించి మహిళలను విదేశాలకు తరలిస్తున్నారు. తూర్పు గోదావరికి చెందిన ఏజెంట్ ఉప్పే త్రిమూర్తులు అదే ప్రాంతానికి చెందిన దంపతులకు దుబాయ్‌లో ఉద్యోగాలంటూ నమ్మబలికి రూ.2.8 లక్షలు చొప్పున వసూలుచేశాడు. ఏడాదిన్నర తర్వాత దుబాయ్ శ్రీనుతో పరిచయం చేయించాడు. అతడు రూ.70 వేలు వసూలు చేసి వీసా పంపాడు. గత ఏడాది ఫిబ్రవరి 12న బాధితురాలు దుబాయికి వెళ్లింది. ఆమెను శ్రీను రూ.లక్షకు ఓ షేక్‌కు విక్రయించారు. ఆ షేక్ వ్యభిచారం చేయాలని ఒత్తిడి చేయగా మాట వినకపోవడంతో మరో షేక్‌కు అమ్మేశాడు. 22వ తేదీన దుబాయ్‌కి వచ్చిన తన భర్తకు జరిగిందంతా చెప్పింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఒత్తిడి తేవడంతో దుబాయ్ శ్రీను మరో రూ.70 వేలు వసూలు చేసి దంపతులను భారత్‌కు పంపించాడు. వారు హైదరాబాద్‌కు చేరుకొని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ప్రజాదర్బార్‌లో సీపీకి ఫిర్యా దు చేయడంతో ఎస్‌వోటీ పోలీసులు రంగంలోకి దిగి నెట్‌వర్క్‌లో 45 మంది ఉన్నట్లు గుర్తించారు. మూర్తి, మాదికి తాతాజీ అలియాస్ నాని, పోతుల దాసు, గొంగనమండ రామారావు, సాల మురళిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఎస్సై శోభన్‌బాబు దర్యాప్తు సరిగా చేయలేదని తేలడంతో సస్పెండ్ చేస్తున్నట్టు సీపీ తెలిపారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న సీపీ మహేశ్ భగవత్

రేపటి నుంచి నేలకొండపల్లిలో భక్తరామదాసు జయంతి ఉత్సవాలు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భక్తరామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో ఈ నెల 21 నుంచి 23 వరకు మూడు రోజులపాటు భక్తరామదాసు జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, శ్రీ భక్తరామదాసు కళా పీఠం, రాష్ట్ర భాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగనున్నాయి. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, సీఎం కార్యాలయ ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, సీపీఆర్వో, బ్రాహ్మణ సంక్షేమ పరషత్తు వైస్‌చైర్మన్ వనం జ్వాలా నరసింహారావు, టూరిజంశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ఖమ్మం జిల్లా కలెక్టర్ ఉత్సవాల్లో అతిథులుగా పాల్గొంటారు. రాష్ట్రంలోని సంగీతబృందాలు రామదాసు కీర్తనలు, భజనలను ఆలపిస్తాయి. సంగీత నృత్య కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు.. నృత్య కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు.

130 జీఎస్ఎం పేపర్‌తో పట్టాదార్ పాస్‌పుస్తకాలు

ఒక్కో దానికి రూ.150 వరకు ఖర్చయ్యే అవకాశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పట్టాదార్ పాస్ పుస్తకాలు పక్కాగా తయారవుతున్నాయి. 26 రకాల భద్రతా ఫీచర్లు, భూ యజమాన్య హక్కు పత్రంతో కూడిన ఈ పట్టాదార్ పాస్‌పుస్తకం చినుగడానికి ఆస్కారం లేకుండా 130 జీఎస్ఎం పేపర్‌ను వినియోగించనున్నారు. ఒక్కో పాస్ పుస్తకానికి రూ.100 నుంచి రూ.150 వరకు ఖర్చయ్యే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. బిడ్ ఫైనల్ అయిన తర్వాత ఒక్కో పుస్తకాన్ని ముద్రించడానికి ఎంత ఖర్చవుతుందో కచ్చితంగా తెలుస్తుందని అధికారులు చెప్తున్నారు. పక్కాగా రూపొందించే ఈ పట్టాదార్ పాస్‌పుస్తకంలో సంబంధిత తహసీల్దార్ డిజిటల్ సంతకం ఉంటుంది. కొనుగోళ్లు చేసినప్పుడు జరిగే ఎంట్రీలు, అమ్మకాలు జరిగినప్పుడు తీసివేతలను వెంటనే పాస్‌పుస్తకంలో నమోదు చేస్తారు. ఎంట్రీలు చేసినప్పుడు తహసీల్దార్ డిజిటల్ సంతకం తప్పనిసరిగా ఉంటుంది. పాస్‌పుస్తకంలో ఎంట్రీలు చేయడానికి కొన్ని ఖాళీ పేజీలు కూడా ఉంటాయని అధికారులు తెలిపారు. కవర్‌పేజీతో సహా పట్టాదార్ పాస్‌పుస్తకం 30 పేజీలు ఉంటుందని తెలిసింది.

ఫిర్యాదు అందిన 12 గంటల్లోనే..!

- కాలుష్యంపై ట్విట్టర్‌లో వినతికి జపాన్ నుంచే స్పందించిన మంత్రి కేటీఆర్
- రంగంలోకి దిగిన కాలుష్య నియంత్రణమండలి అధికారులు
- మంత్రి స్పందనపై కాలనీవాసుల ఆనందం





ట్విట్టర్‌లో కేటీఆర్ స్పందన.. ట్విట్టర్‌లో తనకు వచ్చిన ఫిర్యాదుపై మంత్రి కేటీఆర్ జారీచేసిన ఆదేశాల మేరకు పరిశ్రమలను పరిశీలిస్తున్న పీసీబీ అధికారులు

పటాన్‌చెరుటౌన్, నమస్తే తెలంగాణ: పటాన్‌చెరు పట్టణంలోని సింఫనీ పార్క్ హోమ్స్‌కు చెందిన రాకేశ్‌రెడ్డి గురువారం సాయంత్రం ట్విట్టర్ ద్వారా చేసిన వినతికి జపాన్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కేటీఆర్ స్పందించారు. బుధవారంరాత్రి బండ్లగూడలోని అగ్రవాల్ రబ్బర్ పరిశ్రమలో అగ్నిప్రమాదంతోపాటు ఇతర కాలుష్యకారక పరిశ్రమల వల్ల తమ కాలనీలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాకేశ్‌రెడ్డి ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తిచేశారు. స్పందించిన మంత్రి కేటీఆర్.. వెంటనే చర్యలు తీసువాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఫిర్యాదుచేసి 12 గంటలు పూర్తికాకముందే.. పీసీబీకి చెందిన జోనల్ అధికారి రఘు, ప్రాంతీయ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ రవికుమార్, సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ నర్సింగ్‌రావు సంబంధిత ప్రాంతానికి చేరుకొని పరిశీలన చేపట్టారు. పీసీబీ జోనల్ అధికారి రఘు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వెంటనే ఇక్కడికి చేరుకున్నట్టు తెలిపారు. ఫిర్యాదుదారుడు ఆరోపిస్తున్నట్టుగా అగ్రవాల్ ఫ్యాక్టరీ ఆవరణలో అగ్నిప్రమాదం జరుగలేదని, స్టాక్‌యార్డ్‌లో జరిగిందని పేర్కొన్నారు. ఏసీసీ సిమెంటు, హితేష్ కెమికల్స్, ఫెర్నోప్లాస్ట్, ర్యాన్‌సిలికాన్, సృజనా, విర్కో పరిశ్రమ, రెండు రెడీమిక్స్ పరిశ్రమలు, రెండు క్యాస్టింగ్ పరిశ్రమలు, కాలుష్యం వెదజల్లుతున్నట్టు తమ ప్రాథమిక విచారణలో తేలిందని.. తాము గుర్తించిన అంశాలపై దర్యాప్తుచేసి రిపోర్టులు సమర్పించాల్సిందిగా అధికారులకు ఆదేశించినట్టు తెలిపారు. ఫిర్యాదుచేసిన 12 గంటలలోపే సంబంధిత శాఖల అధికారులు పరిశీలనకు రావటం పట్ల సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కేటీఆర్ మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు.

షాద్‌నగర్, సిద్దిపేటలో సీసీరోడ్లకు 25.50 కోట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధి కింద సీసీ రోడ్ల నిర్మాణానికి షాద్‌నగర్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లాకు రూ.25.50 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళికశాఖ వేర్వేరుగా ఉత్తర్వులిచ్చింది. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.21 కోట్లు.. సిద్దిపేట జిల్లాకు రూ.4.50 కోట్లు విడుదలయ్యాయి.

ఐదు కార్పొరేషన్లలో ఉచిత వైఫై

ఆదేశాలు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సాంకేతిజ పరిజ్ఞానాన్ని మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ఐటీశాఖ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉచితవైఫై సేవలు కొనసాగుతుండగా.. మరో ఐదు కార్పొరేషన్లలో ఉచిత వైఫై సేవలు అందించేందుకు సిద్ధమైంది. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, రామగుండం కార్పొరేషన్లలో ఉచిత వైఫై సేవలు అందించేందుకు అనుమతులు ఇచ్చింది. ప్రజల దైనందిన జీవితాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు వైఫై ఉచితంగా అందిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

27 నుంచి ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ధ్రువపత్రాల పరిశీలన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 2 వరకు మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. అర్హులైన అభ్యర్థులు తమ ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించింది. పూర్తి వివరాలకు తమ వెబ్‌సైట్‌ను చూడాలని కోరింది.

చదువుతో పేదరికాన్ని తరిమేద్దాం

- ఎస్సీ, ఎస్టీ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం మాది
- ప్రభుత్వ పథకాలను పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలి
- నేషనల్ ఎస్సీ, ఎస్టీ హబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రులు జీ జగదీశ్‌రెడ్డి, చందూలాల్



శుక్రవారం బేగంపేటలో జరిగిన జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో ఎన్ఎస్ఎస్‌హెచ్ నివేదికను విడుదల చేస్తున్న మంత్రులు జగదీశ్‌రెడ్డి, చందూలాల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దళితుల సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టడంలో దేశంలో ఏ నాయకుడికీ లేని అవగాహన, చిత్తశుద్ధి, తపన సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉన్నాయని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం బేగంపేటలో కేంద్ర ఎమ్మెస్ఎంఈ మంత్రిత్వశాఖ, నేషనల్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్(ఎన్ఎస్ఐసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో ఎన్ఎస్ఎస్‌హెచ్ నివేదికను మంత్రులు జగదీశ్‌రెడ్డి, చందూలాల్ విడుదలచేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ పేదరికానికి చదువు లేకపోవడమే కారణమని, ఈ సమస్యను అధిగమించేందుకు రాష్ట్రంలో పెద్దఎత్తున గురుకులాలను నెలకొల్పుతున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా 500కు పైగా గురుకులాలను నెలకొల్పిన విషయం గుర్తుచేశారు. అమ్మాయిల డిగ్రీ చదువుల కోసం ఒకేసారి 33 గురుకుల కాలేజీలను ఏర్పాటుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని చెప్పారు. గురుకులాలకు అవసరమైన సరుకులను సరఫరా చేసే అవకాశం దళిత పారిశ్రామికవేత్తలకు ఇస్తున్నామని.. దేశంలో ఎక్కడ కూడా ఈ విధానం లేదని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దళిత విద్యార్థి పూర్ణ, ఆనంద్ లాంటివారు ఎందరో సమాజంలో ఉన్నారని, అవకాశమిస్తే ఆకాశమే హద్దుగా ఎదుగడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వివిధ పథకాల ద్వారా ఎస్సీలకు రూ.400 కోట్ల సబ్సిడీలను, ఎస్టీలకు రూ.240 కోట్ల సబ్సిడీలను అందించామని.. మరో లక్షమందికి ఆర్థిక సాయం పథకం కింద లబ్ధిచేకూర్చామని వివరించారు. బ్యాంకులతో సంబంధంలేకుండానే ఎస్సీ, ఎస్టీలకు రుణాలు ఇవ్వడానికి నిధులు కేటాయించామని మంత్రి జగదీశ్‌రెడ్డి వివరించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి చందూలాల్ సూచించారు. ఎస్టీలకు స్వయంఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నదని.. దళితుల కోసం టీ ప్రైడ్ కార్యక్రమం విజయవంతంగా అమలవుతున్నదని ఆయన చెప్పారు. దేశంలో మొత్తం 40 ఎస్సీ, ఎస్టీ హబ్ రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామని కేంద్ర ఎమ్మెస్ఎంఈ మంత్రిత్వశాఖ ఎస్ఎంఈ డైరెక్టర్ డాక్టర్ పీ గౌరీశంకర్‌రావు తెలిపారు. ఎమ్మెస్ఎంఈ కోసం 40 పథకాలను కేంద్రం రూపొందించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, డిక్కి దక్షిణ భారత విభాగం బాధ్యుడు నర్రా రవికుమార్, నిమ్స్‌మే డీజీ చతుర్వేది, ఎఫ్‌ట్యాప్సీ అధ్యక్షుడు గౌర శ్రీనివాస్, టిక్కి వ్యవస్థాపకుడు వీరన్న, ఎన్ఎస్ఐసీ సీజీఎం రవికుమార్, ఎన్ఎస్ఐసీ జోనల్ హెడ్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తాజ్‌డెక్కన్ హోటల్‌లో కాంపోజిట్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్స్‌పై జరిగిన సదస్సులో పాల్గొన్న మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో కేంద్ర రక్షణమంత్రి సలహాదారు సతీశ్‌రెడ్డి, నరసింహారెడ్డి, హరినారాయణ

ఆందోళనలన్నీ పటాపంచలు చేశాం

సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్నారు.. అంతర్జాతీయ సదస్సులో మంత్రి ఈటల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో చాలామంది పారిశ్రామికవేత్తలు ఆందోళనపడ్డారని, కానీ మూడున్నరేండ్లలోనే అలాంటి ఆందోళనలన్నీ పటాపంచలు చేశామని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. సీఎం కేసీఆర్ తన ప్లానింగ్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ఆరునెలల్లోనే పరిశ్రమలకు 24 గంటలపాటు విద్యుత్‌ను అందించి వారికి భరోసా కల్పించారని పేర్కొన్నారు. ఇది తెలంగాణ సాధించిన విజయమని తెలిపారు. హైదరాబాద్‌లోని తాజ్‌డెక్కన్ హోటల్‌లో కాంపోజిట్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్స్‌పై నిర్వహిస్తున్న రెండురోజుల అంతర్జాతీయ సదస్సును శుక్రవారం మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. అగ్ని-5 ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టిన కేంద్ర రక్షణమంత్రి సలహాదారు సతీశ్‌రెడ్డి బృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ వీసీ, ఎండీ నరసింహారెడ్డి, హెచ్‌సీయూ మాజీ వీసీ కోట హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్, మమత తదితరులు కూడా ఉన్నారు

తెలంగాణ ఉద్యోగులు దేశానికే ఆదర్శం

సైనిక సంక్షేమనిధికి ఉద్యోగ సంఘాల జేఏసీ ఒకరోజు మూలవేతనం విరాళం

అభినందించిన మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ఉద్యోగులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి హరీశ్‌రావు అభినందించారు. తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీలోని ఉద్యోగులు సైనిక సంక్షేమనిధికి ఒకరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డి నేతృత్వంలో ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం మంత్రిని కలిశారు. సైనిక సంక్షేమనిధికి విరాళం ఇస్తున్నట్టు తెలిపారు. 3.65 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయులు, 2.45 లక్షల మంది పదవీవిరమణ చేసిన ఉద్యోగుల ఒకరోజు మూలవేతనం రూ.65 కోట్ల వరకు ఉంటుందని.. దీనిని జనవరి నెల జీతం నుంచి సైనిక సంక్షేమనిధిలో జమచేసేలా చర్యలు తీసుకోవాలని కారం రవీందర్‌రెడ్డి కోరారు. మంత్రిని కలిసినవారిలో ఉపాధ్యాయ సంఘాల నేతలు మహిపాల్‌రెడ్డి, స్వామిరెడ్డి, మల్లారెడ్డి, లెక్చరర్స్ జేఏసీ నాయకులు పీ మధుసూదన్‌రెడ్డి, నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో విద్యుత్ వెలుగులు

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి జగదీశ్‌రెడ్డి



తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం హెచ్-52 డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రులు జగదీశ్‌రెడ్డి, ఈటల రాజేందర్, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్నివర్గాలవారు విద్యుత్ కోసం రోడ్లెక్కి ఆందోళనలు చేస్తే.. తెలంగాణ ఏర్పడిన ఆరు నెలల్లోనే సంస్కరణలు చేపట్టి వారికి నిరంతర విద్యుత్‌ను అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో అన్నిరంగాల్లో వెలుగులు నింపగలిగామని పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం హెచ్-52 డైరీ, క్యాలెండర్లను శుక్రవారం మింట్‌కంపౌండ్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ కార్మికులను క్రమబద్ధీకరించేందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దృఢ నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 40 ఏండ్లు కాంగ్రెస్, 17 ఏండ్లు టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించలేకపోయారని, కానీ మూడున్నరేండ్ల టీఆర్ఎస్ ప్రభుత్వం దానిని చేసి చూపించిందని అన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, టీఎస్ఎన్‌పీడీసీఎల్ వీసీ అండ్ ఎండీ సుధాకర్‌రావు, ఉద్యోగుల సంఘాల నాయకులు ఎస్ శ్రీధర్‌గౌడ్, సాయిలు, వజీర్, పద్మారెడ్డి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



సూర్యోదయం: 6.53 గంటలకు




సూర్యాస్తమయం: 6.01 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర రుతువు, మాఘమాసం, శుక్లపక్షం తదియ మధ్యాహ్నం 2.13 వరకు, తదుపరి చతుర్థి, నక్షత్రం: ధనిష్ట తె. 3.29 వరకు తదుపరి శతభిషం, అమృతఘడియలు: రాత్రి 9.43 నుంచి 11.19 వరకు, రాహుకాలం: ఉదయం 9.40 నుంచి 11.04 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.53 నుంచి 8.22 వరకు, వర్జ్యం: ఉదయం 11.18 నుంచి మధ్యాహ్నం 12.54 వరకు.

నేతలు మాట తప్పుతున్నారు

- ఇండియాటుడే కాంక్లేవ్‌లో మోహన్‌బాబు
- యూపీ సీఎం ఆహ్వానిస్తే గోరఖ్‌పూర్‌లో అపోలో దవాఖాన: సంగీతారెడ్డి



ఇండియాటుడే కాంక్లేవ్‌లో మాట్లాడుతున్న అపోలో దవాఖాన చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి, జేఎండీ సంగీతారెడ్డి, మరో అంశంపై మాట్లాడుతున్న నటుడు మోహన్‌బాబు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాజకీయ నాయకులు మాట తప్పడం వల్లే దేశం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందడంలేదని సినీనటుడు మోహన్‌బాబు వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో 90 శాతం రాస్కెల్స్ అని సంచలన కామెంట్లు చేశారు. ఇండియాటుడే నిర్వహించిన సౌత్ కాంక్లేవ్‌లో శుక్రవారం తన కుమార్తె మంచు లక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. మంచులక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి కింగ్‌మేకర్‌గా నిలిచారని, ఆయనే తనకు స్ఫూర్తి అని చెప్పారు. సినిమాలు వేరు, రాజకీయం వేరని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ పేర్కొన్నారు. గ్రామీణ సమస్యలపై జరిగిన చర్చ సందర్భంగా ప్రధాని మోదీ కోసం తన చప్పట్లు వృథా చేసుకోనని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేణుకాచౌదరి పేర్కొన్నారు. యూపీ సీఎం ఆహ్వానిస్తే గోరఖ్‌పూర్‌లో అపోలో దవాఖాన ఏర్పాటుచేస్తామని అపోలో దవాఖానల జేఎండీ సంగీతారెడ్డి చెప్పారు. తండ్రి ప్రతాప్ సి రెడ్డితో కలిసి ఈ సదస్సుకు హాజరయ్యారు. కేరళలో జరుగుతున్న హత్యలపై మరో చర్చలో వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

పల్లెల్లో పంటి వైద్యసేవలు

- సంచార వైద్యశాలలను ప్రారంభించిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి



సంచార వైద్యశాల వాహనంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మారుమూల గ్రామాల ప్రజలకు దంతవైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సంచారవైద్యశాల వాహనాన్ని ఏర్పాటుచేసింది. రూ. 40లక్షల ఖర్చుతో అన్ని వైద్య సదుపాయాలతో రూపొందించిన సంచారవైద్యశాల వాహనాన్ని శుక్రవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సీ లక్ష్మారెడ్డి నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద ప్రారంభించారు. అంతకుముందు సంచార వాహనంలో రోగులకు వైద్యం అందించే తీరును దంతవైద్యకళాశాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలకు వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో దంత వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పంటి సమస్య పూర్తిగా ముదిరేవరకు నిర్లక్ష్యం చేస్తున్నారని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే ఉస్మానియా దంత కళాశాల పరిధిలో సంచార దంత వైద్యశాల బస్సును ప్రారంభించినట్టు తెలిపారు. బస్సులో ఇద్దరు వైద్యులు, సిబ్బంది, మందులు, ఎక్స్‌రే సదుపాయంతోపాటు రెండు ఆపరేషన్ థియేటర్లు కూడా ఉన్నాయని మంత్రి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జగదీశ్వర్ పాల్గొన్నారు.

లోకం పోకడ



షటప్.. ఇక్కడ ఫేస్‌బుక్ స్టాల్ వుండదంటే వినవేంది?

మరో 13 మంది కానిస్టేబుళ్ల అరెస్ట్

- 2009 రాతపరీక్షను మరొకరితో రాయించిన నిందితులు
- ఇదే కేసులో గతంలో 42 మంది అరెస్టు
- వివరాలు వెల్లడించిన సీఐడీ అడిషనల్ డీజీ గోవింద్‌సింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తమకు బదులు ఇతరులతో పరీక్ష రాయించి కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన కేసులో సీఐడీ పోలీసులు తాజాగా మరికొందరిని అరెస్టు చేశారు. నేరపూరిత కుట్ర, మోసం, మాస్‌కాపీయింగ్ సహా పలు కోణాల్లో దర్యాప్తు అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మొత్తం 13 మంది కానిస్టేబుళ్లను బుధ, గురువారాల్లో అరెస్టు చేసినట్టు సీఐడీ అడిషనల్ డీజీ గోవింద్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లాలో 2009 రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ రాత పరీక్షలో ఈ ఉదంతం చోటుచేసుకున్నది. కొందరు కానిస్టేబుల్ అభ్యర్థులు తాము పరీక్షకు హాజరుకాకుండా తమ బదులు వేరే వ్యక్తులతో పరీక్ష రాయించారు. అసలు అభ్యర్థులు రాత పరీక్ష రాయకుండానే కానిస్టేబుల్ ట్రైనింగ్ పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌లో తొలుత నమోదైన ఈ కేసు విచారణ.. పలు మలుపులు తిరిగింది. కేసు తీవ్రత దృష్ట్యా దీనిని సీఐడీకి బదిలీచేశారు. ముమ్మర దర్యాప్తు చేసిన సీఐడీ తాజాగా మరో 13 మందిని అరెస్టు చేసింది. నాంపల్లి కోర్టు శుక్రవారం నిందితులకు రిమాండ్ విధించింది. వీరందరినీ చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. కేసు తదుపరి దర్యాప్తును కొనసాగించాలని కోర్టు సీఐడీని ఆదేశించింది. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరిని అరెస్టు చేయనున్నట్టు సీఐడీ అడిషనల్ డీజీ తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే 42 మంది అరెస్టు కాగా తాజా అరెస్టులతో ఈ సంఖ్య 55కు చేరింది.

అరెస్టయిన కానిస్టేబుళ్లు వీరే..

బుర్రి వెంకటేశ్వర్లు (పీసీ-3135, కోదాడ రూరల్ పీఎస్), చెవుల నాగరాజు (పీసీ-3075, వడ్డేపల్లి పీఎస్), డోంగరి సందీప్ (పీఎస్-3264, మిర్యాలగూడ, వన్‌టౌన్ పీఎస్), మండవ నాగేశ్వరరావు (పీసీ-3172, కోదాడ టౌన్ పీఎస్), వడ్డే ఉపేందర్ (పీసీ-3146, కొండమల్లేపల్లి పీఎస్), ఎండీ ఆప్సర్ (పీసీ-3233, సూర్యాపేట టౌన్ పీఎస్), మర్తనపల్లి వెంకట సత్యనారాయణ (పీసీ-3307, భువనగిరి పీఎస్), గుండు వీరప్రసాద్ (పీసీ-250, 8వ బెటాలియన్, కొండాపూర్), బుడిగెం నాగేశ్వరరావు (పీసీ-3205, మట్టపల్లి పీఎస్), దనియాకుల శ్రీకాంత్ (పీసీ-3742, రాజాపేట పీఎస్ అటాచ్డ్ టు అడ్డగూడురు పీఎస్), అట్టూరి సత్యనారాయణరెడ్డి (ఎస్‌సీటీపీసీ-అండర్ ట్రైనింగ్, పీటీసీ కరీంనగర్), కైగూరి రమేశ్ (ఏఆర్‌పీసీ-3993, స్పెషల్‌పార్టీ), వెంబడి రమేశ్ (పీసీ-3540, మోత్కూర్ పీఎస్).

జైళ్లశాఖ సంస్కరణల ఫలితాలు భేష్

- ప్రశంసించిన బీపీఆర్ అండ్ డీ డైరెక్టర్ జనరల్
- రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వీకే సింగ్‌కు లేఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఖైదీల సంక్షేమం కోసం తెలంగాణ జైళ్ల శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని బ్యూరో ఆఫ్ పోలీసు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్ అండ్ డీ) ప్రశంసలు కురిపించింది. ఖైదీల సంక్షేమానికి తీసుకొచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నది. తెలంగాణ జైళ్లశాఖ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మెచ్చుకున్నది. ఈ మేరకు బీపీఆర్ అండ్ డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏపీ మహేశ్వరి శుక్రవారం రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వీకే సింగ్‌కు లేఖ రాశారు. తెలంగాణ జైళ్లశాఖ అమలు చేస్తున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా డీజీ వీకే సింగ్ మాట్లాడుతూ.. సంస్కరణలతో ఖైదీల్లో మార్పులు తీసుకొస్తున్నామని, దీంతో నేరాలు చేసేవారి సంఖ్య తగ్గిందని చెప్పారు. మూడేండ్ల కిందట రాష్ట్రంలోని 50 జైళ్లలో 6,848 ఖైదీలు ఉండగా, ప్రస్తుతం 2017లో ఖైదీల సంఖ్య 5474కు తగ్గిందని పేర్కొన్నారు. ఖైదీల సంక్షేమం కోసం కూడా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను యాచకులులేని నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారులు, సిబ్బంది కృషితో మన జైళ్లశాఖ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు.

కేసీఆర్ వ్యాఖ్యలు బాధించాయి

విభజన హామీలు అమలు చేయకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తాం

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

హైదరాబాద్/ అమరావతి, నమస్తే తెలంగాణ: అభివృద్ధిలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌తో పోలికే లేదని తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చెప్పడం బాధించిందని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అయితే ఈ అంశంలో తెలంగాణ ప్రజలను నిందించనని చెప్పారు. సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై అమరావతిలో శుక్రవారం ఆయన స్పందిస్తూ తెలంగాణను ఆంధ్ర పాలకులు ధ్వంసం చేశారనడం సరికాదని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాబట్టే అందరూ వెళ్లారని అన్నారు. 1995కు ముందు, తర్వాత హైదరాబాద్ అభివృద్ధిని పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఆంధ్ర పాలకులు తెలంగాణను విధ్వంసం చేశారని, హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేశారన్న కేసీఆర్ వ్యాఖ్యలు బాధించాయని చెప్పారు. దక్షిణ భారతదేశంలో తలసరి ఆదాయంలో ఏపీ అట్టడుగున ఉన్నదని, అందుకు కారణం ప్రజలు కాదని, రాష్ట్ర విభజనతో వచ్చిన కష్టమని పేర్కొన్నారు. కేంద్రం సాయం విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని చంద్రబాబు స్పష్టంచేశారు. ఇతర రాష్ట్రాలతో సమానస్థాయికి వచ్చేవరకూ ఏపీని కేంద్రం ఆదుకోవాల్సిందేనని అన్నారు. ఈ అంశంపై పెద్దన్నపాత్ర పోషించాల్సిన కేంద్రాన్ని అడుగుతానని, చట్టంలోని హామీలు అమలుచేయకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తామని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నానని, ప్రధానికి కూడా ఇదే విషయాన్ని చెప్పానని పేర్కొన్నారు. చట్టంలో ఉన్నవే కోరుతున్నామని, అదనంగా అడగటంలేదని చంద్రబాబు చెప్పారు. విభజన సమయంలో యూపీఏ ప్రభుత్వం చేసిన అన్యాయం వల్లే ఏపీకి ఈ దుస్థితి వచ్చిందని అన్నారు. విభజనతో ఏపీకి అన్యాయం జరిగిందని అందరూ చెప్తున్నారని, న్యాయం చేయాలంటే మాత్రం ఆలస్యం చేస్తున్నారని వాపోయారు.

అందమైన బాల్యాన్ని పోగొట్టుకొని, ఎక్కడ పుట్టామో తెలియక, అమ్మానాన్న ఎవరో ఎరుగక అందమైన బాల్యాన్ని కోల్పోయిన అక్కలు, చెల్లెళ్ల దీనగాథలివి. సంపదకు చిరునామాగా నిలిచే ముంబై మహానగరంలో వ్యభిచారమే వృత్తిగా బతుకుతున్న రెడ్‌లైట్ ఏరియా, కామాటిపుర మహిళల కన్నీటి కథలివి. అయినవాళ్లు లేని, ఆదరించే వాళ్లు కరువై వ్యభిచారాన్నే నమ్ముకున్న అస్థిపంజరాలు వాళ్లు. అందమైన కలలెన్నో కంటూ అవన్నీ కల్లలవుతుంటే కన్నీరు కార్చుతున్న అబలల గాథలివి. తనువు పుండై, ఒకరికిపండై నలిగిపోతున్న పడుపు వృత్తిలో ఎన్ని ఒడిదుడుకులుంటాయో? మగాడి సుఖం కోసం ఆడది ఎంత బాధను అనుభవిస్తుందో చెప్పే రెడ్‌లైట్ ఎక్స్‌ప్రెస్ ఇప్పుడు హైదరాబాద్ నగరానికొచ్చింది.

కామాటిపుర కన్నీటి కథలు





కామాంధుడి కౌగిలిలో..

నా పేరు తానియ. అమ్మ చిన్నప్పుడే వదిలిపెట్టి పోయింది. నేను, చెల్లి పెంపుడు తండ్రి వద్దే పెరిగాం. వయసొచ్చాక నాన్న వేధింపులు మొదలయ్యాయి. తెల్లని రంగు, చక్కని రూపు ఉన్నందుకే ఆయన మమ్మల్ని చేరదీశాడని అర్థమైంది. ఒక రోజు నన్ను కొట్టి రేప్ చేసిండు. అయినవాళ్లు లేకున్నా కాపాడే చట్టం ఉందని పోలీస్ స్టేషన్‌కు పోయిన. పోలీసుల కంటే ఆ కామాంధుడే నయం. నీవు మైనర్. నీ తరపున ఎవరైనా పెద్దవాళ్లు వచ్చి ఫిర్యాదు ఇస్తేనే ఎఫ్ఐఆర్ రాస్తానన్నడు. ఎవరూ లేరని చెప్పిన. ఎవరూ లేకుండా ఎట్లా పుట్టావంటూ హేళన తప్ప అక్కడ ఏ న్యాయం జరుగలేదు. అవమాన భారంతో రోడ్డెక్కిన. ఆకలవుతున్నది. చేతిలో డబ్బుల్లేవు. ఎవరైనా ఆదరిస్తే వాళ్లతోనే ఉండాలనుకున్న. కానీ ఎవరూ మా ఇంట్లో ఉండు అని అనలేదు. ఈ ప్రపంచంలోకి ఒంటరిగా ఆడది వస్తే వందలమంది సుఖానికి బానిస కావడమేనని నాకు అర్థమైంది. ఇల్లే నయం ఒకడే కామాంధుడు. ఏడ్చుకుంటూ, కాళ్లీడ్చుకుంటూ రాత్రి మళ్లీ ఆ ఇల్లు చేరిన. అతడు తిండి పెడుతాడు. ఆ తర్వాత నా శరీరాన్ని అనుభవిస్తడు. అట్లా మూడేళ్లు అత్యాచారం చేసిండు. రెండు సార్లు చచ్చిపోవాలని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాను. ఆ మూడేళ్లు ప్రతి రోజూ వీధుల్లో తిరుగుతూనే ఉన్నాను. కొత్త జీవితానికి అవకాశం ఎక్కడుందా? అని. ఓ రోజు మాలాంటి వారిని ఆదుకునేందుకు క్రాంతి సంస్థ ఉందని తెలిసింది. 9 జూన్ 2013న ఇల్లు విడిచి పారిపోయాను. క్రాంతి సంస్థ ఆశ్రయం ఇచ్చింది. నా చెల్లి గుర్తుకొచ్చింది. దానికీ వయసొస్తున్నది. వాడు నా చెల్లిపై కూడా కన్నేసి ఉంటాడు. కాటేయకముందే కాపాడుకోవాలనుకున్న. ఓ రోజు నా చెల్లిని ఆ ఇంటి నుంచి తీసుకువచ్చిన. మా ఇద్దరికీ క్రాంతి సంస్థ ఆశ్రయమిచ్చింది.

ధిక్కారమై నిలిచిన వ్యభిచార బాధితుల పిల్లలు ప్రదర్శిస్తున్న నాటకమిది. విటుల సుఖాలు, వేశ్యల బాధలే కాకుండా వాళ్ల బిడ్డలను వెలివేసే సమాజం, అవమానాలు, చీత్కారాలను హృదయానికి హత్తుకునేలా ఈ నాటకం చెబుతుంది. ప్రపంచ దేశాలను మెప్పించిన రెడ్‌లైట్ ఎక్స్‌ప్రెస్ ఫెస్టివల్ (ఎడిన్‌బర్గ్)లో ప్రదర్శించి ప్రపంచ విమర్శకుల ప్రశంసలందుకున్న నాటకం ఇది. మా జీవితాలే ఈ నాటకం అంటున్న ఈ నటుల జీవితాలేమిటో తెలుసుకుందాం. వెలికి బలైన జీవితాలను హత్తుకునేందుకు మన హృదయాలను తెరిచి ఉంచుదాం.



నాటకం ఆదివారం సాయంత్రం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో ప్రదర్శించను న్నారు. 14 మంది పాత్రదారులున్న ఈ నాటకంలోని నటులంతా వ్యభిచార బాధితుల పిల్లలే. వాళ్ల జీవితాలను వాళ్లే కథగా రాసుకుని, వాళ్లే మనకు చెప్పేందుకు వేదిక ఎక్కుతున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద కళా ప్రదర్శన వేడుకైన ఫ్రింజ్ ముంబయి మహానగరంలోని రెడ్‌లైట్ ఏరియా, కామాటిపురా వ్యభిచారానికి ప్రసిద్ధిగాంచినవి. ఒక్క కామాటిపురలో వ్యభిచారం కోసం నిర్మించిన ఏడెనిమిది భారీ భవనాలుంటయి. ఒక్కో భవంతిలో వందల గదులుంటయి. ప్రతి గదిలో నాలుగు మంచాలుంటయి. పక్కవాళ్లకు కనిపించకుండా ఉండేందుకు కర్టెన్లుంటాయి. పడక సుఖం అవసరం వున్న మగాళ్లు, డబ్బు అవసరం వున్న ఆడవాళ్లతో ఆ గదులన్నీ ఎప్పుడూ నిండే ఉంటాయి. ప్రేమలో విఫలమైన యువకులు, భార్యలు చనిపోయిన వాళ్లు, కొత్త రుచి కోసం వెదికేవాళ్లు వస్తూ పోతుంటారు. అందం ఉంటే ఒక రేటు. అందంగా లేకపోతే ఇంకో రేటు. ఎంత సంపాదించినా దక్కేదేమీ ఉండదు. ఆ ఆదాయం మొత్తం అక్క (నిర్వాహకురాలు)కే దక్కుతుంది. ఒక అక్క దగ్గర నాలుగు వందల నుంచి ఆరువందల మంది వ్యభిచారులుంటారు. అక్క వ్యభిచారం చేసేవాళ్లకు నెలవేతనం ఇస్తుంది. దాదాపు ఇరువై వేల నుంచి వీళ్ల జీతాలుంటయి. అయినా కన్నీళ్లు తప్ప సంతోషాలు లేని జీవితాలవి. ఎవరో చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తున్న అమాయకులు వీళ్లు. వ్యభిచారం అనగానే అసహ్యించుకునే సనాతన తత్వం మనది. కానీ అసహ్యించుకుంటున్న సమాజంలో అది ఎలా మనగలుగుతున్నదో ఆలోచించం. సుఖపడే మగప్రపంచాన్ని కాకుండా దుఃఖితులైన ఆడవాళ్లనే ద్వేషించే పురుషాధిక్య ప్రపంచం ఇది. చేయని తప్పుకు అమలవుతున్న ఈ శిక్షలను అనుభవిస్తున్న ఆ స్త్రీలకు ఈ సమాజం తీరనిద్రోహం చేసింది. ఆ జీవితాలను ఈ సందర్భంగా మననం చేసుకుందాం.

వేలాది సంఖ్యలో ఉండే సెక్స్ వర్కర్స్‌లో అక్రమ రవాణా బాధితులు కొందరైతే, పేదరికానికి తలవంచి బిడ్డల కోసం ఈ ఊబిలోకి దిగినవాళ్లు మరికొందరు. ఆస్తులు లేక, ఆదరించే వాళ్లు లేక బతుకడం కోసం శరీరాన్ని తాకట్టు పెట్టుకుని వ్యభిచార గృహంలో తలదాచుకున్నవాళ్లు.

మందులేని రోగం!

ఈ వృత్తిలో వున్న మహిళల ఆరోగ్యం పాడయితే అందుబాటులో ఉన్న చిన్న చిన్న క్లినిక్స్‌లో వైద్యం చేయించుకుంటారు. ఈ ప్రాంతాల్లో ఇలాంటి క్లినిక్స్ చాలా ఉంటాయి. కానీ పెద్ద రోగం వస్తే వాళ్లను స్పెషలిస్ట్ కూడా చూడటానికి నిరాకరిస్తారు. పెద్ద దవాఖానల్లో చేర్చుకోరు. మీకు సుఖవ్యాధులుంటాయి. ఫీజు కట్టలేరని తిరస్కరిస్తారు. ఫీజు కడుతామన్నా పెద్ద డాక్టర్లు వైద్యం చేసేందుకు ఇష్టపడరు. అది వైద్యులకున్న రోగం. దానికి మందులేదు. అందుకే అక్కడి మహిళల్లో ఎక్కువ మంది జీవితాలు 40 ఏళ్లకే తెల్లారుతున్నాయి.

అనుబంధమే సూత్రంగా..

వేశ్యలని చులకన చేయక, విధి వంచితులు అని అర్థం చేసుకునే విశాలహృదయులు కొందరుంటారు. వాళ్ల అభిమానం చూరగొన్న కొందరికి పెళ్లి కూడా అవుతుంది. భార్య చనిపోయినవాళ్లు, వయసుపైబడిన కొందరు ఈ వ్యభిచార బాధిత మహిళల్ని పెండ్లి చేసుకునేందుకు ముందుకు వస్తారు. నచ్చిందని పెండ్లి చేసుకుంటే అక్క ఊరుకోదు. ఇంతకాలం తనని పోషించింది. వ్యాపారం చేసుకునే సమయంలో వెళ్లిపోతుంది కాబట్టి లాభం లేని పెండ్లికి ఒప్పుకోదు. పెండ్లి చేసుకోవాలంటే అక్కకు నాలుగు లక్షల నుంచి పెద్ద మొత్తంలో చెల్లించుకోవాలి. అక్రమ రవాణాతో అందమైన బాల్యం పోగొట్టుకున్న ఎందరో ఇలాంటి పెండ్లిలతో కొత్త జీవితంలోకి అడుగు పెడతారు. ఈ అందమైన జీవితం ఎందరికో కల. ఆ కలలు కంటూనే వాళ్లు జీవిస్తూ ఉంటారు.

నాగవర్ధన్ రాయల
📷 విద్యాసాగర్

తెలిస్తే స్నేహాలకు ఆంక్షలే...



నా పేరు కవిత. మా నాయనమ్మ సెక్స్ వర్కర్. నా అయిదేళ్లప్పుడే నాన్న చనిపోయిండు. అమ్మ నన్ను వదిలేసి మరొకరితో వెళ్లిపోయింది. ఆ వ్యభిచార కూపానికి దూరంగా మంచి జీవితం ఉండాలని నన్ను చిన్నప్పటి నుంచి నాయనమ్మే శ్రద్ధగా పెంచింది. ఈ ప్రపంచం మమ్మల్ని చాలా అవమానకరంగా చూసింది. బడిలో చేరినప్పుడు మా టీచర్ 'నీవు కామాటిపురలో ఉంటావని చెప్పొద్దు' అన్నది. ఆమె ఎందుకు అట్లా అన్నదో ఆ వయసులో అర్థం చేసుకోలేకపోయాను. ఎదుగుతూ ఉంటే మా టీచర్ ఎంత మంచి మనసుతో ఆ మాట చెప్పిందో అర్థమైంది. మేం మొదట అబద్ధం చెప్పే స్నేహాలు చేస్తాం. నేను బాగా చదివేదాన్ని. అందరూ నాతో స్నేహం చేయడానికి ఇష్టపడేవాళ్లు. కొంత కాలం తర్వాత ఫ్రెండ్స్ ఇంటికి వచ్చారు. వాళ్లకు మా నాయనమ్మ సెక్స్ వర్కర్ అని తెలిసింది. ఈ విషయాన్ని మా ఫ్రెండ్స్ వాళ్ల పేరెంట్స్‌కు తెలియనివ్వరు. తెలిస్తే మా స్నేహాలకు ఆంక్షలు విధిస్తారు. అలా ఎదుగుతూ ఈ సమాజంలో వివక్షను భరిస్తూ ఎలా బతుకాలో కూడా నేర్చుకున్నాను. ఇప్పుడు బెంగళూరులో మేక్ ఏ డిఫరెంట్ అనే సంస్థలో ఉద్యోగం చేస్తున్నాను. అనాథ పిల్లలకు ఆశ్రయం ఇచ్చి, వారికి విద్య, వసతి కల్పిస్తుందీ సంస్థ. మా చుట్టూ ఉన్న సమాజం మారుతున్నది.

పోలీసులు.. ఫీజులేని విటులు..



నా పేరు అస్మిత. వ్యభిచారం చేసే స్త్రీలంతా సరదాగా రోడ్లపై కూర్చుని మాట్లాడుకుంటారు. గుంపులుగా ఉంటారు. పోలీసు వెహికిల్ వస్తుందంటే భయంతో పరుగులు తీస్తారు. పోలీసులంటే భయం తప్ప అభయం లేదక్కడ. పోలీసుల కంట పడితే ఇక తన పనయిపోయినట్లేనని వాళ్లందరికీ భయం. నచ్చిన దాన్ని పడుకోమంటారు. చేతకావట్లేదన్నా కనికరించరు. ఇల్లీగల్ బిజినెస్‌లో ఇరికిస్తానంటూ బెదిరిస్తారు. అయినా లొంగకుంటే గుంజుకు పోతారు. కానీ వదులరు. అందంగా ఉన్న ఆడవాళ్లకు ఈ పోలీసు వేధింపులు ఇంకా ఎక్కువ. రూపాయి ఇవ్వకుండా వాడుకుని, ఎదురు డబ్బులివ్వాలని బెదిరిస్తాడు. వారానికి వెయ్యి, రెండు వేలు ఇవ్వాలి. వేశ్య కంటే పోలీసులే ఎక్కువ సంపాదిస్తారు. ఏ నాయకుడికీ పట్టదు. ఎవరికీ ఓట్లుండవు. కాబట్టి ఏ నాయకుడూ వచ్చి వీళ్ల సమస్యల పరిష్కారాన్ని వాగ్దానం చేయడు.

దాల్చిన చెక్క.. తినండి ఎంచక్కా



బిర్యానీ రుచికోసమో, ఘుమఘుమల సువాసనకోసమో వాడొచ్చనుకొంటే మీరు పొరబడినట్టే. దీంట్లో ఆరోగ్యానికి మేలు చేసే లక్షణాలెన్నో ఉన్నాయి.

- అధిక బరువుతో బాధపడేవారు రాత్రి పడుకొనేందుకు అరగంట ముందు ఈ దాల్చిన చెక్క పొడి కలిపిన గ్రీన్ టీని తాగాలి.
- దాల్చిన చెక్క పొడిని తేనెతో కలిపి తీసుకోవడం వల్ల కూడా బరువును నియంత్రణలో పెట్టుకోవచ్చు.
- ఒక చెంచాడు తేనె, చిటికెడు దాల్చిన చెక్కపొడిని చాయ్‌లో కలుపుకొని తాగితే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ బయటకు వెళ్లిపోతుంది.
- దాల్చిన చెక్క వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరానికి రక్షణను ఇస్తుంది.
- గ్రీన్ టీ లేదా బ్లాక్ టీలో దాల్చిన చెక్కపొడిని కలుపుకొని తాగడం వల్ల మధుమేహం, హృద్రోగ సమస్యలు దూరమవుతాయి. రక్తంలోని చక్కెరస్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కణాల వృద్ధి జరుగడంతో పాటు ఒత్తిడి దూరమై విశ్రాంతి లభిస్తుంది.
- జలుబు, దగ్గు తగ్గాలంటే ఔషధ గుణాలున్న పసుపు, అల్లంకు దాల్చిన చెక్కను కలిపి తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియ వేగవంతం అవుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఇది రుమటాయిడ్ ఆర్థ్రైటిసా?

అడుగండి చెబుతా



నాకు 27 ఏండ్లు. ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాను. కొద్ది నెలలుగా చేతులు, కాళ్ల వేలి కీళ్లలో వాపు కనిపిస్తున్నది. కొన్నిసార్లు బిగుసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉదయం వేళలో బాధ చాలా తీవ్రంగా ఉంటున్నది. విపరీతమైన అలసటగా ఉంటున్నది. నోరు తరచుగా తడి ఆరిపోతున్నది. ఇవి రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ లక్షణాలేనా? ఇంత చిన్న వయసులో ఇది వస్తుందా? దీనికి చికిత్స ఏమిటి? దయచేసి వివరంగా తెలియజేయగలరు.

విజయ్, హైదరాబాద్

మీరు తెలియజేసిన లక్షణాలను బట్టి రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ మాదిరిగానే అనిపిస్తున్నది. సాధారణంగా 40–60 వయసులో ఈ వ్యాధి బయటపడుతుంది. కానీ కొంతమందికి చిన్న వయసులోనే వ్యాధి ప్రారంభం కావచ్చు. ఉదయం నిద్ర లేవగానే కీళ్లు బిగుసుకొని నొప్పిగా ఉంటాయి. కీళ్లలో వాపు ఉంటుంది. వీటిని ప్రధాన లక్షణాలుగా భావించినప్పటికీ నీరసంగా ఉండడం, ఆకలి మందగించడం, నోరు తడి ఆరిపోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ప్రారంభంలో కాలు, చేతుల్లో ఉండే చిన్న కీళ్లలో సమస్య కనిపిస్తుంది. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ ఆటో ఇమ్యూన్ డిసీజ్‌గా చెప్పుకోవచ్చు. శరీరంలో ఉండే నిరోధక వ్యవస్థ విపరీతంగా స్పందించడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఇలా నిరోధక వ్యవస్థ పనితీరులో తేడా వల్ల వచ్చే వ్యాధులను ఆటో ఇమ్యూన్ డిసీజెస్ అంటారు. వాటిలో ఒకటి రుమటాయిడ్ ఆర్థ్రైటిస్. శరీరంలోని యాంటీ బాడీస్ కీళ్లలోని పలుచని పొరలకు అతుక్కొని నిరంతరంగా కీళ్ల మీద దాడి చేస్తుంటాయి. ఫలితంగా కీళ్లలో వాపు వచ్చి, చాలా నొప్పిగా ఉంటాయి. ఇది కొంతవరకు వంశపారంపర్యంగా సంక్రమించేందుకు ఆస్కారం ఉంది. ముందుగా మీరు డాక్టర్‌కు చూపించుకొని అవసరమైన పరీక్షలు చేయించుకుంటే మీ వ్యాధి రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ అవునో కాదో నిర్ధారణ అవుతుంది. వీలైనంత త్వరగా చికిత్స ప్రారంభించడం అవసరం. అలా చేస్తే సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం ఉంటుంది. నాన్ స్టిరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్, డిసీజ్ మాడిఫైయింగ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్‌ను ఈ వ్యాధికి చికిత్సగా ఉపయోగిస్తారు. చాలా మందిలో ఈ మందులు మంచి ఫలితాలను ఇస్తాయి. వీలైనంత త్వరగా మీరు చికిత్స ప్రారంభించడం మంచిది.



డాక్టర్ రాజేంద్రప్రసాద్
సీనియర్ రుమటాలజిస్ట్
యశోద హాస్పిటల్స్
హైదరాబాద్

నమస్తే తెలంగాణ
నిధి
[హైదరాబాద్]
శనివారం 20 జనవరి 2018



ఫండ్లలో పొరపాటు వద్దు..

మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేటప్పుడు మదుపరులు కొన్ని చిన్న చిన్న పొరపాట్లు చేస్తుంటారు. ఇందులో పథకం గురించి పూర్తిగా తెలుసుకోకపోవడం ముఖ్యమైంది. ఒక పథకం ఎక్కడ మదుపు చేస్తుందనే విషయం ఆఫర్ డాక్యుమెంట్‌లో ఉంటుంది. ఉదాహరణకు, ఒక మదుపరి తాను ఈక్విటీ ఫండ్‌లో మదుపు చేయాలని అనుకుంటారు. ఈక్విటీ ఫండ్‌నే ఎంచుకుంటారు. కానీ, అది మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఫండా అనేది మాత్రం పరిశీలించరు. డెట్ ఫండ్లలోనూ లిక్విడ్, షార్ట్‌టర్మ్, లాంగ్ టర్మ్ వంటివి ఉంటాయి. మనం ఎంచుకునే ఫండ్ ఏ విభాగానికి చెందిందో ముందు నిర్ణయించుకున్నాకే సంబంధిత ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం మంచిది.

తక్కువ ఎన్‌ఏవీ ఉన్న ఫండ్లలో మదుపు చేయడం అనేది మంచిదనే అపోహ కూడా చాలామందిలో ఉంటుంది. ఒకే విభాగానికి చెందిన ఫండ్ ఎన్‌ఏవీ తక్కువ ఉందంటే.. దాని అర్థం.. అది కొత్తగా ప్రారంభమై ఉండొచ్చు. లేదా ఎక్కువ డివిడెండ్లు ఇచ్చిన పథకమైనా కావొచ్చు. మ్యూచువల్ ఫండ్లు మార్కెట్లోని వివిధ మార్గాల్లో మదుపు చేస్తాయి. అధిక ఎన్‌ఏవీ అయినా.. తక్కువ ఎన్‌ఏవీ ఉన్న ఫండ్ అయినా.. మీరు ప్రస్తుత మార్కెట్లో మదుపు చేస్తున్నారనేది గుర్తుంచుకోవాలి.

కొన్ని ఫండ్లలో నిర్ణీత వ్యవధి కంటే ముందే పెట్టుబడులను వెనక్కి తీసుకుంటే రుసుము విధిస్తారు. అందుకే, పథకాన్ని ఎంచుకునేటప్పుడు ఎంత కాలం తర్వాత అమ్మకపు రుసుము వర్తించదో తెలుసుకోవాలి.



బంగారు భవిష్యత్తు ఎలా?

చిన్నారుల విషయానికి వస్తే మనలో ఎవరైనా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు. అయితే, ఎవరి ఆర్థిక స్థోమతను బట్టి వారు తమ చిన్నారులను పెంచుతుంటారు. విద్యాబుద్ధులు నేర్పిస్తారు. ప్రధానంగా, ఉన్నత చదువుల కోసం పెరిగే ఖర్చులు, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎంతో విచారిస్తారు. ఇవన్నీ తల్లిదండ్రులు భౌతికంగా చిన్నారులతో ఉంటేనే సాధ్యమవుతుంది. అలా కాకుండా, ఏదైనా ప్రమాదంలో తల్లిదండ్రులు దుర్మరణం చెందితే పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. అలాంటప్పుడు ఎలాంటి ఆర్థిక లోటు రాకుండా ఉండేందుకై చిన్నారులకు సంబంధించి బీమా పథకాలను ఎంచుకునేవారి శాతం ఇటీవల పెరుగుతున్నది.

చిన్నారుల పథకం అంటే.. వారి భవిష్యత్తును పూర్తి స్థాయిలో తీర్చగలిగే పెట్టుబడి సాధనం అన్నమాట. ఈ తరహా పథకాలు మెచ్యూరిటీ తీరాక గంపగుత్తగా కొంత సొమ్ము చేతికి అందుతుంది. ఆ సొమ్ము సాయంతో చిన్నారుల భవిష్యత్తుకు ఎలాంటి లోటు రాకుండా చేస్తుంది. ఒకవేళ, పాలసీ తీసుకున్నాక తల్లిదండ్రులు దుర్మరణం చెందినా, చిన్నారుల చదువుకు ఎలాంటి ఆటంకం కాకుండా ఆదుకుంటుంది. ఇలాంటి పథకాల వల్ల ప్రయోజనం ఏమిటంటే.. బుడతల చదువుకు అవసరమయ్యే సొమ్మును విడతలవారీగా తీసుకునే వీలును కల్పిస్తుంది. ఒకవేళ, తల్లిదండ్రులు అవసరమనుకుంటే.. కొంత సొమ్మును పాక్షికంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. చిన్నారుల ఉన్నత విద్య, పెళ్లి, సొంతింటి కొనుగోలు.. ఇలా ప్రతి అవసరం కోసం సొమ్ము తీసుకోవచ్చు.

రకరకాల పథకాలు:

సంప్రదాయ చిన్నారుల పథకాలు రెండు రకాలు.. మనీ బ్యాక్, ఎండోమెంట్ ప్లాన్లు. మనీ బ్యాక్‌లో, మీ బాబుకు సర్వైవల్ బెనిఫిట్ కింద క్రమం తప్పకుండా సొమ్ము చేతికి అందుతుంది. ఉదాహరణకు, మీ బాబు లేదా పాపకు 12 ఏండ్లు నిండినా, 18 ఏండ్లకు వచ్చినా.. 22 ఏండ్లు దాటినా.. కొంత మొత్తంలో సొమ్ము చేతికి అందుతుంది. ఎండోమెంట్ ప్లాన్లు అయితే.. కొన్నాళ్ల తర్వాత ఒకే విడతగా సొమ్ము అందుకోవచ్చు. ఉదాహరణకు అమ్మాయి పెళ్లి లేదా ఉన్నత చదువుకయ్యే సొమ్ము ఒకేసారి తీసుకోవచ్చు. ఇలాంటి పాలసీలు ఖర్చులు, బీమా కవరేజీ, తక్కువ నష్టభయాన్ని లెక్కించే ప్రీమియం లెక్కిస్తారు.

మార్కెట్ ఆధారిత పథకం

యూనిట్ ఆధారిత (లింక్డ్) చిన్నారుల బీమా పథకాలు యూలిప్‌ల మాదిరిగా పని చేస్తాయి. మార్కెట్ రిటర్నులను బట్టి సొమ్ము చేతికి అందుతుంది. ఇందులో రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయ, బ్యాలెన్స్‌డ్ వంటివి మార్కెట్లో ఎక్కువగా ఉన్నాయి. పాలసీదారులు నష్టభయాన్ని అంచనా వేసి.. ఇలాంటి వాటిని ఎంచుకోవాల్సి ఉంటుంది. పొరపాటున, తండ్రి దుర్మరణం చెందితే, ఆయా సొమ్మును ఏకకాలంలో చిన్నారికి అందజేస్తారు. అందుకే, వీటి పట్ల చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. కాకపోతే, వీటి కోసం కాస్త ఖర్చు ఎక్కువ పెట్టాల్సి ఉంటుంది.

సంప్రదాయ చిన్నారుల ప్లాన్లతో పోల్చితే.. మార్కెట్‌తో సంబంధం ఉండదు. ఆశించిన దానికంటే ఎక్కువ సొమ్ము రాదు. యూలిప్ చిల్డ్రన్ ప్లాన్లు అయితే.. ఖర్చు మాదిరిగానే చేతికొచ్చే సొమ్ము అధికంగానే ఉంటుంది. తెలివైన తల్లిదండ్రులేం చేయాలంటే.. టెర్మ్ ప్లాన్ తీసుకోవడంతో బాటు ఇతర పెట్టుబడి సాధనాల్లో విడిగా మదుపు చేయాలి. ఒకవేళ, తండ్రి దుర్మరణం చెందినా టెర్మ్ పాలసీ అక్కరకొస్తుంది. తండ్రి జీవించి ఉంటే.. పెట్టుబడి సాధనంలో పెట్టడం వల్ల ఉన్నత చదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడదు.

ఆదాయ పన్ను రాయితీ.. ఇలా..





ఆదాయ పన్ను శ్లాబులు..

ఆదాయం	పన్ను ఎంత?
రూ.2.5 లక్షల్లోపు	-నిల్-
రూ.2.5- 5 లక్షలు	5%
రూ.5-10లక్షలు	20%
రూ.10 లక్షలు మించి	30%

జనవరి ఆరంభమైతే చాలు.. చాలామంది వేతనజీవుల్లో ఆదాయ పన్నుకు సంబంధించిన ఆందోళన మొదలవుతుంది. అప్పటివరకూ నింపాదిగా ఉన్న వారు.. ఒక్కసారిగా పన్ను రాయితీని అందించే పథకాల వైపు దృష్టి సారిస్తుంటారు. పన్ను భారం నుంచి తప్పించుకోవడానికి.. కనిపించే బీమా పాలసీలు తీసుకోవడమో.. ఈక్విటీ ఆదారిత పొదుపు పథకాల్లో మదుపు చేయడమో చేస్తుంటారు. మరికొందరు కొన్నేండ్ల నుంచి వేచి చూస్తూ.. చివరికి ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే సొంతిల్లు కొనుక్కుంటారు. అయితే, చివరి నిమిషంలో హడావిడి పడటం మానేసి.. కాస్త నిదానంగా ఆలోచించాలి. భారత ఆదాయ పన్ను చట్టం అందించే పలు పన్ను మినహాయింపులు, రాయితీల గురించి తెలుసుకోవాలి. మరి, 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ పన్నుకు సంబంధించిన కొన్ని కీలకమైన సెక్షన్లు, కొత్త ప్రతిపాదనలకు సంబంధించిన వివరాలను 'నమస్తే నిధి' ప్రత్యేకంగా అందిస్తున్నది.

వేతనజీవులైనా.. వృత్తి నిపుణులైనా.. ఆదాయ పన్ను ప్రణాళికను పక్కాగా రచించాలి. ఇందుకు వ్యాపారులూ మినహాయింపేం కాదు. ఏడాదికి రెండున్నర లక్షలు సంపాదించేవారికి ఎలాంటి పన్ను సమస్యలుండవు. ఎటొచ్చి ఆదాయం అంతకుమించితేనే అసలు సమస్య. ప్రధానంగా, రూ.5 నుంచి 10 లక్షలు ఆర్జించేవారు దాదాపు ఇరవై శాతం పన్ను చెల్లించక తప్పదు.నెలకు రూ.50,000 జీతమున్న వారి సంఖ్య తక్కువేం కాదు. కాబట్టి, ఈ విభాగంలోకి వచ్చేవారు పన్ను ప్రణాళికల గురించి ప్రత్యేక దృష్టి సారించాలి. ఇక, పది లక్షల కంటే అధిక ఆదాయం గల వారూ భారీ స్థాయిలోనే ప్రణాళికల్ని రచించక తప్పదు. ఇందుకోసం పలు ముఖ్యమైన విషయాల గురించి అవగాహన పెంచుకోవాలి. నివసించడానికి కొనుగోలు చేసే గృహాలపై ఏడాదికి రూ.2 లక్షల వడ్డీ దాకా పన్ను మినహాయింపు లభిస్తుంది. అద్దెల కోసం తీసుకునే గృహరుణాలపై సెక్షన్ 24 (బి) ప్రకారం, మొత్తం వడ్డీని మినహాయింపునిచ్చేవారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఈ నిబంధనను పూర్తిగా మార్చివేశారు. అద్దెల ద్వారా వచ్చే ఆదాయం నుంచి వడ్డీ మినహాయింపు పోను, వచ్చే నష్టం రూ.2 లక్షలు మించకూడదు. అంతవరకే పన్ను రాయితీ లభిస్తుంది. మరి, ఏయే సెక్షన్ల కింద ఏయే పొదుపు పథకాలపై రాయితీ లభిస్తుందంటే..

సెక్షన్ 80 (సి)

అధిక శాతం మంది వేతనజీవులకు సెక్షన్ 80 (సి) గురించి పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. వీటిలో ప్రధానమైనవి:

- పీపీఎఫ్ (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్)
- ఈపీఎఫ్ (ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్)
- ఐదేండ్ల బ్యాంకు/పోస్టాఫీసు ట్యాక్స్ సేవింగ్ డిపాజిట్లు
- ఎన్ఎస్‌సీ (నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్)
- యులిప్స్
- ఐదేండ్ల టెర్మ్ డిపాజిట్ స్కీమ్
- ఈఎల్ఎస్ఎస్ మ్యూచువల్ ఫండ్స్ (ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్స్)
- చిన్నారుల ట్యూషన్ ఫీజులు
- ఎస్‌సీఎస్ఎస్ (పోస్టాఫీసు సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్)
- గృహరుణంపై అసలు చెల్లింపు
- ఎన్‌పీఎస్ (నేషనల్ పెన్షన్ సిస్టమ్)
- లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం

సెక్షన్ 80 సీసీసీ

ఎల్ఐసీ లేదా ఇతర జీవిత బీమా సంస్థలకు సంబంధించిన యాన్యుటీ ప్లాన్‌లో పొదుపు చేస్తే పన్ను రాయితీ లభిస్తుంది.

సెక్షన్ 80సీసీడీ

ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన పింఛన్ పథకాల్లో పొదుపు చేసినా పన్ను రాయితీని అందుకోవచ్చు. వేతనజీవుల జీతంలో కనీసం పది శాతం సొమ్మును ఇందులో పొదుపు చేయడానికి 2015లో సెక్షన్ 80 సీసీడీ (1బి) అనుమతిచ్చారు. 2017-18 బడ్జెట్ ప్రకారం.. స్వయం ఉపాధి పొందేవారు తమ వార్షిక ఆదాయంలో ఇరవై శాతం దాకా పింఛన్ పథకాల్లో పొదుపు చేయవచ్చు. అటల్ పెన్షన్ యోజన పథకంలో పొదుపు చేసేవారికీ పన్ను రాయితీ ఉంటుంది.వేతనజీవులు పింఛన్ పథకాల్లో మదుపు చేస్తే

- సెక్షన్ 80 సీసీడీ (1బి) కింద రూ.50,000 అదనంగా పన్ను రాయితీ లభిస్తుంది.
- సెక్షన్ 80సి, 80 సీసీసీ, 80 సీసీడీ (1) కింద.. మొత్తం కలిపితేనే రూ.1.50 లక్షల దాకా పన్ను రాయితీని అందుకోవచ్చు. ఈ సెక్షన్లలో విడివిడిగా లక్షన్నర చొప్పున పన్ను రాయితీని అందుకోలేరని గుర్తుంచుకోవాలి.

సెక్షన్ 80-డి కింద తగ్గింపులు

ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై ఏడాదికి రూ.25,000 దాకా పన్ను మినహాయింపును అందుకోవచ్చు. పెద్దలు (సీనియర్ సిటిజన్లు) అయితే ఇది రూ.30,000గా నిర్ణయించారు. ఎనభై ఏండ్లు దాటిన వారికి దాదాపు ముప్పై వేలు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మినహాయింపు లభిస్తుంది. ఒక్క కుటుంబానికి ముందస్తు ఆరోగ్య పరీక్షలపై కనీసం రూ.5000 దాకా పన్ను రాయితీని అందుకోవచ్చు.

సెక్షన్ 80 డీడీ

ఒక కుటుంబంలో నలభై శాతం వైకల్యం ఉన్నవారు ఆరోగ్య చికిత్సల నిమిత్తం సుమారు రూ.75,000 క్లెయిమ్ చేసుకోవచ్చు. వైకల్యం అధికంగా ఉన్నట్లయితే రూ.1.25 లక్షలు రాయితీ లభిస్తుంది. అయితే, ఇందుకోసం ఫామ్ 10-ఐఏ సమర్పించాల్సి ఉంటుంది.

సెక్షన్ 80 యు

సెక్షన్ డీడీ మాదిరిగానే ఈ సెక్షన్ పని చేస్తుంది. పన్ను పరిధిలోకి వచ్చే మానసిక, శారీరక వికలాంగులకు మినహాయింపు ఉంటుంది.

- వార్షికంగా రూ.3.5 లక్షల్లోపు ఆదాయం గలవారికి రూ.2,500 దాకా పన్ను రిబేటు లభిస్తుంది. ఉదాహరణకు, రూ.2.5 నుంచి 3.5 లక్షల ఆదాయం గల వేతనజీవులు సుమారు 5 శాతం పన్ను పరిధిలోకి వస్తారు. అంటే, వీరు ఎంతలేదన్నా రూ.5,000 దాకా పన్ను కట్టాల్సి ఉంటుంది. ఇందులో నుంచి రూ.2,500 దాకా పన్ను రిబేటు లభిస్తుంది. అంటే, వీరు కట్టాల్సిన పన్ను కేవలం రూ.2,500 అన్నమాట.
- వార్షిక ఆదాయం రూ.50 లక్షల్లోపు ఉన్న వారు ఎలాంటి సర్‌ఛార్జీ కట్టాల్సిన అవసరం లేదు. అదే, ఏడాదికి రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల్ని ఆర్జించేవారు.. ఆదాయంలో 10 శాతం దాకా సర్‌ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయం రూ.కోటి దాటితే 15 శాతం చెల్లించాల్సి వస్తుంది. అదనంగా మరో మూడు శాతం 'ఎడ్యుకేషన్ సెస్' కూడా కట్టక తప్పదు.

సెక్షన్ 80 డీడీబీ

అరవై ఏండ్ల కంటే తక్కువ వయసు గల వ్యక్తి.. కొన్ని ప్రత్యేక చికిత్సల కోసం రూ.40,000 దాకా క్లెయిమ్ పొందవచ్చు. పెద్దలైతే రూ.60,000.. 80 ఏండ్లు పైబడినవారికి రూ.80,000 దాకా పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ క్రమంలో డాక్టర్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది లేదా ప్రభుత్వం, మరియు ప్రైవేటు ఆస్పత్రుల్లో పని చేసే నిపుణులైన డాక్టర్ల మందుల చీటి (ప్రిస్క్రిప్షన్) తప్పనిసరిగా పొందుపరచాలి. నలభై శాతం లేదా అంతకు మించిన న్యూరాలజీ సంబంధిత వ్యాధి, పార్కిన్సన్స్ వ్యాధి వంటివి ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు.

సెక్షన్ 80 ఈ

ఉన్నత చదువుల నిమిత్తం మనలో చాలామంది విద్యా రుణాలు తీసుకుంటున్నారు. దీనిపై చెల్లించే వడ్డీకి పన్నుకి పూర్తి స్థాయి మినహాయింపు లభిస్తుంది. అయితే, దీనిపై కనీస మొత్తం అంటూ ఏమీ లేకపోవడం స్వాగతించాల్సిన విషయం. గరిష్ఠంగా ఎనిమిదేండ్లు లేదా వడ్డీ పూర్తిగా చెల్లించే చివరి తేదీ.. ఈ రెండింటిలో ఏదీ ముందుంటే దానికి మినహాయింపు ఉంటుంది.

సెక్షన్ 80ఈఈ

2016-17లో చేసిన ప్రప్రథమ ప్రతిపాదన ఇది. ఇది 2018-19 దాకా కొనసాగుతుంది. మొదటిసారి గృహం కొనుగోలు చేసినవారు గృహరుణ వడ్డీ చెల్లింపులపై సుమారు రూ.50,000 దాకా పన్ను లాభం పొందవచ్చు. ఇంటి విలువ రూ.50 లక్షలు మించకుండా.. గృహరుణం రూ.35 లక్షలు దాటని ఇండ్లపై మాత్రమే ఈ రాయితీ లభిస్తుంది.

సెక్షన్ 80జి

కొన్ని స్వచ్ఛంద సంస్థలకు చేసే చెల్లింపులపై ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 80జి కింద పన్ను రాయితీని అందుకోవచ్చు. చెక్కు లేదా డ్రాఫ్ట్ లేదా నగదు ద్వారా జరిపే చెల్లింపులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఆహార, వస్తు, దుస్తులు, ఔషధాలు వంటి వాటికి తగ్గింపులు ఉండవని గుర్తుంచుకోండి. రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలకు సెక్షన్ 80 జీజీసీ కింద పన్ను మినహాయింపును అందుకోవచ్చు. నగదు చెల్లింపులను రూ.10,000 నుంచి రూ.2,000కు తగ్గించారు.

సెక్షన్ 80జీజీ

గరిష్ఠంగా ఈ సెక్షన్ కింద లభించే రాయితీ మొత్తం.. దాదాపు రూ.60,000 అని గుర్తుంచుకోండి. సొంతంగా ఇల్లు లేకుండా.. హెచ్ఆర్ఏ (హౌజ్ రెంట్ అలొవెన్స్) లేని వారు ఈ పన్ను మినహాయింపును అందుకోవచ్చు. నెలకు గరిష్ఠంగా రూ.5,000 దాకా రాయితీ లభిస్తుంది.

సెక్షన్ 80 టీటీఏ

బ్యాంకు, కో-ఆపరేటివ్ సొసైటీ, పోస్టాఫీసు పొదుపు ఖాతాలో డిపాజిట్లపై గరిష్ఠంగా రూ.10,000 దాకా పన్ను లాభాన్ని అందుకోవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే ఆదాయంపై ఎలాంటి మినహాయింపు ఉండదని గుర్తుంచుకోండి.

– శివకృష్ణ గంధం, ఛార్టెడ్ అకౌంటెంట్

ఆదాయ పన్నుపై మీకు ఎలాంటి సందేహాలున్నా, సమస్యలున్నా మాకు రాయండి. మా నిపుణులు మీకు సమాధానాలిస్తారు. మీరు ప్రశ్నలు పంపాల్సిన చిరునామా..

నమస్తే నిధి, నమస్తే తెలంగాణ,
తెలంగాణ పబ్లికేషన్స్ ప్రై. లిమిటెడ్,
రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34.
ఈమెయిల్: namasthenidhi@gmail.com

ఈ తప్పులు చేయొద్దు!

ఎంత సంపాదిస్తున్నామనే దాని కంటే ఖర్చు ఎలా చేస్తున్నామనేదే కీలకం. దీనిని బట్టే మనం ఎంత ఆదా చేయగలం అనేది ఆధారపడి ఉంటుంది. చేతిలోకి డబ్బు రాగానే ఎడాపెడా ఖర్చు చేస్తూ, చివరకు బాధ పడుతుంటాం. పండుగలు, పార్టీలు, పర్యటనలు ఇలా కారణం ఏదైనా.. బైక్, కారు, ఇల్లు అవసరం మరేదైనా.. ఆలోచించకుండా ముందడుగు వేస్తే ఆర్థిక కష్టాలు తప్పవు. అందుకే ముందు నుంచి సంపాదన, ఖర్చులను సమన్వయం చేయాలి. ఆర్థిక క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి. చాలా మంది వారి ఆర్థిక పరిస్థితికి విఘాతం కలిగించే తప్పులు కొన్ని చేస్తుంటారు. వాటిని గుర్తించి, సరిదిద్దుకుంటేనే భవిష్యత్తులో ఆర్థిక కష్టాలు దరిచేరవు. మరి ఆ విషయాలేమిటో చూద్దామా..



1 విపరీతమైన ఖర్చులు చేయడం అస్సలు మంచిది కాదు. ఇతరులను ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో స్థోమతను మించి డబ్బు ఖర్చు చేయడం అనేది ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని గుర్తుంచుకోవాలి.

2 లేని పోని కోరికలను అదుపులో పెట్టుకోవాలి. ఖర్చు విషయంలో ఇతరులతో పోటీపడకపోవడం మంచిది.

3 సంపాదనలో ఖర్చు తర్వాత మిగిలిన దాన్ని పొదుపు చేయాలనుకోవడం చెడ్డ అలవాటు. సంపాదన నుంచి ముందుగా పొదుపు కోసం నిర్ణీత డబ్బు పక్కనపెట్టుకున్నాకే ఇంటి బడ్జెట్, ఇతర ఖర్చుల కోసం కేటాయించుకోవాలి.

4 పొదుపుతో పాటు పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. మన భవిష్యత్తుకు భద్రతనిస్తుంది. పదవీ విరమణ అనంతరం అండగా నిలుస్తుంది.

5 పెద్దమొత్తంలో ఒకే దానిలో పెట్టుబడి పెట్టడం మంచిది కాదు. ఒకవేళ మార్కెట్ పరిస్థితులు బాగోలేక నష్ట పోతే అది పెద్ద నష్టాన్ని మిగుల్చుతుంది. విభిన్న రంగాల్లో పెట్టుబడి పెట్టడం వల్ల నష్ట భయం అంతగా ఉండదు.

6 కుటుంబానికి బీమా తప్పనిసరి. దీని వల్ల అనుకోకుండా వచ్చే ఆరోగ్య సమస్యలు, తద్వార కలిగే ఆర్థిక భారం నుంచి తప్పించుకోవచ్చు. కాని చాలా మంది ప్రీమియం చెల్లించడం వృథా అనే అపోహలో చివరకు భారీ మూల్యాన్ని చెల్లిస్తారు.

7 అప్పు తీర్చకుండా ఉంటే అది కుప్పగా మారుతుంది. దీన్ని నివారించేందుకు అనవసర ఖర్చులను తగ్గించుకోవాలి. భరించలేని ఖర్చుల నుంచి వెంటనే తప్పుకోవాలి. వీలైనంత త్వరగా సాధ్యమైనన్ని వాయిదాల్లో అప్పులు చెల్లించి పొదుపు చేసే దిశగా ముందుకు వెళ్లాలి.

8 జీతం పెరిగాకనో లేక మరింత రాబడి వచ్చాకనో.. పొదుపు ప్రారంభించాలనుకోవటం పొరపాటు. మీకు వచ్చే సంపాదన ఎంతైనా కానీ.. అందులో పొదుపు కోసం పక్కన పెట్టాలి. పొదుపును ఆలస్యం చేస్తున్న ప్రతిసారి మీరు ఆర్థికంగా స్థిరపడాలనే కోరికను వాయిదా వేస్తున్నట్లే.

9 భాగస్వామితో ఆర్థిక వ్యవహారాలు చర్చించకపోవటం వల్ల నష్టాలు కలుగుతాయి. ఎంత సంపాదించినా, ఎంత పొదుపు చేస్తున్నా మనే దానిపై ఇద్దరికి అవగాహన ఉండాలి. కలిసి చర్చించుకోవాలి. భాగస్వామిని ఈ అంశంలో కలుపుకువెళ్లాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరు.

బీమా సంస్థ ఎంపిక ఇలా..



నచ్చిన ఆస్తులను రక్షించుకోవటం అనేది ఎప్పుడు మన చేతిలో ఉండేది కాదు. అనుకోని ఉపద్రవాలు కలిగినపుడు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. దీని నుంచి ఉపశమనం పొందేందుకు బీమా తప్పనిసరి. పలు సంస్థలు ఆస్తులకు బీమా చేస్తుండటం తెలిసిన విషయమే. అయితే బీమా సంస్థల ఎంపికలో కాస్త జాగ్రత్త వహించాలి. పాలసీదారులు, బీమా సంస్థలతో ఒప్పందం కుదుర్చుకునే ముందు పూర్తి స్థాయిలో ఆ పాలసీ గురించి తెలుసుకోవాలి. కేవలం రాబడి గురించి మాత్రమే ఆలోచించకుండా, బీమా సంస్థ గురించి ఆరా తీయాలి. గ్రీవెన్స్ రేషియో, కవరేజ్ స్థాయి, బీమా అందించే సంస్థ ఆర్థిక బలం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. వివాదాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారా లేదా అనే దాని గురించి తెలుసుకోవాలి. ఒకవేళ సమస్యలకు సకాలంలో పరిష్కారం లభించడం లేదని తెలిస్తే ఆ సంస్థ జోలికి వెళ్లకూడదు. ఆన్‌లైన్, టెలికాలింగ్, ఇతర మార్గాల ద్వారా సంస్థలను సులువుగా సంప్రదించే సౌకర్యం ఉండాలి. దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో కార్యాలయాలు ఉన్న సంస్థల వల్ల విస్తృత స్థాయిలో సేవలు పొందే వీలు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న బడా బీమా సంస్థలు ఇలాంటి విషయాల్లో దాదాపుగా సానుకూలంగా స్పందించి పాలసీదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నాయి. బీమా కంపెనీలు ఆ సంస్థకున్న ఆస్తులను బట్టి వినియోగదారుల క్లెయిమ్స్ చెల్లింపులు జరుగుతాయి. ఆర్థికంగా బలంగా ఉన్న కంపెనీలను బీమా పాలసీ చేసేందుకు ఎంపిక చేసుకోవాలి. ఇలా బీమా ఎంపికలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆస్తులకు భద్రత కల్పించుకోవచ్చు.

నమస్తే తెలంగాణ
సంపద
[హైదరాబాద్]
శనివారం 20 జనవరి 2018



రూ. 2.3 లక్షల వడ్డీ రాయితీ..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద గృహ కొనుగోలు దారులకు అందించే వడ్డీ సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం పెంచింది. సవరించిన మార్గదర్శకాల ప్రకారం, రూ. 2.3 లక్షల చొప్పున కొనుగోలు దారులు రాయితీ రూపంలో పొందవచ్చు. దీంతో కొత్తగా వేలాది మంది గృహ కొనుగోలుదారులు లబ్ధి పొందనున్నారు. గ్రామీణ ప్రాంతాలు, పారిశ్రామిక బెల్టు, ప్రత్యేక ఆర్థిక మండళ్ల పరిధిలోనూ అభివృద్ధికి ఇది దోహదపడనుంది. గతంలోనే ఈ పరిధిని విస్తరించాలని కేంద్రం ఆలోచించినప్పటికీ.. రాయితీని తాజాగా పెంచింది. గృహ రుణల కోసం దరఖాస్తు చేసుకుంటే కొన్ని బ్యాంకులు కారణం లేకుండా తిరస్కరిస్తున్నాయని, రుణాలు అందించేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని పలువురు కొనుగోలు దారులు ఫిర్యాదు చేస్తున్నారు. దాదాపు 100 పట్టణాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని కేంద్రం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్రం రాయితీని రూ. 2.3 లక్షలకు పెంచి ఇండ్లను కొనేవారిని ఆకట్టుకున్నది. పట్టణ ప్రణాళిక, నిబంధనలకు అనుగుణంగా ఉండే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ, స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఏదైనా ఇతర అథారిటీలు.. తాజా నిబంధనల ప్రకారం పీఎంఏవై పథకంలోకి వస్తాయని తాజా మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ఈ పథకం కింత ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామీణ లేదా పట్టణ ప్రాంతంలో గృహాల ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించింది. పీఎంఏవై కింద ప్రయోజనం పొందుతున్న వారికి ఇక మీదట ఇంటికి సంబంధించిన విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందకుండా ఉండదనే అంశాన్ని సవరణ ద్వారా చేర్చింది.



బుద్వేల్.. నయా హల్‌చల్!

బుద్వేల్.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో ప్రతిఒక్కర్ని విశేషంగా ఆకర్షిస్తున్న ప్రాంతం. ఇక్కడ ఐటీ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారనే ప్రకటన ఒక్కసారిగా సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. అప్పటివరకూ ఎవరూ పెద్దగా దృష్టి సారించని ఈ ప్రాంతం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సుమారు ముప్పయ్ సంస్థలు తమ కార్యాలయాల్ని ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉండటం.. రానున్న రోజుల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుండటంతో.. దేశ, విదేశీ నిర్మాణ సంస్థలు ఈ ప్రాంతం వైపు దృష్టి సారించాయి. ఇప్పటికే, ఇక్కడి స్థలాల లభ్యత మీద ఆరా తీస్తున్నాయని తెలిసింది. మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ల తర్వాత.. అదే స్థాయిలో అభివృద్ధి చెందడానికి అవకాశముందని నిర్మాణ నిపుణులు సైతం అంగీకరిస్తున్నారు.

విమానాశ్రయం నుంచి సులువుగా..

శంషాబాద్ విమానాశ్రయం బుద్వేల్‌కి చేరువగా ఉండటం వల్ల.. దేశ, విదేశీ సంస్థలకు చెందిన ప్రతినిధులు సులువుగా రాకపోకలను సాగించడానికి వీలుంటుంది. మాదాపూర్, గచ్చిబౌలి ఐటీ క్లస్టర్లను తామే అభివృద్ధి చేశామని గత ప్రభుత్వాలు గొప్పలకు పోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, బుద్వేల్‌లో ఐటీ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలుస్తున్నది. బుద్వేల్‌లో ఐటీ పార్కు ఏర్పాటు చేస్తుండటం వల్ల రాత్రికి రాత్రే స్థలాల ధరలు పెరగవని.. కాబట్టి మధ్యవర్తుల మాటలు విని కొనుగోలుదారులు మోసపోకూడదని నిర్మాణ సంఘాలు అంటున్నారు. మాదాపూర్‌లో సైబర్ టవర్స్ ఏర్పాటైన ఐదేండ్ల తర్వాత కానీ అక్కడి ప్రాంతంలో భూముల ధరలు పెరగలేదనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కాకాపోతే, దీర్ఘకాలాన్ని దృష్టిలో పెట్టుకునే వారు మాత్రమే.. ఇక్కడి చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేయవచ్చని నిర్మాణ విశ్లేషకులు సూచిస్తున్నారు. బుద్వేల్‌లోనే రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఏర్పాటు కానున్నదని సమాచారం. ఇక్కడి చుట్టుపక్కల ప్రాంతాల్లో హెచ్ఎండీఏ, పర్యాటక శాఖకు దాదాపు నూట యాభైకి పైగా ఎకరాల్లో స్థలం ఉన్నది. ధరలను ఒక్కసారిగా రెట్టింపు చేసి విక్రయించేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు అంటున్నారు.

అప్రమత్తంగా ఉండాలి!

ఐటీ క్లస్టర్లు మాదాపూర్, గచ్చిబౌలిలో ఉండటంతో అక్కడి చుట్టుపక్కల ప్రాంతాలు గత పదేండ్లలో గణనీయంగా అభివృద్ధి చెందాయి. ఒకవైపు తెల్లాపూర్, కొల్లూరు మరోవైపు బీరంగూడ, ఇంకోవైపు బాచుపల్లి, మల్లంపేట్ వరకూ నిర్మాణ రంగం విస్తరించింది. బుద్వేల్ ఐటీ క్లస్టర్ వల్ల రానున్న రోజుల్లో అభివృద్ధి శంషాబాద్ నుంచి శంకర్‌పల్లి మార్గంలో గిరాకీ పెరిగే అవకాశమున్నదని తెలిసింది. ఇప్పటివరకూ అభివృద్ధికి నోచుకోని కొత్త ప్రాంతాల్లో ఫ్లాట్ల నిర్మాణం పెరగడానికి ఆస్కారమున్నదని క్రెడాయ్ తెలంగాణ కోశాధికారి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అయితే, కొన్ని ప్రాంతాల్లో స్థలాల యాజమాన్యపు హక్కుల్లో సమస్యలున్నాయని.. అట్టి స్థలాలను కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ఒక్కసారిగా పెరుగుదల!



బుద్వేల్‌లో ఐటీ పార్కు రావడం వల్ల ఇక్కడి చుట్టుపక్కల మార్కెట్‌కు ఎక్కడ్లేని బూమ్ లభించింది. కొందరు స్థలయజమానులు స్థలాల ధరలను ఒక్కసారిగా పెంచేశారు. పలువురు బిల్డర్లు సైతం.. ఫ్లాట్ల ధరలను చదరపు అడుక్కీ రూ.500 దాకా పెంచారు. క్లియర్ టైటిల్ గల స్థలాల లభ్యత కాస్త తక్కువగా ఉన్నందు వల్ల.. కొనుగోలుదారులు కాస్త జాగ్రత్తగా ప్లాట్లను ఎంపిక చేసుకుంటే మంచిది. బుద్వేల్ ఐటీ పార్కు చేరువలో ప్రారంభించిన ఓయాసిస్ ప్రాజెక్టులో చదరపు అడుక్కీ రూ.4000 చొప్పున ఫ్లాట్లను విక్రయిస్తున్నాం. రానున్న రోజుల్లో రేట్లు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి.. తెలివైన కొనుగోలు దారులు ఇప్పుడే ఫ్లాట్లను ఎంచుకుంటున్నారు.

– పాండురంగారెడ్డి,
మేనేజింగ్ పార్టనర్, వైష్ణవీ ఇన్‌ఫ్రాకాన్

రాయితీలా? మొండి చెయ్యా?

ఫిబ్రవరి 1.. దేశవ్యాప్త ప్రజలెంతో ఉత్కంఠంగా ఎదురు చూస్తున్న రోజు. పెద్దనోట్ల రద్దుతో కుదేలైన భారత ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టడానికి ఆర్థిక మంత్రి.. 2018 బడ్జెట్లో ఏయే నిర్ణయాల్ని ప్రకటిస్తారు? ఏయే రంగాలకు అధిక తాయిలాలిస్తారు? మరి, ఈసారి రియల్ రంగం పరిస్థితి ఏమిటి? నిర్మాణ రంగానికి మొండిచెయ్యి చూపిస్తారా? లేక అధిక రాయితీలను అందజేస్తారా? ఇంతకీ, నిర్మాణ రంగం కోరుతున్నదేమిటి? అరుణ్‌జైట్లీ బడ్జెట్ నుంచి ఇండ్ల కొనుగోలుదారులు ఆశిస్తున్నదేమిటి?



గతేడాది చౌక గృహాలకు మౌలిక సదుపాయాల హోదాను మంజూరు చేశారు. కాకపోతే, ఇతర విభాగాలను పూర్తిగా విస్మరించారు. అయినా, దేశవ్యాప్తంగా చౌక గృహాలను కట్టిన డెవలపర్లను వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. మరి, ఈ రంగం పూర్తి స్థాయిగా అభివృద్ధి చెందాలంటే.. మొత్తం నిర్మాణ రంగానికి పరిశ్రమ హోదాను మంజూరు చేయాలి. ఒక్కో రాష్ట్రం క్రమక్రమంగా 'రెరా'ను అమలు చేస్తున్నాయి. 'రెరా' నమోదు లేకపోతే బ్యాంకులూ రుణాల్ని మంజూరు చేయట్లేదు. దీంతో, తప్పనిసరిగా 'రెరా'ను రాష్ట్రాలు అమలు చేసే పరిస్థితి ఏర్పడింది. అయితే, నిర్మాణ రంగం పూర్తిగా అభివృద్ధి చెందితే, దీనిపై ఆధారపడ్డ అనేక పరిశ్రమల్లో వెలుగుజిలుగులు ప్రసరిస్తాయి. 2018 వార్షిక బడ్జెట్‌లో తగు నిర్ణయం తీసుకోవాలని నిర్మాణ రంగం కోరుతున్నది.

రుణాలపై తక్కువ వడ్డీ

రూ.12 లక్షల్లోపు గృహ రుణాలపై వడ్డీ రేటును తగ్గించడం వల్ల కొంత సానుకూల దృక్పథం నెలకొంది. ఇది సరైన దిశను నిర్దేశించడం వల్ల ఈ మొత్తాన్ని వచ్చే బడ్జెట్‌లో పెంచాల్సిన అవసరముంది. సాధారణ గృహరుణాలపై వడ్డీ రేట్లను కనీసం 200 బేసిస్ పాయింట్లను తగ్గించాలి. అప్పుడే, దేశవ్యాప్తంగా ఇండ్లను కొనడానికి అధిక శాతం మంది ముందుకొస్తారు. ఈ 200 బేసిస్ పాయింట్లు తగ్గించినా.. ఇతర అభివృద్ధి దేశాలతో పోల్చితే మన వద్ద వడ్డీరేట్లు ఇంకా తక్కువే ఉండటం గమనార్హం.

> రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులకు ఆదరణ పెరగాలంటే.. రీటుకు సంబంధించిన కాల పరిమితిని మూడేండ్ల నుంచి మరింత తక్కువకు తీసుకురావాలి. అప్పుడే, వీటిలో పెట్టుబడి పెట్టేందుకు దేశ, విదేశీ రీట్ ఇన్వెస్టర్లు ముందుకు వస్తారు.

స్థలం చౌకగా..

ఏదైనా ఒక ప్రాంతంలో చౌక గృహాల ప్రాజెక్టును నిర్మించాలంటే.. భూసేకరణ అత్యంత కీలకం. మరి, అట్టి భూములను డెవలపర్లు ముందస్తుగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. కాకపోతే, డెవలపర్లకు గిట్టుబాటయ్యే ఆదాయం తక్కువే. ప్రస్తుత పరిస్థితుల్లో భూములపై పెట్టుబడి పెట్టడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో, నగరాల్లోని నిరుపేదల సొంతింటి కల తీరాలంటే.. చౌక గృహాలకు అవసరమయ్యే భూములను చౌక ధరకే డెవలపర్లకు అందజేయాలి.

ఏకగవాక్ష విధానం

తెలంగాణ వంటి రాష్ట్రాలను మినహాయిస్తే.. దేశవ్యాప్తంగా ఒక ప్రాజెక్టుకు అనుమతి రావడానికి దాదాపు ఆరు నుంచి తొమ్మిదేండ్లు పడుతోంది. దీంతో, ప్రాజెక్టులు ఎక్కడ్లేని ఆలస్యమవుతున్నాయి. ఫలితంగా, రియల్ సంస్థలకు భారం పెరుగుతోంది. ఒక్కొక్క నెల ఆలస్యమయ్యే కొద్దీ డెవలపర్ల ఖర్చులు తడిసిమోపెడు అవుతున్నాయి. కాబట్టి, ఇక నుంచి అయినా.. కొత్త ప్రాజెక్టులకు అనుమతిని మంజూరు చేయడానికి దేశ వ్యాప్తంగా ఏకగవాక్ష విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి. నిర్మాణ రంగం గత దశాబ్దం నుంచి కోరుతోందిదే! అయినా, గత పాలకులు, ప్రస్తుత ప్రభుత్వం దీనిపై పెద్దగా స్పందించడం లేదు. కనీసం, ఇప్పుడైనా దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటారని నిర్మాణ రంగం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

జీఎస్టీని ఐదు శాతం..


కొనుగోలుదారులకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందజేసిన తర్వాత.. పన్నెండు శాతం జీఎస్టీ ఉండటం వల్ల.. కొనుగోలదారులపై అధిక భారం పడుతుంది. ఈ భారాన్ని తప్పించుకోవాలంటే.. తక్షణమే జీఎస్టీని 12 శాతం నుంచి ఐదు శాతానికి తీసుకురావాలని భారత నిర్మాణ రంగం ముక్తకంఠంతో కోరుతోంది. జీఎస్టీ భారం తగ్గితేనే.. దేశ వ్యాప్తంగా సొంతిండ్లను కొనుగోలు చేయడానికి ప్రజలు ముందుకొస్తారు. కాబట్టి, మార్కెట్ వృద్ధిని కోరుకునేవారు తప్పకుండా జీఎస్టీని ఐదు శాతానికి తీసుకురావాల్సిందే.

వామ్మో స్టాంప్‌డ్యూటీ..

జీఎస్టీ పన్నెండు శాతం కట్టిన తర్వాత.. స్టాంప్ డ్యూటీ దాదాపు ఆరు శాతం చెల్లించాల్సి వస్తోంది. అంటే, ఓ రూ.50 లక్షల ఫ్లాటుపై సుమారు రూ.9 లక్షల దాకా అధిక భారం కొనుగోలుదారుల మీద పడుతోంది. దీంతో, చాలామంది ఫ్లాట్లను కొనడానికి ముందుకు రావడం లేదు. మరి, ఈ భారం నుంచి తప్పించుకోవాలంటే.. తక్షణమే స్టాంప్‌డ్యూటీని దేశవ్యాప్తంగా తగ్గించాలి. భూమి అనేది రాష్ట్రాల పరిధిలోకి వచ్చే అంశమైనప్పటికీ, దీనిపై తప్పనిసరిగా ఒకే రేటును నిర్ణయించాలి. అప్పుడే, రియల్ రంగంలో అమ్మకాల కళ సాక్షాత్కరిస్తుందని నిర్మాణ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

... కింగ్ జాన్సన్ కొయ్యడ

పరుగులు పెట్టాలంటే..



ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీములో భాగంగా కొనుగోలు చేసే అన్ని రకాల ఇండ్లకు జీఎస్టీ నుంచి పూర్తి స్థాయిలో మినహాయింపును బడ్జెట్‌లో ఇవ్వాలని ఆర్థిక మంత్రికి విన్నవించాం. జీఎస్టీని పన్నెండు నుంచి ఎనిమిది శాతానికి తీసుకురావాలి. గతేడాది అందుబాటు గృహాలకు మౌలిక సదుపాయాల హోదాను మంజూరు చేసినట్లే.. ఈసారి మొత్తం రియల్ రంగానికి మౌలిక హోదాను అందజేయాలి. ఈ మూడు నిర్ణయాలు తీసుకుంటేనే మార్కెట్ పరుగులు పెట్టడానికి ఆస్కారం ఉంటుంది.

– గుమ్మి రాంరెడ్డి,
అధ్యక్షుడు, క్రెడాయ్ తెలంగాణ

హరితానికి ప్రాధాన్యత



దేశవ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. భారత ప్రభుత్వం హరిత భవనాలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణ భవనాలతో పోల్చితే వీటి నిర్మాణానికి కాస్త ఖర్చు ఎక్కువ అవుతుంది. అందుకే, హరిత భవనాలను నిర్మించడానికి సింహభాగం నిర్మాణ సంస్థలు వెనకంజ వేస్తున్నాయి. భారత్‌ను పర్యావరణ అనుకూలంగా తీర్చిదిద్దాలంటే వీటికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందజేయాలి. హరిత సూత్రాలకు అనుగుణంగా నిర్మాణాల్ని చేపట్టే సంస్థలకు ప్రత్యేక పన్ను మినహాయింపుల్ని ప్రకటించాలి.

– డాక్టర్ సునీతా ప్రసాద్,
ఎండీ, వాసుదేవ రియల్టర్స్



కొనుగోలుదారులు కోరుతున్నదిదే!

2022 నాటికల్లా దేశంలోని నగరాల్లోని నిరుపేదల సొంతింటి కలను తీర్చాలన్నది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నది. ఈ క్రమంలో అందుబాటు గృహాలకు మౌలిక సదుపాయాల హోదాను మంజూరు చేసింది. చౌక గృహాలను కొనేవారికి పన్ను రాయితీని అందజేస్తుంది. ఇండ్ల కొనుగోలుదారులను మోసపూరిత డెవలపర్ల నుంచి రక్షించడానికి 'రెరా'ను అమల్లోకి తెచ్చింది. 2018లో నిర్మాణ రంగంలో అమ్మకాల కళ పెరగాలంటే.. పన్ను కీలక నిర్ణయాలను తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొనుగోలుదారులు అభిప్రాయపడుతున్నారు.

- నిర్మాణసమయంలో కొనుగోలు చేసే ఫ్లాట్లను తీసుకుంటే వడ్డీ రాయితీని పెంచాలి. ఇప్పటివరకూ కేవలం రూ.2 లక్షల వరకే ఈ రాయితీ లభిస్తుంది. ఈ పరిమితిని పెంచితేనే ఇండ్లను కొనడానికి అధిక శాతం మంది ముందుకొస్తారు. కాబట్టి, దీనిపై ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకోవాలి.
- మొదటిసారి సొంతిల్లు కొనుగోలు చేసేవారిని ప్రోత్సహించడానికి ప్రత్యేక నిర్ణయం తీసుకోవాలి. ప్రస్తుతం మొదటి శ్రేణీ పట్టణాల్లో ప్రప్రథమంగా ఇల్లు కొనేవారికి.. దాదాపు రూ.50 వేల దాకా పన్ను మినహాయింపును అందజేస్తున్నారు. ఈ పరిమితిని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

45 రోజుల్లో 'రెరా' పోర్టల్

రాష్ట్రంలో 'రెరా' అథారిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ నిర్మాణ సంఘాలన్నీ ఆనందంగా ఉన్నాయి. ఇటీవల గోవా రెరా పోర్టల్‌ను.. 45 రోజుల్లోనే రూపొందించింది. దీంతో, మన వద్ద కూడా అతివేగంగా రెరా పోర్టల్ రూపొందించే అవకాశముందని తెలుస్తోంది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల కునారిల్లిన నిర్మాణ రంగం.. 'రెరా' ఏర్పాటుతో రాష్ట్రంలో స్థిరమైన ప్రగతి దిశగా దూసుకెళుతుందని నిర్మాణ నిపుణులు అంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మాణ సంస్థలు ఇక నుంచి పూర్తి స్థాయి పారదర్శకంగా వ్యవహరించాల్సి ఉంటుందని వివరించారు. లేకపోతే, ఈ రంగంలో నిలదొక్కుకోలేరని తెలిపారు. ఇక నుంచి నిర్మాణ సంస్థలు ప్రాజెక్టు ప్రణాళిక, నిపుణుల ఎంపిక వంటి వాటిమీద అధిక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇప్పటివరకూ ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి వెనకడుగు వేసిన కొనుగోలుదారులు ఇక నుంచి వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశముందని అంటున్నారు. ఫలితంగా, అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయని చెబుతున్నారు. సో, ఇక నుంచి మన రియల్ రంగంలో సందడే సందడన్నమాట.



రుసుము ఎలా పెంచాలి?

అపార్టుమెంట్ నిర్వహణలో లోపం రాకుండా ఉండాలంటే.. ప్రతిఒక్కరూ నిర్వహణ రుసుములను గడువులోపు చెల్లించాల్సి ఉంటుంది. కమిటీ సభ్యులు దేనికెంత ఖర్చవుతుందో పక్కాగా లెక్కలేసుకుని.. నెలసరి నిర్వహణ రుసుమును నిర్ణయించాలి. తీవ్ర కసరత్తులు జరిపాకే ఒక నిర్ణయానికి రావాలి. నివాసితులను పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయాన్ని క్షుణ్నంగా వివరించాలి. సభ్యులంతా కూర్చొని రాగద్వేషాలకు తావివ్వకుండా.. అపార్టుమెంట్ పటిష్ఠతను దృష్టిలో పెట్టుకుని తుది నిర్ణయానికి రావాలి. అంతేతప్ప, రుసుము పెంచితే కట్టమని భీష్మప్రతిజ్ఞ చేయకూడదు. కమిటీ సభ్యులు చెప్పే విషయాల్ని నివాసితులంతా అర్థం చేసుకుని.. క్షుణ్నంగా ఆలోచించి తుది నిర్ణయం తీసుకోవాలి. అంతేతప్ప, కట్టనంటూ వితండవాదం చేస్తే నష్టపోయేది అందులో ఇండ్లను కొనుక్కున్నవారే అనే విషయాన్ని మర్చిపోవద్దు.

అపార్టుమెంట్లలో.. ఆధునిక నీటి శుద్ధి ప్లాంట్లు!



మనలో ప్రతిఒక్కరూ స్వచ్ఛమైన నీటిని తాగాలని ఆశిసారు. ఇందుకోసం ప్రత్యేకంగా నీరు శుభ్రం చేసే పరికరాలను బిగించుకుంటారు. కొన్ని అపార్టుమెంట్లలో అయితే ఏకంగా వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లనే ఏర్పాటు చేసుకుంటారు. అయితే, వాటి వల్ల నీరు శుద్ధి అవుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. కాకపోతే, నీరును శుభ్రపరిచే ప్రక్రియ వల్ల.. అధిక సందర్భాల్లో నీటిలోని సహజసిద్ధమైన లక్షణాలను కోల్పోవాల్సి వస్తుంది. అలా కాకుండా, నీటి సహజ లక్షణాలు కోల్పోకుండా.. మంచినీటిని శుద్ధి చేసే పరిజ్ఞానమే అందుబాటులోకి రాలేదా? ఈ క్రమంలో తమ ఆధునిక నీటి శుద్ధి కేంద్రాలు అక్కరకొస్తాయని స్వీడన్‌కు చెందిన జోసాబ్ సంస్థ చెబుతున్నది.

అభివృద్ధి చెందిన దేశాల్లో ఆధునిక పరిజ్ఞానం ద్వారా మంచినీటిని శుద్ధి చేస్తుంటారు. చెరువులు, నదులు.. ఇలా ఏ నీరు అయినప్పటికీ.. అందులోని సహజమైన ఖనిజాలను కోల్పోకుండా జాగ్రత్తపడతారు. ఈ కోవలోకే తమ ఆధునిక మంచినీటి శుద్ధి కేంద్రాలు వస్తాయని జోసాబ్ అంటున్నది. 'జియోలైట్' అనే సహజసిద్ధమైన ఖనిజం ద్వారా మంచినీటిని శుద్ధి చేస్తామని వివరిస్తున్నది. హంగేరీలో దొరికే ఈ ఖనిజాన్ని వినియోగించడం ద్వారా నీటిలోని సహజ లక్షణాలు కోల్పోకుండా శుద్ధి చేస్తుందని చెబుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో మంచి నీటిని అందజేస్తున్నామని సంస్థ వెల్లడించింది.

ఏర్పాటు ఎలా?

ప్రతి అపార్టుమెంట్‌లో ఈ మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. గంటకు సుమారు వెయ్యి లీటర్లను శుద్ధి చేసే ట్రీట్‌మెంట్ ప్లాంటును జోసాబ్ అందజేస్తున్నది. పెద్ద అపార్టుమెంట్లు అయితే గంటకు ఐదు వేల లీటర్లనూ శుద్ధి చేస్తుంది. ఒక్కసారి ఈ ప్లాంటును ఏర్పాటు చేసుకుంటే.. ఆరేండ్ల దాకా ఎలాంటి ఇబ్బంది పడనక్కర్లేదని సంస్థ అంటున్నది. అయితే, బోరు నీటిని శుద్ధి చేయాలంటే ముందుగా ఆయా నీటిని పరీక్షింపజేయాల్సి ఉంటుందని సంస్థ చెబుతున్నది. మంజీరా, గోదావరి నీటిని నేరుగా శుద్ధి చేయవచ్చని సంస్థకు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ దినేష్‌రెడ్డి 'సంపద'కు తెలిపారు.

పెరిగిన ఆఫీసు అద్దెలు

ఆఫీస్ స్పేస్‌లో హైదరాబాద్ జోరు కొనసాగిస్తున్నది. ఇప్పటికే పలు నివేదికలు ఈ విషయాన్ని ధృవీకరిస్తుండగా .. తాజాగా సీబీఆర్ఈ జరిపిన అధ్యయనంలో మరోసారి వెల్లడైంది. 'ఇండియా ఆఫీస్ మార్కెట్ వ్యూ–క్యూ 4 2017' పేరిట నిర్వహించిన ఈ అధ్యయనంలో.. హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ గిరాకీలో ముందంజలో కొనసాగుతున్నది. పలు కంపెనీలు తరలి వస్తుండటం, ఐటీ కారిడార్ విస్తరిస్తుండటం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆఫీస్ స్పేస్‌కు రాను రాను డిమాండ్ పెరుగుతున్నదని స్పష్టం చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలో మార్కెట్ స్పేస్‌కు చెల్లించే అద్దెలు ఏటా పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా భాగ్యనగరంలో వేగంగా పెరుగుతున్నట్లు వెల్లడించింది. హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, రాయ్‌దుర్గ్, మణికొండ, కూకట్‌పల్లిలో డిమాండ్, సరఫరా పెరుగుతున్నాయని వెల్లడించింది. ఈ ప్రాంతాల్లో గడిచిన త్రైమాసికంలో 3నుంచి 5వరకు అద్దెలు పెరగ్గా, ఏడాదిలో 18 నుంచి 20 వరకు వృద్ధి చెందినట్లు నివేదించింది. ఇప్పటికే ఆఫీస్ స్పేస్‌లో ముంబైని హైదరాబాద్ అధిగమించిన విషయం తెలిసిందే.



సుడోకు

డైలీ సుడోకు 104 సమాధానం

6	4	7	2	8	3	1	5	9
9	2	1	5	7	4	8	6	3
5	8	3	1	9	6	4	2	7
2	3	9	8	6	1	7	4	5
8	7	5	4	2	9	3	1	6
4	1	6	7	3	5	9	8	2
1	6	8	9	5	7	2	3	4
7	5	2	3	4	8	6	9	1
3	9	4	6	1	2	5	7	8

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -105

					3			7
	3				2		8	4
		4		7				
4			3	9				8
		1	7		5	3		
3				2	8			5
				6		1		
6	7		2				9	
2			9					



కృష్ణంరాజు

ఈ ఏడాదితో యాభై వసంతాల సినీ ప్రయాణాన్ని పూర్తిచేసుకున్నారు సీనియర్ నటుడు కృష్ణంరాజు. సుదీర్ఘ నటజీవితంలో ఎన్నో పాత్రలకు ప్రాణప్రతిష్ఠ చేశారాయన. జనరంజకమైన చిత్రాల్లో నటించి రెబల్‌స్టార్‌గా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. యాక్షన్, కుటుంబ కథా చిత్రాల కథానాయకుడిగా తనకంటూ ఓ చరిత్ర సృష్టించుకున్నారు. ఆయన నట వారసుడు ప్రభాస్ 'బాహుబలి' సినిమాతో జాతీయస్థాయిలో పేరు సంపాదించుకున్నాడు. ఈ విజయంతో ఆనంద పారవశ్యంలో ఉన్నారు కృష్ణంరాజు. నేడు ఆయన జన్మదినం. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో కృష్ణంరాజు పాత్రికేయులతో ప్రత్యేకంగా సంభాషించారు. సినిమా, రాజకీయాల గురించి తన అభిప్రాయాల్ని వెల్లడించారు.

చరిత్రను వక్రీకరించడం తప్పు!

రెండు నెలల్లో యాభై ఏళ్ల వేడుక..

ఈ ఏడాదితో 50వసంతాల సినీ ప్రయాణాన్ని పూర్తిచేసుకున్నాను. ఈ సందర్భంగా నా అభిమానుల్ని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించాలని నిర్ణయించుకున్నాను. ఎన్నో సంవత్సరాలుగా నా అభిమానులుగా కొనసాగుతున్న వారందరిని ఈ వేడుకకు ఆహ్వానించబోతున్నాను. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ చిత్ర పరిశ్రమల్లోని ప్రముఖుల్ని ఆహ్వానించి వారికోసం మరో వేడుకను నిర్వహిస్తాం. ఈ యాభైఏళ్ల ఉత్సవాన్ని రాబోవు రెండు మూడు నెలల్లో జరపడానికి సన్నాహాలు చేస్తున్నాం.

స్థాయికి తగిన పాత్రలు..

ఈ ఏడాది నా మనసుకు నచ్చిన మంచి పాత్రల్లో కనిపించాలనుకుంటున్నాను. నేను ఏదైనా పాత్ర చేస్తే అందులో తప్పకుండా ప్రత్యేకత వుంటుందని ప్రేక్షకులు భావిస్తారు. అలా వారి హృదయాల్ని మెప్పించే పాత్రలు చేస్తాను. 'ఎవడే సుబ్రహ్మణ్యం' చిత్రంలో నా పాత్ర చిన్నదే అయినా కథాగమనంలో కీలకంగా ఉంటుంది. ఆ తరహాలో నా స్థాయికి తగిన పాత్రలు చేస్తాను.

రాజకీయాల్లో క్రియాశీలకంగా ...

ఇక నుంచి రాజకీయాలకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తాను. వచ్చే ఏడాదిన్నరలో ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి పార్టీకి నా సేవలు అవసరమవుతాయని భావిస్తున్నాను. నరేంద్రమోదీగారు అద్భుతంగా పరిపాలన చేస్తున్నారు. ఆయనకు నావంతు సహాయసహకారాల్ని అందించడానికి సిద్ధంగా ఉన్నాను. ఎన్నికలకు ఇంకా సమయం వుంది కాబట్టి నేను పోటీ చేసే విషయాన్ని సరైన సమయంలో తెలియజేస్తాను.

ఆ విషయం ప్రభాస్‌నే అడగండి..

'మీడియా సమావేశాల్లో ప్రభాస్ పెళ్లి గురించి కానీ, రాజకీయ రంగప్రవేశం గురించి కానీ నన్ను ప్రశ్నలు అడగొద్దు (నవ్వుతూ). ఇదివరకు ప్రభాస్‌ను పెళ్లి గురించి అడిగితే 'బాహుబలి' పూర్తవనివ్వండి.. అప్పుడు ఆలోచిస్తాను అనేవాడు. ఇప్పుడేమో 'సాహో' అయిపోవాలి అంటున్నాడు. ప్రభాస్ కొంచెం మెత్తబడుతున్నట్లు కనిపిస్తోంది. పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లుంది. అందుకే ఈ మధ్య నా మాటకు విలువిస్తున్నాడు (నవ్వుతూ).

వర్మ బలవంతం పెట్టడం లేదు కదా..

రామ్‌గోపాల్‌వర్మ రూపొందిస్తున్న అడల్ట్ వెబ్ మూవీ 'గాడ్ సెక్స్ అండ్ ట్రూత్' గురించి కృష్ణంరాజు స్పందిస్తూ 'ఈ సినిమా విషయంలో రామ్‌గోపాల్‌వర్మను విమర్శించాల్సిన అవసరం లేదు. సినిమాను ఆయనొక్కరే ప్రేక్షకుల ముందుకుతీసుకురాలేరు కదా? ఆయన ముందు సెన్సార్ వుంది. ప్రభుత్వం వ్యవస్థలు వున్నాయి. కాబట్టి ఆ సినిమాను వివాదాస్పదం చేయాల్సిన అవసరం లేదు. తెలుగువాడైనా రామ్‌గోపాల్‌వర్మ జాతీయస్థాయిలో దర్శకుడిగా సత్తాచాటాడు. ఆయన్ని చూసి మనం గొప్పగా ఫీలవ్వాలి. రామ్‌గోపాల్‌వర్మ ఆ సినిమా తీయడంలోని ఉద్దేశం ఏమిటో మనకు తెలియదు. సినిమా చూడమని ఆయన ఎవరిని బలవంతం పెట్టడం లేదు కదా? ఆ సినిమాకు సంబంధించి టీవీల్లో జరిగిన చర్చల్ని చూశాను. ఒక ఛానల్ జరిపిన పోలింగ్‌లో 64శాతం మంది వర్మకు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు నాలాంటి వారు ఎవరి పక్షం మాట్లాడాలో మీరే నిర్ణయించాలి.

ఒళ్లు దగ్గరపెట్టుకోవాలి

చరిత్ర ఆధారంగా సినిమాలు తీస్తున్నప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలి. అందులో జనాదరణ వున్న పాత్రను తెరకెక్కిస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలి. చరిత్రను వక్రీకరించి సినిమాలు తీయడం తప్పు. అదే సమయంలో ఒక్కోసారి చరిత్రను యథాతథంగా తీయడం కూడా తప్పే అవుతుంది. చరిత్రను వక్రీకరించారనే కోణంలోనే సెన్సార్ వారు 'పద్మావత్' చిత్రానికి అభ్యంతరం చెప్పారు. అలాగే రాజ్‌పుత్‌లు కూడా అదే కారణంతో సినిమా విడుదలను అడ్డుకుంటున్నారు. వాస్తవానికి సెన్సార్‌కు, రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం ఉండదు.

ఏప్రిల్‌లో ప్రభాస్‌తో సినిమా..

2014ఎన్నికల ముందు 'ఒక్క అడుగు' పేరుతో ఓ రాజకీయ సందేశాత్మక చిత్రం చేయాలనుకున్నాను. అనుకోని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమైంది. ఇక ఆ సినిమా లేనట్లే. మా స్వీయనిర్మాణ సంస్థ గోపీకృష్ణ మూవీస్ పతాకంపై ప్రభాస్ కథానాయకుడిగా ఏప్రిల్‌లో ఓ చిత్రాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈ సినిమాకు సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి రాధాకృష్ణ ('జిల్'ఫేమ్) కథను సిద్ధం చేస్తున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ 'సాహో' చిత్రీకరణలో వున్నాడు. మార్చిలోగా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.



బోయపాటి శ్రీను, రిషిపంజాబీ, రామ్‌చరణ్, కైరా అద్వానీ, దానయ్య

చరణ్, బోయపాటి యాక్షన్ షురూ..!

రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న 12వ చిత్రం శుక్రవారం మొదలైంది. బోయపాటి శ్రీను దర్శకుడు. కైరా అద్వానీ కథానాయిక. డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.వి.వి.దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా శుక్రవారం నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, తమిళ హీరో ప్రశాంత్, స్నేహ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ 'రామ్‌చరణ్, బోయపాటి శ్రీను కలయికలో సినిమా అంటే ప్రేక్షకుల్లో అంచనాలుంటాయి. వాటికి ఏమాత్రం తీసిపోని విధంగా సినిమా వుంటుంది. హీరోలను కొత్త పంథాలో చూపిస్తూ మాస్ ఎంటర్‌టైనర్‌లను తెరకెక్కించడంలో బోయపాటి శ్రీనుది ప్రత్యేక శైలి. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌ను సరికొత్తగా చూపించబోతున్నాం. ఈ నెలాఖరు వరకు తొలి షెడ్యూల్ పూర్తవుతుంది. ఫిబ్రవరిలో తదుపరి షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నాం. మెగా అభిమానులు, ప్రేక్షకుల అంచనాలను మించి సినిమాను నిర్మిస్తున్నాం' అన్నారు. హిమజ, ప్రవీణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, ఛాయాగ్రహణం: రిషి పంజాబి, మాటలు: ఎం.రత్నం, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఆర్ట్: ఏ.ఎస్.ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వి.వై.ప్రవీణ్‌కుమార్, సహనిర్మాత: డి.కల్యాణ్, కథ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: బోయపాటి శ్రీను.

ఆధునిక పోలీస్ కథ



విక్రమ్ సిరికొండ

'ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నేరాల్ని పరిష్కరించే టెక్నో పోలీస్ కథతో తెరకెక్కిన చిత్రమిది' అని అన్నారు విక్రమ్ సిరికొండ. ఆయన దర్శకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'టచ్ చేసి చూడు'. రవితేజ, రాశీఖన్నా, సీరత్‌కపూర్ నాయకానాయికలుగా నటించారు. నల్లమలుపు శ్రీనివాస్(బుజ్జి), వల్లభనేని వంశీ నిర్మాతలు. త్వరలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నది. శుక్రవారం హైదరాబాద్‌లో విక్రమ్ సిరికొండ పాత్రికేయులతో పంచుకున్న విశేషాలివి..

ఇద్దరు వ్యక్తుల మధ్య మనస్పర్థలు వస్తే గొడవకు దారి తీస్తుంది. అదే రెండు దేశాల మధ్య విభేదాల వస్తే యుద్ధానికి దారితీస్తుంది. సమతుల్యత అనేది జీవితానికి చాలా ముఖ్యం. నిజాయితీపరుడైన పోలీస్ అధికారి వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ తనకు ఎదురైన సవాళ్లను ఎలా అధిగమించాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సంఘర్షణ నేపథ్యంలో సాగే చిత్రమిది. కుటుంబమే సర్వస్వంగా బ్రతికే వ్యక్తిగా, పోలీస్ అధికారిగా రవితేజ పాత్ర చిత్రణ భిన్న పార్శ్వాల్లో సాగుతుంది. రెండు భిన్న కాలాలు, నేపథ్యాలతో ముడిపడిన కథ ఇది. పోలీసుల్లో స్ఫూర్తిని నింపేలా ఈ సినిమా ఉంటుంది.

ఫిబ్రవరిలో...

నృత్యాల్లో శిక్షణ ఇచ్చే యువతిగా రాశీఖన్నా, హీరో చిన్న నాటి స్నేహితురాలిగా సీరత్‌కపూర్ కనిపిస్తారు. రెగ్యులర్ సినిమాల్లో మాదిరిగా కాకుండా కథానాయికల పాత్రలకు సినిమాలో హీరో పాత్రతో సమానంగా ప్రాధాన్యత ఉంటుంది. ఫిబ్రవరి ప్రథమార్థంలో సినిమాను విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్నాం.

అనుకోకుండా రచయితగా

'ఠాగూర్' సినిమాతో సహాయ దర్శకుడిగా నా కెరీర్ మొదలైంది. వినాయక్ వద్ద పలు సినిమాలకు పనిచేశాను. దర్శకుడు డాలీ నాకు మంచి స్నేహితుడు. అతడు దర్శకత్వం వహించిన 'కొంచెం ఇష్టం కొంచెం కష్టం'తో అనుకోకుండా రచయితగా మారాను. ఈ సినిమా నాకు మంచి పేరును తెచ్చిపెట్టింది. మిరపకాయ్, రేసుగుర్రం సినిమాలకు రచయితగా పనిచేశాను. వక్కంతం వంశీ చెప్పిన కథకు నా శైలి హంగులు జోడించి ఈ సినిమాను తెరకెక్కించాను. కమర్షియల్ హంగులతో పాటు యాక్షన్, ఫ్యామిలీ, రొమాన్స్ వినోదం అంశాల సమాహారంగా సాగుతుంది.



నాగచైతన్య, అను ఇమ్మాన్యుయేల్, మారుతి, నాగవంశీ

కొత్త ప్రయాణం మొదలైంది

నాగచైతన్య కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం హైదరాబాద్‌లో మొదలైంది. అను ఇమ్మాన్యుయేల్ కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి 'శైలజారెడ్డి అల్లుడు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా రెగ్యులర్ షూటింగ్‌కు సంబంధించిన ఫొటోలను దర్శకుడు మారుతి ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. 'కొత్త ప్రయాణం మొదలైంది. మీ అందరి ఆశీస్సులు కావాలి' అని ట్వీట్ చేశారు. వెన్నెల కిషోర్, కల్యాణి నటరాజన్, శరణ్య, పృథ్వీ, రఘుబాబు, రాహుల్ రామకృష్ణ తదితరుల నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: నిజార్ షఫీ, సంగీతం: గోపీసుందర్, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, సమర్పణ: పీడీవీ ప్రసాద్, కథ, దర్శకత్వం: మారుతి.

ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు!

సమయం, డబ్బు మిగులుతుందన్న ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, జనవరి 19: లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు తెచ్చారు. దీనివల్ల ఎంతో సమయం, డబ్బు మిగులుతుందని శుక్రవారం ఆయన ఒక ప్రైవేట్ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. పండుగల మాదిరిగా ఎన్నికల తేదీలను ఖరారు చేయాలన్నారు. ఏడాది పొడవునా జరిగే ఎన్నికల ప్రక్రియలో అధికారులు, రాజకీయ నాయకులు భాగస్వాములు కావొద్దని సూచించారు. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకూ ఒకే ఓటర్ జాబితా ఉండాలని ప్రతిపాదించారు. మరోవైపు భారత్ అమలుచేస్తున్న విధానాలతో సాధించిన ప్రగతి గురించి నేరుగా తెలుసుకోవాలని యావత్ ప్రపంచం భావిస్తున్నదని ప్రధాని మోదీ అన్నారు.

దేశ సమస్యలు పరిష్కరించే ఉత్తమ వైద్యుడు మోదీ: కేంద్ర మంత్రి మేఘ్వాల్

పాంజిమ్ (గోవా): ప్రధాని నరేంద్రమోదీ ఎంబీబీఎస్ పట్టా లేకున్నా ప్లేగు వ్యాధి మాదిరిగా దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలకు సరైన చికిత్స చేయగల ఉత్తమ వైద్యుడని కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ అన్నారు. గోవాలోని పాంజిమ్‌లో జరుగుతున్న 'మెటల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఆర్ఏఐ) అంతర్జాతీయ సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు.

మోదీ 'మన్‌కీ బాత్'కి రాహుల్ సూచనలు

ప్రధాని మోదీ ప్రతి నెల చివరి ఆదివారం రేడియోలో నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా ఉపాధి కల్పన, హర్యానాలో మహిళలపై లైంగికదాడుల నివారణ, డోక్లాం నుంచి చైనాను తరిమికొట్టడానికి ప్రణాళికలను వెల్లడించాలని ప్రధాని మోదీని రాహుల్‌గాంధీ కోరారు.



31 ఏండ్లయినా ఆగని హైజాకర్ల వేట!

పాన్ యామ్-73 హైజాకర్ల తాజా చిత్రాలు విడుదల చేసిన అమెరికా



నీరజా బానోత్

వాషింగ్టన్: 31 ఏండ్లు గడిచినా పాన్ యామ్-73 విమానం హైజాకింగ్ కేసును అమెరికా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎఫ్‌బీఐ) విడిచిపెట్టడం లేదు. సదరు విమానాన్ని హైజాక్ చేసిన నలుగురు నిందితుల తాజా చిత్రాలను ఎఫ్‌బీఐ విడుదల చేసింది. నిందితులు వయసు మీరిన తర్వాత ఎలా ఉంటారో ఊహిస్తూ అత్యాధునిక సాంకేతికతతో ఈ చిత్రాలను రూపొందించింది. 1986లో అమెరికాకు చెందిన పాన్ యామ్-73 విమానాన్ని పాకిస్థాన్‌లోని కరాచీలో హైజాక్ చేశారు. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మరణించారు. విమాన సహాయకురాలిగా పనిచేస్తున్న చండీగఢ్‌కు చెందిన నీరజ బానోత్ కూడా ఉన్నారు. అత్యవసర ద్వారాల నుంచి ప్రయాణికులు తప్పించుకోవడానికి సహాయం చేస్తున్నదన్న కారణంతో హైజాకర్లు ఆమెను కాల్చిచంపారు. ఈ ఈ నేపథ్యంలోనే నలుగురు హైజాకర్లు వదూద్, జమాల్ సయీద్, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ అహ్మద్ పేర్లను మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఎఫ్‌బీఐ ఉంచింది.

గడ్డకట్టే మంచునీటిలో పుతిన్ స్నానం!



మాస్కో: సాహసాలతోపాటు తన ఆరోగ్య ధృడత్వాన్ని తరుచుగా ప్రదర్శించే రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సాహసానికి దిగారు. 65 ఏండ్ల వయస్సులోనూ మైనస్ 5 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న గడ్డకట్టే చల్లటి నీటిలో స్నానం చేశారు. కృత్రిమంగా ఏర్పాటు చేసిన ఓ చిన్నపాటి కొలనులో ఈ స్నానాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా ఓ విలేకరి నీళ్లు చల్లగా ఉన్నాయా? అని పుతిన్‌ను ప్రశ్నించగా.. లేదు.. ఈ అనుభూతే వేరు అని సమాధానమిచ్చారు.

ఎన్‌ఎస్‌జీ డీజీగా సుదీప్ లక్టాకియా

ఉన్నతస్థాయి పదవిలో తెలంగాణ క్యాడర్ అధికారి



న్యూఢిల్లీ: నేషనల్ సెక్యూరిటీ గార్డ్(ఎన్‌ఎస్‌జీ) డైరెక్టర్ జనరల్(డీజీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సుదీప్ లక్టాకియా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రధాని నేతృత్వంలోని నియామకాల కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. లక్టాకియా 1984 ఐపీఎస్ బ్యాచ్ తెలంగాణ క్యాడర్ అధికారి. ప్రస్తుతం ఢిల్లీలోని సీఆర్‌పీఎఫ్ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ డీజీగా విధులు నిర్వర్తిస్తున్నారు. జనవరి 31న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత ఎన్‌ఎస్‌జీ డీజీ ఎస్పీ సింగ్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

చైనా రాజ్యాంగంలో జిన్‌పింగ్ సిద్ధాంతాలకు చోటు



బీజింగ్: అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సిద్ధాంతాలకు చైనా రాజ్యాంగంలో చోటు లభించనున్నది. మార్క్సిజం –లెనినిజాన్ని, మావో జెడాంగ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు 'నూతన శకంలో చైనా లక్షణాలకు అనుగుణంగా సోషలిజం భావాలు' అనే పేరుతో జీ జిన్‌పింగ్ రూపొందించిన పత్రానికి రాజ్యాంగంలో చోటు లభించనుంది. ఈ మేరకు అధికార చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) కేంద్ర కమిటీ శుక్రవారం ప్రతిపాదించిన తీర్మానానికి ఆమోదం లభించింది.

మా భూభాగం.. మా ఇష్టం!

డోక్లాంలో భారీ నిర్మాణాలపై చైనా వాదన

బీజింగ్, జనవరి 19: డోక్లాం ప్రతిష్టంభన ముగిసిందని భావిస్తున్న తరుణంలో చైనా కొత్త కొత్త ఎత్తులు వేస్తున్నది. డోక్లాం సమీపంలో భారీ మిలిటరీ భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారన్న వార్తలపై స్పందించిన ఆ దేశం.. నిర్మాణాన్ని ధ్రువీకరించనప్పటికీ తమ భూభాగంలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తే తప్పేంటని ప్రశ్నించింది. దీంతోపాటు డోక్లాం సమీపంలో భారీ నిర్మాణ కార్యకలాపాలను సమర్థించుకున్నది. తమ బలగాల, ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు చట్టబద్ధంగా తమ భూభాగంలో నిర్మాణాలు చేపడుతున్నామని చైనా విదేశాంగశాఖ అధికారప్రతినిధి లు కాంగ్ శుక్రవారం పేర్కొన్నారు. డోక్లాం సమీపంలో భారీ మిలిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన ఉపగ్రహ చిత్రాలతో వార్తలు వచ్చాయన్న మీడియా ప్రతినిధుల ప్రశ్నకు లు కాంగ్ స్పందించారు. 'సదరు వార్తలు నా దృష్టికి సైతం వచ్చాయి. ఆ ఫొటోలు ఎవరు ఇచ్చారో నాకు తెలియదు. దానిపై పూర్తి సమాచారం నా వద్ద లేదు' అని పేర్కొన్నారు. భారత్‌తో మరోసారి ఘర్షణకు సిద్ధమవుతున్నారా? అని మీడియా ప్రశ్నించగా.. 'డోక్లాంపై చైనా ఒక్కటే అభిప్రాయంతో ఉన్నది. డోక్లాం కచ్చితంగా చైనాకు చెందినదే.

హర్యానాలో జానపద గాయని హత్య



చండీగఢ్: ఐదురోజుల క్రితం అదృశ్యమైన హర్యానా జానపద గాయని మమతాశర్మ హత్యకు గురయ్యారని పోలీసులు శుక్రవారం వెల్లడించారు. గత సోమవారం సహచరుడు మోహిత్‌తో కలిసి గోహానాలో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన మమత తరువాత కనిపించలేదని కలనూర్ గ్రామానికి చెందిన ఆమె కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం రోహతక్ జిల్లాలో ఆమె మృతదేహం లభ్యమైంది.

అణ్వస్త్ర నిరోధక 'ఆస్ట్రేలియా గ్రూపు'లో భారత్‌కు సభ్యత్వం

న్యూఢిల్లీ: అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించే 'ఆస్ట్రేలియా గ్రూప్ (ఏజీ)'లో భారతదేశానికి సభ్యత్వం లభించింది. ఈ కూటమిలో చేరిన సభ్య దేశాలు రసాయన, జీవ సంబంధ ఆయుధాల అభివృద్ధి దోహదపడే ఎగుమతులు చేయకూడదు. ఇప్పటికే క్షిపణి సాంకేతిక పరిజ్ఞాన నియంత్రణ ఒప్పందం (ఎంటీసీఆర్), వాసెనార్ ఒప్పందం (డబ్ల్యూఏ) లలో సభ్యత్వం పొందిన భారత్‌కు తాజా పరిణామాలతో ప్రతిష్ఠాత్మక 'అణు సరఫరా దారుల బృందంలో చేరడానికి మార్గం సుగమమైంది. ఇప్పటివరకు చైనా ఎన్ఎస్జీలో భారత్ సభ్యత్వం పొందకుండా మోకాలడ్డుతున్నది.

'హఫీజ్ సయీద్‌పై విచారణ జరిపించాలి'

వాషింగ్టన్ : జమాత్ ఉద్ దవా సంస్థ అధిపతి, పాకిస్థాన్‌కు చెందిన హఫీజ్ సయీద్ ఉగ్రవాదేనని, చట్టప్రకారం అతడిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అమెరికా స్పష్టంచేసింది. ముంబై దాడి సూత్రధారిగా హఫీజ్ సయీద్‌పై పాకిస్థాన్‌లో ఎలాంటి కేసులు లేవని, అలాంటప్పుడు ఎలా చర్యలు తీసుకుంటామని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాక్ ప్రధానమంత్రి షాహిద్ ఖాకన్ అబ్బాసీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అమెరికాలోని స్టేట్ డిపార్ట్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

ఉపరాష్ట్రపతి వెంకయ్య పాదరక్షలు మాయం!




బెంగళూరు: భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాదరక్షలు అదృశ్యమైన సంఘటన కర్ణాటక రాజధాని బెంగళూరులో చోటుచేసుకున్నది. వెంకయ్యానాయుడు శుక్రవారం బెంగళూరులో బీజేపీ ఎంపీ పీసీ మోహన్ ఇంట్లో అల్పాహార విందుకు హాజరయ్యారు. ఆ సమయంలో వెంకయ్యను కలిసేందుకు ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు భారీసంఖ్యలో తరలివచ్చారు. కేంద్ర మంత్రి సదానందగౌడ, బీజేపీ ఎమ్మెల్యేలు రవి, జగదీశ్ శెట్టర్ ఆయనతో పాటు ఉన్నారు. సమావేశం అనంతరం బయటకు వచ్చిన వెంకయ్య తన పాదరక్షలు కనిపించకపోవడంతో ఇబ్బందికి గురయ్యారు. భారీ సంఖ్యలో జనం గుమిగూడిన నేపథ్యంలో ఇతరనేతలు ఎవరన్నా వెంకయ్య పాదరక్షలు పొరపాటున వేసుకుని ఉంటారని భద్రతాసిబ్బంది భావించారు.

హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములనూ అనుమతించాలి

ఐటీ దిగ్గజ సంస్థల విజ్ఞప్తి

వాషింగ్టన్: హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములను హెచ్-4 వీసా కింద ఉద్యోగాలు చేసేందుకు అనుమతించాలని అమెరికా ప్రభుత్వానికి ఆపిల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, గూగుల్‌తోపాటు పలు ఐటీ దిగ్గజ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఐటీ పరిశ్రమ మండలి, అమెరికా చాంబర్ ఆఫ్ కామర్స్, బీఎస్ఏ (ది సాఫ్ట్‌వేర్ అలయెన్స్) తదితర సంఘాలు శుక్రవారం అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డైరెక్టర్ లీ ఫ్రాన్సిస్ సిస్నాకు లేఖ రాశాయి. హెచ్ 1-బీ వీసాదారుల జీవిత భాగస్వాములు పనిచేసేందుకు ఒబామా అమలుచేసిన విధానాన్ని కొనసాగించాలని ఆ లేఖలో పేర్కొన్నాయి.

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ఆనందీబెన్



న్యూఢిల్లీ: గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి ఆనందీబెన్ పటేల్ మధ్యప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పతి భవన్ ట్విట్టర్‌లో శుక్రవారం వెల్లడించింది. ప్రస్తుతం గుజరాత్ గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ కోహ్లి మధ్యప్రదేశ్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌కు పూర్తిస్థాయి గవర్నర్‌గా ఆనందీబెన్‌ను నియమించారు. 2014లో మోదీ ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత ఆనందీబెన్ గుజరాత్ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.

గోవాలో అమ్మోనియా గ్యాస్ లీక్

ఇద్దరికి అస్వస్థత

పనాజీ: గోవాలో అమ్మోనియా గ్యాస్ లీక్ కావడంతో ఇద్దరు మహిళలు తీవ్రంగా అస్వస్థులయ్యారు. గ్యాస్ ట్యాంకర్ గోవాలోని వాస్కోసిటీ, పనాజీ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున బోల్తాపడింది. దీంతో గ్యాస్ లీక్ అయి ఆ ప్రాంతమంతటా వ్యాపించింది. సమీపంలోని ఇంటిలో నిద్రిస్తున్న ఇద్దరు మహిళలు అమ్మోనియా గ్యాస్ పీల్చడంతో ఊపిరాడక ఇబ్బందులపాలయ్యారు. అధికారులు వారిని వెంటనే దవాఖానకు తరలించారు.

THE INDIAN NAVY

INVITES UNMARRIED MEN AND WOMEN TO JOIN INDIAN NAVY AS SHORT SERVICE COMMISSION OFFICERS IN EDUCATION BRANCH AND UNMARRIED MEN AS PERMANENT COMMISSION OFFICERS IN EXECUTIVE BRANCH (LOGISTICS CADRE) FOR COURSE COMMENCING JAN 2019 COURSE



DATE OF OPENING – 20 JAN 18

LAST DATE FOR ONLINE APPLICATION – 10 FEB 18

1. Applications are invited from unmarried eligible male/female candidates for grant of Short Service Commission (SSC) in Education Branch and from unmarried eligible male candidates for grant of Permanent Commission (PC) in Executive Branch (Logistics Cadre) in the Indian Navy for 'Jan 2019 Course' conducted at Indian Naval Academy (INA) Ezhimala, Kerala. Candidates must fulfill conditions of nationality as laid down by the Government of India.

ELIGIBILITY CONDITIONS

2. **Age**.

Sl No	Branch / Cadre	Born between (both dates inclusive)	Type of Commission	Gender
(a)	Education	02 Jan 1994 – 01 Jan 1998	SSC	Male & Female
(b)	Logistics	02 Jan 1994 – 01 Jul 1999	PC	Male

3. **Educational Qualifications**.

Sl. No.	Branch/ Cadre	Educational Qualification	Vacancy	Minimum Percentage
(a)	SSC (Edn)	(i) M.Sc. (Physics/Nuclear Physics) with Maths in B.Sc.	04	60%
		(ii) M.Sc. (Maths/Operational Research) with Physics in B.Sc.	05	60%
		(iii) M.A. (English)	01	60%
		(iv) BE / B.Tech (Electronics & Communication / Electrical & Electronics / Electronics & Instrumentation / Electronics & Telecommunications / Electrical Engineering)	05	60%
		(vi) BE / B.Tech (Mechanical Engineering)	03	60%
(b)	PC (Logistics)	(i) BE/B.Tech in any discipline or (ii) MBA with First Class or (iii) B.Sc / B.Com / B.Sc.(IT) with first class and a PG Diploma in Finance / Logistics / Supply Chain Management / Material Management or (iv) MCA / M.Sc (IT)	20	60%

Note: - (i) **It is mandatory that candidates should have completed their degree on the date of filling the application**. (ii) Only one application is to be filled by a candidate. (iii) Candidates who are eligible for more than one branch/cadre should mention their preference in order of priority in their application form. (iv) Candidates will be issued call up for Service Selection Board (SSB) interviews based on their academic performance. (v) Candidates will be shortlisted for SSB based on their first preference. (vi) However, if not shortlisted for first preference you may be considered for alternate branch/cadre subject to availability of spare slots in SSB batches of that branch/cadre. (vii) Once shortlisted for a branch/cadre subsequent stages of selection process (SSB, Medicals & Merit List) will be exclusively for that branch/cadre only. (viii) Candidates applying for the Education entry must have scored minimum of 60% marks in class X and class XII and minimum 60% marks in English in class X or class XII. (ix) No other educational qualification would be considered valid other than that mentioned in Para 3 above.

4. **Medical Standards**.

(a) **Height & weight**. Minimum height Male – 157 cm, Female – 152 cm with correlated weight as per age and height.

Note: Candidates from the following regions are granted relaxation in height. In this regard domicile is to be mentioned.

Ser	Category	Minimum Height	
		Male Candidates	Female Candidates
(i)	Tribals from Ladhakh Region	155 cm	150 cm
(ii)	Gorkhas, Nepali, Assamese, Garhwali, Kumaoni and Uttarakhand	152 cm	147 cm
(iii)	Andaman & Nicobar, Lakshdweep and Minicoy Islands	155 cm	150 cm
(iv)	Bhutan, Sikkim & North East Region	152 cm	147 cm

(b) **Eye sight**. The minimum acceptable vision standards for distant vision is 6/60 in both eyes, correctable with glasses to 6/6 in better eye & 6/12 in worst eye. Should not be colour/night blind.

(c) **Tattoo.** Permanent body tattoos are not permitted on any part of the body, however, certain concessions are permitted to candidates belonging to tribal areas communities as declared by the Government of India. For other candidates permanent body tattoos are only permitted on inner face of forearms i.e. from inside of elbow to wrist and on the reverse side of palm/back (dorsal) side of hand. Details in this regard are available on the naval recruitment website: **www. joinindiannavy.gov.in**

Note: (i) All candidates recommended by SSB will have to undergo medicals as per extant regulations. (ii) There will be no relaxation in Medical Standards.

THE NAVY OFFERS YOU

5. **Pay Scale & Promotions**. The promotion from Sub Lieutenant to Commander is based on time scale subject to completion of mandatory courses, sea time & medical conditions. The Pay Scale and promotion criteria are as follows:-

RANK	PAY AS PER DEFENCE MATRIX	LEVEL	MSP
SUB LIEUTENANT (S Lt)	56100-110700	10	15500
LIEUTENANT (Lt)	61300-120900	10B	15500
LIEUTENANT CDR (Lt Cdr)	69400-136900	11	15500
COMMANDER (Cdr)	121200-212400	12A	15500

6. **Privileges**. Navy provides free medical facilities for Self & Dependents as per extant rules and policies, LTC, Canteen Facilities, Mess/Club/Sports facilities, Furnished Govt Accommodation, Car / Housing Loan at subsidised rate.

7. **Group Insurance & Gratuity**. Insurance cover of Rs. 75 lakhs (on contribution). Gratuity will be granted to the officer as per the latest rules in force. (Being revised as per 7th CPC).

8. **Leave Entitlements**. On Commission, officers are entitled to 60 days annual leave and 20 days casual leave, every year (subject to service exigencies). Leave during training period will be as per the extant Training Policy in force. They are also entitled for 40% rail concession to any place and free travel for self and dependents (as per extant rules and policies).

9. **Sports & Adventure**. The Navy provides facilities to play various sports. One can also learn and participate in adventure sports, such as river rafting, mountaineering, hot air ballooning, hang-gliding, wind surfing etc.

SHORT SERVICE COMMISSION

10. **Education Officers**. Short Service Commission is granted initially for 12 years extendable further for two years subject to vacancy / service requirements / performance, willingness and medical eligibility of the officers.

11. **DUTIES OF OFFICER**. Please visit website www.joinindiannavy.gov.in for information on duties of officers for respective branches/cadre.

12. **SELECTION PROCEDURE** The selection procedure is as follows:-

(a) IHQ of MoD reserves the right to shortlist applications and to fix cut off/based on percentage of marks obtained in final educational qualification without assigning any reason. No communication will be entertained on this account. SSB interviews for shortlisted candidates will be scheduled at **Bangalore/ Bhopal/ Coimbatore/ Visakhapatnam** during May 18 to Jul 18. A choice of dates for appearing in SSB will be indicated in the application dashboard for shortlisted candidates. Shortlisted candidates will be informed about their selection for SSB interview on their e-mail or through SMS (provided by candidates in their application form).
(b) The total duration of SSB interviews is five days consisting of two Stages- Stage I (Day one) and Stage II (Four days). Stage I test consisting of Intelligence Test, Picture Perception and Discussion test will be conducted on the first day of arrival at SSB. Candidates who fail to qualify in Stage I will be routed back on the same day. Stage II tests comprising of Psychological testing, Group testing and Interview will last for 04 days. Successful candidates will thereafter undergo Medical Examination (approx duration 03-05 days).
(c) Candidates recommended by the SSB and declared medically fit will be appointed for training as per All India Merit of SSB marks depending on the number of vacancies.
(d) Change of SSB Centre for interview is not permissible under any circumstance.
(e) Any correspondence regarding change of SSB dates be addressed to the call up officer of the SSB on receipt of call up letter. Candidates are to download the call up letter on receiving intimation from IHQ-MoD(Navy) on SMS/e-mail(provided by candidate in their application).
(f) No compensation will be paid in respect of any injury sustained as a result of test during SSB interviews.
(g) Return AC 3 tier/AC Chair Car rail fare is admissible for the SSB interview, if appearing for the first time for that type of commission on production of railway tickets. Candidates will carry photocopy of the first page of pass book or cheque leaf where the name, A/C No & IFSC details are mentioned, while appearing for SSB.

TRAINING

13. Selected candidates will be inducted as officer in the rank of Sub Lieutenant. Their training is scheduled to commence in end Dec 18 at Indian Naval Academy, Ezhimala. Candidates will undergo 22 weeks of Naval Orientation Course at Indian Naval Academy followed by professional training at various Naval Training Establishments/ Units/Ships. Full Pay and allowances are admissible to the Officers whilst undergoing training.

Note

(a) Only unmarried candidates are eligible to undergo training. Any candidate found married or who marries while undergoing training will be discharged. He/She shall be liable to refund full pay and allowances drawn by him/her and other expenditure incurred on the candidate by the Government.

(b) They will be on probation for a period of two years which will commence from the date of grant of the rank of Sub Lt and will terminate after two years or on completion of initial training (whichever is later). During probation, they are liable to be discharged if their performance is unsatisfactory on professional/medical/disciplinary grounds.

(c) If an officer voluntarily withdraws from initial training, or resigns during the probationary period, he/she shall be required to refund the cost of training in whole or in part, as may be determined by the Govt and all money received by him/her as pay and allowances from the Govt together with the interest on the said money calculated at the rate enforced for Govt loans.

HOW TO APPLY

14. Candidates are to register and fill application on the recruitment website www.joinindiannavy.gov.in The candidates are to apply online from **20 Jan 18** to **10 Feb 18**.

15 **Online (e-application)**. Whilst filling up the e-application, it is advisable to keep the relevant documents readily available to enable the following:-

(a) Correct filling up of personal particulars. Details are to be filled up as given in the Matriculation Certificate
(b) Fields such as e-mail address, mobile number are mandatory fields and need to be filled.
(c) All relevant documents (preferably in original) (mark-sheets as per education qualification, Date of Birth proof as per 10th or 12th, CGPA Conversion formula for BE/B.Tech) and a recent passport size colour photograph should be scanned in JPG/FIIT format for attaching the same while filling up the application. If any scanned document is not legible / readable for any reason, the application will be rejected.
(d) Print one copy of online application form. Candidates will carry application form and original certificates / documents while appearing for SSB Interview.

IMPORTANT - Please read the instructions given on the website carefully before submitting your 'e-application' form.

Note: - Your application is subject to subsequent scrutiny and the application can be rejected, if found INELIGIBLE / INVALID at any point of time.

The terms and conditions given in this advertisements are subject to change and should therefore be treated as guidelines only
Details are also available on website: www.joinindiannavy.gov.in

इस विज्ञापन का हिन्दी रुपान्तर वैबसाइट (www.joinindiannavy.gov.in) पर उपलब्ध है।

Scan this QR Code to apply only

davp 10701-11-0050-1718

సెన్సెక్స్	నిఫ్టీ
35,512	10,895
↗ 251	↗ 78

ముడి చమురు (బ్రెంట్) ↘ 68.49 డాలర్లు

బంగారం ధరలు

ముంబై (రూ.లలో)

24 క్యారెట్లు	30,175
22 క్యారెట్లు	30,025
వెండి (కిలో)	38,885

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	57.93	67.17
బహ్రెయిన్ దినార్	156.87	179.77
కువైట్ దినార్	175.05	218.06
సౌదీ రియాల్	15.40	18.26
యూఏఈ దిర్హామ్	15.76	18.43

చికెన్ ధరలు (రూ.లలో)

ఫారం ధర	75.00
రిటైల్ లైవ్	97.00
డ్రెస్‌డ్	141.00
స్కిన్‌లెస్	160.00

నెక్ (వంద గుడ్లకు) (రూ.లలో)

హైదరాబాద్	402-00
రంగారెడ్డి	402-00
మెదక్	402-00
కరీంనగర్	404-00
వరంగల్	404-00
రిటైల్ ప్రైస్	4-60

విమానాల్లోనూ మొబైల్ సేవలు

అనుమతించాలని ట్రాయ్ సిఫారసు



న్యూఢిల్లీ, జనవరి 19: దేశీయంగా విమానాల్లో ప్రయాణించే వారు అటు శాటిలైట్ లింక్ ద్వారానూ, ఇటు టెర్రెస్ట్రియల్ నెట్‌వర్క్ ద్వారాను మొబైల్ టెలిఫోనీ, ఇంటర్నెట్ సేవలను పొందేందుకు అనుమతించాలని టెలికం నియంత్రణా సంస్థ ట్రాయ్ (టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) సిఫారసు చేసింది. భారత గగనతలంలో ప్రయాణించే దేశీయ, అంతర్జాతీయ విమానాల్లో వాయిస్, డాటా, వీడియో సేవలను ప్రవేశపెట్టే విషయమై అభిప్రాయాలను తెలియజేయాలని టెలికం విభాగం (డీవోటీ) గత ఏడాది ఆగస్టులో ట్రాయ్‌ని కోరింది. దీంతో మొబైల్ సేవలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే విషయంలో ఐఎఫ్‌సీ (ఇన్-ఫ్లైట్ కనెక్టివిటీ) సర్వీస్ ప్రొవైడర్లకు తగిన వెసులుబాటు కల్పించాలని, విమాన క్యాబిన్ లోపలి ఫ్రీక్వెన్సీలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ఎవరికీ హాని కలిగించనివిగా ఉండేలా చూడాలని ట్రాయ్ సూచించింది. టెరెస్ట్రియల్ మొబైల్ నెట్‌వర్క్‌లకు అనుకూలంగా ఉండేలా భారత గగనతలంలో ఎంసీఏ (ఇంటర్నెట్ అండ్ మొబైల్ కమ్యూనికేషన్ ఆన్ ఎయిర్‌క్రాఫ్ట్) సేవలను కనీసం 3 వేల మీటర్ల ఎత్తు వరకూ అనుమతించాలని ట్రాయ్ సిఫారసు చేసింది. అలాగే విమానాల్లో వై-ఫై ద్వారా అందించే ఇంటర్నెట్ సేవలను ఏరోప్లేన్ మోడ్ ద్వారా ఉపయోగించుకునేందుకు మాత్రమే అనుమతించాలని, ప్రయాణికులంతా విమానంలోకి ఎక్కిన తర్వాత ఇందుకు సంబంధించిన ప్రకటన (ఎనౌన్స్‌మెంట్) చేయాలని ట్రాయ్ సూచించింది. ఐఎఫ్‌సీ సేవలను అందజేసేందుకు ఆరంభంలో కేవలం ఒకే ఒక్క రూపాయి వార్షిక లైసెన్సు ఫీజుతో సర్వీస్ ప్రొవైడర్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ఐఎఫ్‌సీ సేవలను అందించే సర్వీస్ ప్రొవైడర్లు భారత గగనతలంలో ఇన్‌శాట్ ఉపగ్రహ వ్యవస్థలను, ఈ వ్యవస్థలు అందుబాటులో లేనిచోట విదేశీ ఉపగ్రహాలను ఉపయోగించుకునేందుకు అనుమతించాలని ట్రాయ్ సిఫారసు చేసింది.

బిట్‌కాయిన్ పెట్టుబడిదారులకు షాక్

- పన్ను నోటీసులు జారీచేసిన ఐటీ విభాగం
- 17 నెలల్లో రూ.23 వేల కోట్లు దాటిన లావాదేవీలు



న్యూఢిల్లీ, జనవరి 19: బిట్‌కాయిన్ లాంటి క్రిప్టోకరెన్సీలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం తాజాగా దేశంలోని వేలాది మంది బిట్‌కాయిన్ పెట్టుబడిదారులకు పన్ను నోటీసులు జారీ చేసింది. దేశంలో గత 17 నెలలుగా జరిగిన బిట్‌కాయిన్ లావాదేవీలు 350 కోట్ల డాలర్లు (దాదాపు రూ.23 వేల కోట్లు) దాటినట్లు దేశవ్యాప్త సర్వేలో తేలడంతో ఈ చర్య చేపట్టినట్లు ఆదాయం పన్ను (ఐటీ) విభాగం వెల్లడించింది. దేశంలో బిట్‌కాయిన్‌తో పాటు ఇతర వర్చువల్ కరెన్సీల్లో పెట్టుబడులు పెట్టిన వారిలో అనేక మంది యువ పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నగల వర్తకులు ఉన్నట్లు ముంబై, ఢిల్లీ, బెంగళూరు, పుణే ఎక్స్ఛేంజ్‌ల నుంచి సేకరించిన సమాచారాన్ని బట్టి స్పష్టమవుతున్నదని ఐటీ అధికారులు తెలిపారు. బిట్‌కాయిన్‌తో పాటు ఇతర క్రిప్టో కరెన్సీల ట్రేడింగ్‌ను నియంత్రించే విషయమై ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అన్ని దేశాల ప్రభుత్వాలు సతమతమవుతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ విషయమై విధాన నిర్ణేతలు మార్చి నెలలో అర్జెంటీనాలో జరుగనున్న జీ-20 శిఖరాగ్ర సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నది. బిట్‌కాయిన్ లాంటి డిజిటల్ కరెన్సీలు మోసపూరిత పథకాల్లాంటివేనని, కనుక ఇటువంటి కరెన్సీల్లో ఎవరూ పెట్టుబడులు పెట్టి చేతులు కాల్చుకోవద్దని కేంద్ర ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ ఈ రంగంపై ఇప్పటివరకూ ఎటువంటి ఆంక్షలు విధించలేదు. అయితే దేశం నుంచి ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే వారు ప్రతి నెలా 2 లక్షల మంది పెరుగుతున్నట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

ఆర్ఐఎల్ ప్రభంజనం

- క్యూ3లో రికార్డు స్థాయి లాభం
- రూ.9,423 కోట్లు ఆర్జించిన సంస్థ
- రూ.1.09 లక్షల కోట్లకు చేరిన ఆదాయం

న్యూఢిల్లీ, జనవరి 19:



చమురు నుంచి టెలికం వరకు సేవలు అందిస్తున్న దేశంలో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్య దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆర్థిక ఫలితాలు అదరహో అనిపించాయి. 2017-18 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.9,423 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని (ప్రతిషేరుకు రూ.16 చొప్పున) నమోదు చేసుకున్నది. ఒక త్రైమాసికంలో ఇంతటి స్థాయిలో లాభాలను ఆర్జించడం కంపెనీ చరిత్రలో ఇదే తొలిసారి. పెట్రోకెమికల్స్ వ్యాపారం అంచనాలకు మించి వృద్ధిని నమోదు చేసుకోవడం, జియో లాభాల్లోకి రావడం ఇందుకు కలిసొచ్చిందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.7,523 కోట్ల (ప్రతిషేరుకు రూ.12.8)తో పోలిస్తే 25.1 శాతం వృద్ధిని కనబరిచింది. సెప్టెంబర్-డిసెంబర్ మధ్యకాలానికి కంపెనీ ఆదాయం 30.5 శాతం పెరిగి రూ.1,09,905 కోట్లకు చేరుకుంది. పెట్రోకెమికల్ ద్వారా రూ.33,726 కోట్ల ఆదాయం సమకూరగా.. ఆయిల్ అండ్ గ్యాస్ విభాగం నుంచి రూ.1,631 కోట్లు లభించాయి. ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనరీ కాంప్లెక్స్ కలిగిన సంస్థకు గత త్రైమాసికంలో బ్యారెల్ క్రూడాయిల్‌ను శుద్ధి చేయడం ద్వారా 11.6 డాలర్ల ఆదాయం సమకూరినట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. అంతక్రితం ఇది 10.8 డాలర్లుగా ఉన్నది. జూలై-సెప్టెంబర్‌లో వచ్చిన 12 డాలర్లతో పోలిస్తే మాత్రం తగ్గింది. రిఫైనింగ్, మార్కెటింగ్ వ్యాపారం ద్వారా సమకూరిన నికర లాభం రూ.6,194 కోట్ల నుంచి రూ.6,165 కోట్లకు పడిపోయింది. ఈ సందర్భంగా ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ మాట్లాడుతూ.. పెట్రోకెమికల్ వ్యాపారం రికార్డుస్థాయికి చేరుకోవడం, నూతనంగా ప్రారంభమైన జియో కూడా లాభాల బాట పట్టడం ఇందుకు దోహదం చేశాయన్నారు. వరుసగా 12 త్రైమాసికాలుగా రిఫైనింగ్ మార్జిన్స్ రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నదని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. పెట్రో కెమికల్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడానికి భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. డిసెంబర్ 31 నాటికి కంపెనీ అప్పు రూ.2,13,206 కోట్లకు తగ్గగా.. ఇదే సమయంలో రూ.78,617 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.09 శాతం పెరిగి రూ.929.35 వద్ద స్థిరపడింది.

రిలయన్స్ రిటైల్ దూకుడు

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన అనుబంధ సంస్థయైన రిలయన్స్ రిటైల్ ఆర్థిక ఫలితాల్లో దూకుడును ప్రదర్శించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 81.98శాతం ఎగిసి రూ.606 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇది రూ.333 కోట్లుగా ఉన్నది. ఆదాయం విషయానికి వస్తే రెండు రెట్లు పెరిగి రూ.18,798 కోట్లుగా నమోదైంది. గడిచిన మూడు నెలల్లో సంస్థ కొత్తగా 72 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం అవుట్‌లెట్లు 3,751కి చేరుకున్నాయి.

క్లౌడ్ మార్కెట్ భారీ వృద్ధి: ఆకాశ్

దేశీయ పబ్లిక్ క్లౌడ్ మార్కెట్ భారీ వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, 2020 నాటికి 53 శాతం వృద్ధితో 400 కోట్ల డాలర్లకు చేరుకోనున్నదని రిలయన్స్ జియో డైరెక్టర్ ఆకాశ్ అంబానీ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో పబ్లిక్ క్లౌడ్ మార్కెట్ 260 కోట్ల డాలర్లకు చేరుకోనున్నదని ఇండియా డిజిటల్ ఓపెన్ సమ్మిట్‌లో ఆయన పేర్కొన్నారు. గార్ట్‌నర్ అంచనా ప్రకారం గతేడాది ఇది 181 కోట్ల డాలర్లుగా ఉన్నది.

లాభాల్లోకి జియో



టెలికం రంగంలో ప్రభంజనం సృష్టించిన రిలయన్స్ జియో తొలిసారిగా లాభాలను ప్రకటించింది. గడిచిన త్రైమాసికానికిగాను సంస్థ రూ.504 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. పూర్తిస్థాయిలో టెలికం సేవలు ప్రారంభించిన రెండో త్రైమాసికంలోనే లాభాలను నమోదు చేసుకోవడం విశేషం. సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.271 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఇతర టెలికం కంపెనీలు నష్టాలను మూటగట్టుకుంటే జియో మాత్రం లాభాల బాట పట్టింది. కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 11.9 శాతం పెరిగి రూ.6,879 కోట్లకు చేరుకుంది. డిసెంబర్ 31 నాటికి కంపెనీ 16.01 కోట్ల మంది వినియోగదారులను కలిగివున్నది. జియో వ్యాపారాన్ని సరైన దిశలో నడుపడానికి వినూత్న పథకాలు ప్రవేశపెట్టడం వల్లనే లాభాల్లోకి మళ్లినట్లు ముకేశ్ అంబానీ వెల్లడించారు. ప్రజల జీవన ప్రమాణాలను మార్చివేసిన జియో.. భవిష్యత్తులో మరిన్ని నూతన పథకాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు.

విదేశీ మొబైళ్లు మరింత ప్రియం!

బడ్జెట్‌లో దిగుమతి సుంకాల పునర్ వ్యవస్థీకరణ.. 'డిజిటల్ ఇండియా'కు ఊతం?

న్యూఢిల్లీ, జనవరి 19:



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'డిజిటల్ ఇండియా'కు ఈసారి సార్వత్రిక బడ్జెట్‌లో మరింత ఊతం లభించడం ఖాయంగా కనిపిస్తున్నది. కస్టమ్స్ పన్నులను పునర్ వ్యవస్థీకరించడం ద్వారా ప్రభుత్వం ఈ పని చేయనున్నట్లు తెలుస్తున్నది. ఇదే గనుక జరిగితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే హై-ఎండ్ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు మరింత ప్రియమవుతాయి. ప్రస్తుతం సుంకాలు లేకుండా దిగుమతి చేసుకునేందుకు అనుమతిస్తున్న ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, కెమెరా మాడ్యూళ్లు, డిస్‌ప్లేల్లాంటి విడిభాగాలపై ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో కనీస సుంకాలను విధించే అవకాశాలు చాలా మెండుగా ఉన్నాయి. దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పరిధిలో కస్టమ్స్ సుంకం మాత్రమే మిగిలి ఉన్నది. దేశాన్ని అసెంబ్లింగ్ (విడిభాగాలను దిగుమతి చేసుకుని వస్తువులను తయారుచేసే) కేంద్రంగా కాకుండా ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా మార్చాలని మోదీ సర్కారు ఆకాంక్షిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మొబైల్ ఫోన్లపై గతేడాది జూలై 1వ తేదీన 10 శాతం కనీస కస్టమ్స్ సుంకాన్ని విధించిన ప్రభుత్వం.. డిసెంబర్ 14వ తేదీన ఆ సుంకాన్ని 15 శాతానికి పెంచింది. అయితే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కస్టమ్స్ సుంకాన్ని మినహాయిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం ఎంతవరకు సమర్థనీయమని పన్ను నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

జీవిత, ఆరోగ్య బీమాకు ప్రోత్సాహకాలు?

ఇదిలావుంటే, దేశంలో బీమా రంగాన్ని విస్తరించి ఎక్కువ మందిని జీవిత, ఆరోగ్య బీమా పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో ప్రజలకు కొన్ని రాయితీలను ప్రకటించే అవకాశం ఉన్నది. కనీసం బీమా పెట్టుబడులకు పన్నుల పరంగా ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలను అందజేయాలని, జీఎస్టీ నుంచి ఇన్సూరెన్స్ పాలసీలను మినహాయించాలని బీమా రంగం కోరుతున్నది. కుటుంబాలకు సామాజిక భద్రతను కల్పించేందుకు ఎంతో అవసరమైన జీవిత బీమా కు ఇంతకుముందు ఆదా యం పన్ను చట్టంలోని సెక్షన్ 80సీలో ప్రత్యేకమైన స్థానం ఉండేదని, అయితే ప్రభు త్వం ఇప్పుడు ఈ సెక్షన్‌లో ఎన్నో ఉత్పత్తులకు చోటు కల్పించడంతో జీవిత బీమాకు ప్రాధాన్యత క్రమేణా తగ్గుతున్నదని బజాజ్ క్యాపిటల్ సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ బజాజ్ విచారాన్ని వ్యక్తం చేశారు. దేశంలో బీమా రంగం సరిగా విస్తరించకపోవడం, మొత్తం జనాభాలో ఎంతో మందికి జీవిత, ఆరోగ్య బీమా రక్షణ లేదన్నది కఠోర వాస్తవం. ఆ సదుపాయాలతో ఇటువంటి వారికి సామాజిక భద్రతను కల్పించేందుకు ప్రత్యేక పన్ను రాయితీలు ఎంతగానో తోడ్పడతాయని, కనుక దీనిపై ప్రభుత్వం పరిశీలన జరిపి బడ్జెట్‌లో తగిన చర్యలను ప్రకటించాలని బీమా రంగ నిపుణులు కోరుతున్నారు.

ఐదు రోజుల్లో 919 పాయింట్లు

ఈ వారంలో సెన్సెక్స్ పెరిగిన తీరు

ముంబై, జనవరి 19: స్టాక్ మార్కెట్లు భారీగా పుంజుకున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి ఆకాశమే హద్దుగా పెరుగుతున్న బీఎస్ఈ సెన్సెక్స్ వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి మరో ఉన్నత శిఖరానికి చేరుకుంది. బ్లూచిప్ కంపెనీ ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండటం, మరిన్ని ఉత్పత్తులపై పన్నును తగ్గించాలని తాజాగా జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం మార్కెట్లకు మరింత బూస్ట్ నిచ్చింది. దీంతో సెన్సెక్స్ 251.29 పాయింట్లు పెరిగి 35,511.58 రికార్డు స్థాయికి చేరుకోగా.. నిఫ్టీ కూడా మరో 77.70 పాయింట్లు బలపడి 10,894.70 వద్ద స్థిరపడింది. గడిచిన ఏడు వారాలుగా లాభాల్లో ముగిసిన సూచీ ఈ వారంలోనూ మరింత లాభపడింది. సెన్సెక్స్ 919.19 పాయింట్లు లేదా 2.65 శాతం, నిఫ్టీ 213.45 పాయింట్లు లేదా 1.99 శాతం చొప్పున లాభపడ్డాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడం సూచీలకు మరింత కిక్కునిచ్చిందని మార్కెట్ విశ్లేషకులు వెల్లడించారు. రంగాల వారీగా చూస్తే బ్యాంకింగ్ రంగ సూచీ 1.52 శాతం, రియల్టీ 1.26 శాతం, మౌలిక 1.19 శాతం, పీఎస్‌యూ 1.06 శాతం, క్యాపిటల్ గూడ్స్, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఇంధనం, హెల్త్‌కేర్, ఎఫ్‌ఎంసీజీ, ఐటీ, ఆటో రంగాలకు చెందిన షేర్లు లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్ అత్యధికంగా 4.68 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. యెస్‌బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐటీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, కొటక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ, మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, విప్రో, భారతీ ఎయిర్‌టెల్, కోల్ ఇండియా, హెచ్‌యూఎల్‌లు రెండు శాతంకు పైగా మార్కెట్ వాటాను పెంచుకున్నాయి.

ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ బోర్డు చైర్మన్‌గా మన్వానీ



హైదరాబాద్: ప్రముఖ ఎఫ్‌ఎంసీజీ రంగ సంస్థ హిందుస్థాన్ యునీలీవర్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న హరీష్ మన్వానీ.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) ఎగ్జిక్యూటివ్ బోర్డు నూతన చైర్మన్‌గా నియమితులయ్యారు. ఏప్రిల్ 1 నుంచి ఈ నియామకం అమలులోకి రానున్నది. ఏప్రిల్ 2011 నుంచి చైర్మన్‌గా వ్యవహరించిన ఆదీ గోద్రేజ్ స్థానాన్ని మన్వానీ భర్తీచేయనున్నారు. ఐఎస్‌బీకి నాయకత్వం వహించనుండటం గొప్పగా భావిస్తున్నట్లు, బోర్డు సభ్యులు, డీన్‌ల సహకారంతో మరో ఉన్నత శిఖరాలకు చేర్చడానికి కృషి చేయనున్నట్లు మన్వానీ తెలిపారు.

మేడ్చల్‌లో సన్‌రియో ఎల్ ఈడీ యూనిట్

- రూ.20 కోట్లతో ఏర్పాటు చేయనున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 19: రాష్ర్టానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ సంస్థ సన్‌రియో.. హైదరాబాద్‌కు అత్యంత సమీపంలోని మేడ్చల్ వద్ద ఎల్‌ఈడీ అసెంబ్లింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. రూ.20 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్ వచ్చే ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జీ వేణు ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా 100 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామిక ప్రగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లనే ఇక్కడే యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, భవిష్యత్తులో నోయిడాలో ఉన్న ప్లాంట్‌ను కూడా ఇక్కడికి తరలించే అవకాశం ఉన్నదని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం సంస్థ రూ.6 వేలు మొదలుకొని రూ.1.19 లక్షల వరకు ధర కలిగిన 16-65 అంగుళాల లోపు పలు రకాల ఎల్ ఈడీ టీవీలను విక్రయిస్తున్నది.

విప్రో లాభాల్లో క్షీణత

- రూపాయి మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ, జనవరి 19: దేశంలో మూడో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ విప్రో నిరాశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్ 31తో ముగిసిన మూడు నెలల్లో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 8.4 శాతం క్షీణించి రూ.1,931.3 కోట్లకు పరిమితమైంది. భారతీయ అకౌంటింగ్ ప్రమాణాలకు లోబడి అంతక్రితం ఏడాది ఇదే కాలానికి రూ.2,109.6 కోట్ల లాభాన్ని గడించింది. సమీక్షకాలంలో రూ.13,669 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. మూడో త్రైమాసికంలో 2.014-2.054 బిలియన్ డాలర్ల స్థాయిలో ఆదాయం ఉంటుందని అంచనావేసిన స్థాయిలోనే నమోదైంది. ప్రస్తుత త్రైమాసిక విషయానికి వస్తే ఆదాయం 2.033-2.073 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉండనున్నదని అంచనావేస్తున్నది. క్లయింట్‌కు సంబంధించి రూ.317.5 కోట్లు అదనంగా నిధులు వెచ్చించాల్సి రావడంతో సంస్థ ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపిందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను మధ్యంతర డివిడెండ్‌గా రూ.1ని చెల్లించనున్నట్లు బోర్డు ప్రకటించింది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలతోపాటు హెల్త్‌కేర్ విభాగాల్లో మెరుగైన ప్రదర్శనగావించినట్లు విప్రో సీఈవో, బోర్డు సభ్యుడు అబిదలి జెడ్ నీముచ్‌వాలా తెలిపారు. కంపెనీకి వచ్చిన మొత్తం ఆదాయంలో డిజిటల్ రంగం వాటా 25 శాతంగా ఉందన్నారు. మూడో త్రైమాసికం ముగిసేనాటికి కంపెనీలో 1,62,553 సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని మొత్తం 72 మున్సిపాల్టీల్లో వ్యర్థాల సేకరణ నిమిత్తం ఆటో ట్రాలీల కొనుగోలుకు రుణ సాయాన్ని అందించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం స్వామినాథన్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ టీకే శ్రీదేవిలను ఈ చిత్రంలో చూడవచ్చు.

హెచ్‌సీఎల్ లాభం 2,194 కోట్లు

- రూ.2 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ, జనవరి 19: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను రూ.2,194 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించినట్లు ఐటీ దిగ్గజాల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వెల్లడించింది. 2016-17 ఏడాది ఇదే కాలానికి నమోదైన రూ.2,070 కోట్లతో పోలిస్తే 6 శాతం వృద్ధి కనబరిచింది. ఆదాయం విషయానికి వస్తే ఏడాది ప్రాతిపదికన 8.4 శాతం ఎగిసి రూ.12,808 కోట్లకు చేరుకుంది. కరెన్సీల రూపంలో మెరుగైన వృద్ధిని నమోదు చేసుకున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్, సీఈవో విజయకుమార్ తెలిపారు. గడిచిన త్రైమాసికంలో 20 అతిపెద్ద ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పిన ఆయన..ఈ వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు. ప్రతిషేరుకు రూ.2 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది

22,834 హోండా కార్లు వెనక్కి



న్యూఢిల్లీ, జనవరి 19: జపాన్‌కు చెందిన కార్ల తయారీ దిగ్గజం హోండా.. 22,834 యూనిట్ల అకార్డ్, సిటీ, జాజ్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ పరిశీలనలో భాగంగా ఈ మూడు మోడళ్లకు చెందిన ఎయిర్‌బ్యాగ్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 2013లో తయారైన తకాట ప్యాసింజర్ ముందు ఎయిర్‌బ్యాగ్ ప్రమాదం జరిగినప్పుడు తెరుచుకోవడం లేదని గుర్తించినట్లు తెలిపాయి. రీకాల్ చేస్తున్న వాటిలో 510 యూనిట్ల ప్రీమియం సెడాన్ అకార్డ్ కార్లు ఉండగా.. 22,084 యూనిట్ల సిటీ, 240 యూనిట్ల జాజ్ ఉన్నాయి. దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న డీలర్ల వద్ద ఎయిర్‌బ్యాగ్‌ను దశలవారీగా ఉచితంగా రీప్లేస్‌మెంట్ చేసుకోవచ్చునని వినియోగదారులకు సూచించింది.

రాష్ట్ర మార్కెట్లోకి ఆడీ క్యూ5

- ధర రూ.53.25 లక్షలు



హైదరాబాద్, జనవరి 19: జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ ఆడీ.. దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన ఎస్‌యూవీ క్యూ5ను రాష్ట్ర మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. హైదరాబాద్ షోరూంలో ఈ కారు ధరను రూ.53.25 లక్షలుగా నిర్ణయించింది. 2.0 టీడీఐ ఇంజిన్‌తో రూపొందించిన ఈ కారు 218 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. కేవలం 7.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నదని ఆడీ హైదరాబాద్ ఎండీ రాజీవ్ సంఘ్వీ చెప్పారు. గతేడాది తెలుగు రాష్ట్రాల్లో 510 యూనిట్లను విక్రయించామని, ఈ సారి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

బీఎస్ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

Reilelec 218.0(208.0)100
A P Paper 357.95(381.1)39107
Ace Software Exports 26.0(25.0)2058
Aci Infocom 7.89(8.3)1
Aditya Ispat 8.2(7.9)4000
Aditya Spin 10.0(10.01)405
Agro Tech Foods 710.8(720.6)1922
Aishwarya Telcom 10.56(11.15)46416
Alphageo 907.35(926.3)4482
Alufluoride 128.95(132.7)11986
Amara Raja 832.4(850.0)29439
Andhra Bank 55.7(56.95)254259
Andhra Cements 13.39(13.99)57949
Andhra Petroch 63.05(63.1)369510
Andhra Sugars 654.9(664.2)21397
Anjani Portl 242.15(255.25)734
Astra Micro 115.8(119.2)121848
Aurobindo Phar 645.85(658.7)154095
Avantel 499.75(526.05)6963
Avanti Feeds 2433.55(2473.65)11008
Avon Organics 18.59(18.11)48830
B N Rathi Securities 48.5(46.95)11032
Balaji Amines 691.35(708.0)21908
Bambino Agro 310.55(323.0)4107
Bartronics India 14.65(14.93)37202
Bgr Energy Systems 136.25(143.15)44059
Bhagiradha Chem 321.0(336.55)3831
Bhagyaind 44.3(47.45)13908
Bhagyanagar W. 29.05(30.0)5530
Bnr Udyog 30.45(30.7)660
Brilliant Securities 16.98(17.87)83464
Cambridge Tech Enter 98.9(100.9)17709
Ccl Products 287.15(293.35)7767
Celestial Labs 19.1(19.75)25082
Cil Securities 35.1(37.0)2604
Color Chips 43.65(44.5)6367
Coromandel Fert 556.6(556.8)32586
Country Club 16.75(17.45)73198
Cubex Tubings 27.5(28.0)3140
Cybermate Inf. 3.76(3.89)98553
Danlaw Tech. 85.0(88.9)7450
Deccan Cements 603.6(623.2)793
Denisons Hyd 1139.95(1170.0)527
Dhan Roto Sp 40.1(40.15)9953
Diamond Power Infra20.25(20.45)55569
Divi's Lab 1086.9(1104.6)27763
Divyashakti Gr 110.2(116.0)2425
Dolphin Med 1.85(1.88)100
Dr Reddy`s Lab 2465.65(2489.4)41922
Empee Sugars 4.81(5.06)29806
Everest Org 160.3(163.3)1499
Facor Alloys 3.78(3.89)142534
Fenoplast 79.85(82.65)1270
Firstobj 15.25(15.5)4458
Fortune Info 103.95(104.7)14710
Four Soft 96.95(103.9)7460
Fourth Gen Info 1.96(1.96)15
Gati 139.4(147.9)504283
Gayatri 10.34(10.55)91149
Gayatri Projects 213.45(214.55)60328
Gayatribi 9.88(9.41)1000
Gennex 5.06(5.42)346448
Gmr Infra 22.75(24.1)13455584
Godavari Drugs 37.95(39.5)6814
Golden Carpets 5.16(5.1)11
Goldinfra 213.55(228.8)59990
Goldstone Tech 17.95(18.65)19850
Gowra Lea & Finance 24.0(22.95)101
Granules Ind 136.05(139.85)159954
Gss America Info 32.85(34.25)18631
Gulf Oil Corp 623.55(641.2)1489
Gvk Pwr 23.1(24.3)3141786
Hbl Power 64.3(67.85)272847
Heritage Food 804.05(808.55)3340
Hind Fluro 14.89(14.75)14600
Hindustan Bio Sciences 0.54(0.52)200
Hyderabad Ind 1536.65(1599.1)4064
I V R Cons 5.99(6.3)336738
I.c.s.a. 5.81(6.11)26031
Incap 116.45(116.9)1708
Infotech Ent 580.95(589.5)14554
Intensive Air Systems 0.5(0.48)45900
Invinex Lab 108.5(106.4)1
Ivrcl Infrastruc 5.99(6.3)336738
K C P 150.15(150.05)57118
Kabsons Ind 9.99(10.19)3501
Kakatiya Cement 391.6(404.55)14190
Kallam Spinning 22.7(23.65)33524
Kaveri Seed Com 511.95(521.55)75703
Kernex Mic. 60.05(63.2)49406
Knr Constructions 306.8(310.7)16300
Krebsbio 146.85(152.2)5505
Lanco Ind 396.5(407.9)29027
Lanco Infratech 2.15(2.23)14150786
Livewell Home Fin 72.5(79.15)3662
Lokesh Mach 70.8(73.65)52196
Lotus Chocolate 41.9(38.1)9923
Madhucon Projects 33.75(34.75)44520
Maytas Infra 48.75(50.1)10442
Mhril 363.65(374.15)5345
Mic Electronics 9.07(9.44)65888
Moldtek 71.8(74.9)15615
Moschip Semi 40.8(42.55)144737
Msr India Ltd 39.5(40.15)19504
N C L Ind 279.25(272.55)96693
Nagarjuna Agri 57.15(59.8)40078
Nagarjuna Con 123.2(129.65)472796
Natco Pharma 1005.75(1020.65)13784
National Min 143.85(149.5)617879
Nbventure 167.4(170.2)123522
Neha International 8.7(8.75)50709
Neha International Ltd. 8.7(8.75)50709
Neocure Thera 4.67(4.45)54278
Nettlinx 89.55(91.0)92943
Neuland Lab 873.8(887.75)3623
Niharinf 14.5(14.49)554
Nile 968.4(961.4)17887
Oil Country 54.15(57.75)17625
P L Enterprise 2.9(2.95)200
P.m. Telelinnks 2.3(2.3)3105
Padmalaya Tel 5.98(6.18)21792
Pankaj Polymers 20.3(19.4)506
Panyam Cem 61.55(62.2)33267
Peeti Securities 10.29(10.83)50
Pennar Ind 64.9(66.95)159808
Pflinfotc 11.72(12.33)4463
Phaarmasia 25.1(26.2)80
Phyto Chem 70.4(74.15)15592
Pitti Lamin 96.15(98.35)23226
Pokarna 227.0(230.6)7243
Prajay Eng 16.73(17.61)133048
Premier Expl 444.2(454.85)4603
Prism Cement 139.5(144.95)462286
Rain 419.1(440.95)698956
Raj Packaging 40.25(41.05)6441
Rajvir Industries 44.5(42.4)112
Ram Informatics 40.0(40.2)1260
Regency Ceramic 8.05(8.4)708
Restile Ceramics 8.95(8.87)9174
Roopa Industries 14.43(14.16)28
Rubra Medicaments 4.99(4.91)7756
Sagar Cements 1070.8(1044.2)6275
Sai Wires India 2.01(2.05)7021
Salguti Plast 16.06(15.3)3110
Samkrg Pistons 340.6(344.05)8842
Sampre Nutritions 85.5(84.4)10907
Sanghi Ind 135.55(129.0)131886
Sanjeevni Industries 26.55(26.8)19710
Sark Sys 67.95(68.45)228456
Sathavahana Ispat 31.8(34.25)40943
Saven Tech23.6(23.15)7301
Sibar Auto 13.94(13.28)931
Sks Microfinance 1003.35(999.1)69977
Sms Pharm 100.75(102.3)8146
Softpro Sys 6.07(5.99)107
Softsol India 44.0(45.6)100
Southern Mag & Chem 34.0(35.75)900
Southern Online Bio Tech 4.4(4.32)58245
Sr Ray Alkalies 70.6(74.5)622487
Sree Rayalaseema 215.6(221.45)2225
Srinivasa Shipp 88.2(91.15)15273
Starchik Sp 23.3(23.75)400
Steel Exchange India 35.55(37.3)54300
Sujana 1.16(1.22)223863
Sujana Towers 4.94(4.96)11761
Sujanametal 1.66(1.74)104782
Surana Telecom 6.04(6.11)29033
Suryaamba 70.05(71.3)17271
Suryachakra Power Corp 1.62(1.7)140259
Suryalak Cott 95.55(101.05)3095
Suryalata Spin 178.4(182.4)6107
Suryavanshi Spin 7.98(7.77)35
Suvarna Cem 176.25(172.8)431
Suven 200.45(204.15)113825
Taj Gvk 181.9(174.25)189763
Tanla Solutions 38.8(40.35)192482
Tci 1010.0(1004.0)7
Tci Fin 27.3(29.05)40413
Transcorp Inter42.45(44.65)21548
Transgene Biotek 2.49(2.62)21121
Transport Co 279.4(284.0)4766
Trendy Knitwear 0.28(0.27)700487
Tyche 135.95(140.15)5832
Unisocks 3.25(3.3)12663
Usher 8.88(8.74)16845
V & K Softech 4.28(4.5)100
V B C Ferro 51.0(48.6)9294
V S T Ind 3030.4(3126.7)367
Vamshi Rubber 52.8(52.0)2689
Viceroy Hotels 19.15(19.65)143535
Vijay Textiles 54.55(57.4)70356
Vimta Labs 173.4(176.3)9462
Virat Crane 45.8(45.35)18878
Virnichiq 130.4(135.25)108649
Visaka Ind 773.9(795.55)50446
Vista Pharma 47.0(46.95)62726
Vivmed Labs 96.2(101.75)138381
Vivo Bio Tech 51.05(51.3)4266
Vjil Consulting 18.5(18.8)2795
Vmf Softech 107.45(111.25)11211
Waterbase 319.25(334.9)220626
Xl Energy Ltd 4.46(4.69)12791
Ybrant Digital 7.28(7.66)346614
Zen Tech127.9(135.65)190681

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
ఫారం - సి
(ప్రకటన)

(చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం 10 ఎ మినహాయింపు అనుసరించి)
(నిబంధన 6/12 చూడుము)

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి1/4387/17 — తేది: 12-12-2017
ఫైల్ నెం. సి/849/2017 — తేది: 06-12-2017
గెజిట్ నెం. 124/2017 — తేది: 12-12-2017

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలము వెంకటాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.34-02 3/4 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద డిస్ట్రిబ్యూటరీ ఓ.టి.నెం.1 గ్రావిటీ కెనాల్ కి.మీ. 0.800 నుండి కి.మీ. 3.600 వరకు ప్రధాన కాలువ కోసం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూ సేకరణ ప్రకటన జారీ చేయనైనది.

భూ సేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం 2013 (నెం. 30/2013)లోని సెక్షన్ 6(2) మరియు 10(4) ననుసరించి మినహాయించిన పరిధిలో ఉన్నందున చాప్టర్-2లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్-3లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు. రిక్విజిషన్ అథారిటీ లేఖ నెం. EE/KP/BNGR/DIV3/489 తేది: 16-12-2016ను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ లెక్కింపు (Environment Impact Assessment) చేయబడనది అని తెలిపినారు. కావున చట్టం 30/2013 లోని సెక్షన్ 6(2) ప్రకారం సామాజిక ప్రభావ లెక్కింపు (Social Impact Assessment)ను మినహాయించనైనది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలము వెంకటాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ. 34-02 3/4 గుంటల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: వెంకటాపూర్ మండలం: తుర్కపల్లి జిల్లా: యాదాద్రి భువనగిరి
కాలువ: కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద డిస్ట్రిబ్యూటరీ ఓ.టి. నెం.1 గ్రావిటీ కెనాల్
కి.మీ. 0.800 నుండి 3.600 వరకు

క్రమ సంఖ్య	సర్వే నం.	భూమి విధం (పట్టా/ప్రభుత్వ/ఇనాం)	భూమి రకం ఖుష్కి/తరి	భూ సేకరణ చేయు విస్తీర్ణం	పట్టాదారుని పేరు తండ్రి/భర్త పేరు	అనుభవదారుని పేరు తండ్రి/భర్త పేరు	భూమి పై ఉన్న చెట్లు రకం/నిర్మాణం రకం/బోరు/ఇతరములు	భూమి సరిహద్దులు ఉ	ద	ప	తూ
1	46	పట్టా	ఖుష్కి	0-30	M/s.బి.ఈ.అనిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ డా. రేణుక దాట్ల	M/s.బి.ఈ.అనిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ డా. రేణుక దాట్ల		45	91	47	గ్రా.స.హ.
					కల్లూరి నరసింహారెడ్డి తండ్రి కిస్టా రెడ్డి	కల్లూరి వెంకటరెడ్డి తండ్రి కిస్టా రెడ్డి					
					కల్లూరి వెంకట రెడ్డి తండ్రి కిస్టా రెడ్డి	కల్లూరి వెంకట రెడ్డి తండ్రి కిస్టా రెడ్డి					
					కల్లూరి అశోక్ రెడ్డి తండ్రి కిస్టా రెడ్డి	కల్లూరి అశోక్ రెడ్డి తండ్రి కిస్టా రెడ్డి					
					కల్లూరి వెంకట నరసింహా రెడ్డి తండ్రి రాజిరెడ్డి	కల్లూరి వెంకట నరసింహా రెడ్డి తండ్రి రాంరెడ్డి					
					కల్లూరి యశోదమ్మ భర్త రాంరెడ్డి	కల్లూరి యశోదమ్మ భర్త రాంరెడ్డి					
						పోడి వివరములు					
						కల్లూరి యశోదమ్మ భర్త రామిరెడ్డి (0-15)					
						కల్లూరి వెంకట నరసింహా రెడ్డి తండ్రి రాజిరెడ్డి (0-15)					
2	77	పట్టా	ఖుష్కి	1-29 1/4	బదావత్ మంగ్యా తండ్రి ఫత్యా	బదావత్ మంగ్యా తండ్రి ఫత్యా		179	78	91	91
					బదావత్ హీమ్లా	బదావత్ హీమ్లా					
3	78	పట్టా	ఖుష్కి	1-31 1/2	బదావత్ మంగ్యా తండ్రి ఫత్యా	బదావత్ మంగ్యా తండ్రి ఫత్యా		77	91	119	91
4	80	పట్టా	ఖుష్కి	1-12 1/2	గుంటి అయిలయ్య	గుంటి అయిలయ్య		91	91	91	82
5	81	పట్టా	ఖుష్కి	0-09	[illegible]	[illegible]		91	92	91	82
6	82	పట్టా	ఖుష్కి	1-11 1/4	గుంటి రాజమ్మ	గుంటి రాజమ్మ		91	91	91	91
7	90	పట్టా	ఖుష్కి	1-32	డా. రేణుక దాట్ల	డా. రేణుక దాట్ల		55	89	91	91
						దాట్ల రేణుక భర్త విజయ్ కుమార్ (2-10)					
						పాపిరెడ్డి తండ్రి రాంరెడ్డి (0-11)					
						శ్రీనివాస రెడ్డి తండ్రి రాంరెడ్డి (0-11)					
8	91	ప్రభుత్వ భూమి	ఖుష్కి	16-24 3/4	కల్లూరి జనార్ధన్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి	కల్లూరి జనార్ధన్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి		47	109	89	గ్రా.స.హ
					కల్లూరి అనంతరెడ్డి తండ్రి రామిరెడ్డి	కల్లూరి అనంతరెడ్డి తండ్రి రామిరెడ్డి					
					కుమ్మరి శివమ్మ భర్త నర్సయ్య	కుమ్మరి శివమ్మ భర్త నర్సయ్య					
					శినురి మైసయ్య తండ్రి బాలయ్య	శినురి మైసయ్య తండ్రి బాలయ్య					
					గుంటి రాములు	గుంటి రాములు					
						నునవాత్ లోక్య తండ్రి లాలూ (0-02 ½)					
						నంద్యా తండ్రి లోక్య (0-02 ¾)					
						రాములు తండ్రి లోక్య (0-02 ¾)					
9	119	పట్టా భూమి	ఖుష్కి	2-06	నునావత్ నరసింహ తండ్రి పాన్యా	నునావత్ నరసింహ తండ్రి పాన్యా		179	118	179	91
					నునావత్ నంద్యా తండ్రి టీక్యా	నునావత్ నంద్యా తండ్రి టీక్యా					
						పోడి వివరములు					
						నునావత్ తెజ్యా తండ్రి పాన్యా (0-24 ¾)					
						నూనవత్ నరసింహ తండ్రి పాన్యా (0-24 ½)					
						భూక్యా శంకర్ తండ్రి శంకర్ (0-12 ¼)					
						భూక్యా రాములు తండ్రి పట్య (0-12 ¼)					
10	121	ప్రభుత్వ భూమి	ఖుష్కి	0-31.5	నునవత్ వాల్య తండ్రి పాచ్యా	నునవత్ వాల్య తండ్రి పాచ్యా		122	101	324	103
					నునావత్ సందర్ తండ్రి పాచ్యా	నునావత్ సందర్ తండ్రి పాచ్యా					
					దిరావత్ సర్జన్ తండ్రి భిమ్లు	దిరావత్ సర్జన్ తండ్రి భిమ్లు					
					సునావత్ బిచ్చా తండ్రి వీరన్న	సునావత్ బిచ్చా తండ్రి వీరన్న					
					భద్రగాని భాగ్యమ్మ	భద్రగాని భాగ్యమ్మ					
						పోడి వివరములు					
						నునావత్ శంకర్ తండ్రి లక్యా (0-06 ¾)					
						నూనవత్ చంద్రయ తండ్రి లక్యా (0-06)					
						నూనవత్ పట్యా తండ్రి లక్య (0-06)					
						నూనావత్ బాల్య తండ్రి లక్యా (0-06 ¾)					
						నూనవత్ లక్ష్మన్ తండ్రి లక్యా (0-06)					
11	122	పట్టా భూమి	ఖుష్కి	2.19	నునావత్ లక్ష్మన్ తండ్రి పాచ్యా	నునావత్ లక్ష్మన్ తండ్రి పాచ్యా		179	121	124	120
					నునావత్	నునావత్					
						నునావత్ టిక్య తండ్రి లోక్యా (0-03 3/4)					
						నునావత్ నరసింహ తండ్రి పాన్య (0-03 3/4)					
12	123	పట్టా భూమి	ఖుష్కి	0-35	భూక్యా పత్య తండ్రి లోక్యా	భూక్యా పత్య తండ్రి లోక్యా		179	122	122	122
					భూక్యా లక్ష్మ తండ్రి లోక్యా	భూక్యా లక్ష్మ తండ్రి లోక్యా					
					భూక్యా నంద్యా తండ్రి లోక్యా	భూక్యా నంద్యా తండ్రి లోక్యా					
					భూక్యా లక్ష్మి భర్త లోక్యా	భూక్యా లక్ష్మి భర్త లోక్యా					
						భూక్య లక్యా తండ్రి లాలూ (0-06)					
						నంద్యా తండ్రి లోక్య (0-05 3/4)					
						రాములు తండ్రి లోక్య (0-06)					
13	133	పట్టా భూమి	ఖుష్కి	0-04. 1/2	నునావత్ సావల్య భర్త లోక్యా	నునావత్ సావల్య భర్త లోక్యా		179	132	127	179
					నునావత్ భూలి భర్త దసరా	నునావత్ భూలి భర్త దసరా					
					నునావత్ బాల్య తండ్రి పన్యా	నునావత్ బాల్య తండ్రి పన్యా					
						పోడి వివరములు					
						నునవత్ టిక్య తండ్రి లోక్య (0-02 1/4)					
						నునవత్ నరసింహా తండ్రి పాన్య (0-02 1/4)					
14	324	ప్రభుత్వ భూమి	ఖుష్కి	1-06	భూక్యా పత్యా తండ్రి లోక్యా	భూక్యా పత్యా తండ్రి లోక్యా		125	గ్రా.స.హ	గ్రా.స.హ	121
					భూక్యా లక్యా తండ్రి లోక్యా	భూక్యా లక్యా తండ్రి లోక్యా					
					భూక్యా లక్ష్మి భర్త లోక్యా	భూక్యా లక్ష్మి భర్త లోక్యా					
					భూక్యా రాములు తండ్రి లోక్యా	భూక్యా రాములు తండ్రి లోక్యా					
						భూక్యా లక్ష్మన్ తండ్రి లక్యా (0-05)					
						నూనావత్ వీరన్న తండ్రి జగ్మల్ (0-20)					
				మొత్తం విస్తీర్ణం	ఎ.34-02 3/4 గు.లు						

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు రాజస్వ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, రాజస్వ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి భువనగిరి — **సం/-జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి** — **సం/-జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి**

DIPR RO No.1444/LA/PP/2017-18

ప్రపంచ ఆర్థిక సదస్సులో యోగా

న్యూఢిల్లీ, జనవరి 19: వచ్చే వారం దావోస్‌లో జరుగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా యోగా శిక్షణ తరగతులను నిర్వహించాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇలా నిర్వహించడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నాయి. ఐదు రోజులపాటు కొనసాగే ఈ సదస్సులో యోగా తరగతులు నిర్వహించడానికి యోగా గురువులను దావోస్ తీసుకెళ్లనున్నామని వివరించాయి. సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననుండటం కూడా ఇదే మొదటిసారి అని చెప్పాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తారని, పలు అంశాలపై చర్చలు కూడా ఉంటాయని తెలిపాయి.

తమిళ రచయిత వైరముత్తుకు ఊరట

చెన్నై, జనవరి 19: తమిళ పాటల రచయిత వైరముత్తుకు స్వల్ప ఊరట లభించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసుపై మద్రాస్ హైకోర్టు స్టే విధించింది. ఇటీవల ఆయన హిందూ దేవత ఆండాళ్‌ను దేవదాసిగా అభివర్ణిస్తూ ఓ వ్యాసం రాశారు. దీనిపై హిందూ వాహిని సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దీనిని సవాల్ చేస్తూ వైరముత్తు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎస్ రమేశ్ స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రాసిక్యూషన్‌ను ఆదేశించారు. తదుపరి విచారణను వచ్చే నెల 16కు వాయిదా వేశారు.

కాల్పులు జరుపుకున్న టీఎంసీ కార్యకర్తలు ఇద్దరు మృతి

కోల్‌కతా, జనవరి 19: పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతో తొమ్మిదేండ్ల బాలుడితోపాటు మరో వ్యక్తి మరణించాడు. ఈ సంఘటన గురువారం 'దక్షిణ 24 పరగణ' జిల్లాలోని బసంతి ప్రాంతంలో చోటుచేసుకుంది. రెండు గ్రూపులకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారని, దీంతో తృణమూల్ కార్యకర్త హస్నా లస్కర్(32)తో పాటు రియాజుల్ మోలా అనే బాలుడు మరణించారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారని, ఇందులో ఓ కానిస్టేబుల్ కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఓ కార్యక్రమం నిర్వహణ విషయంలో ఈ గొడవ జరిగిందని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిని అరెస్టు చేశామని చెప్పారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు.

డిగ్రీ కాలేజీల్లో 26 వరకు జిజ్ఞాస పరిశోధన పోటీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉద్దేశించిన జిజ్ఞాస పరిశోధన పోటీలను ఈ నెల 26 వరకు నిర్వహిస్తామని కళాశాలల విద్యాశాఖ ప్రకటించింది. మొత్తం 131 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. 16 రకాల సైన్స్ సబ్జెక్టులపై పరిశోధనలను ప్రదర్శిస్తున్నారని.. 2,700 మంది విద్యార్థులు జిజ్ఞాస పోటీలో పాల్గొన్నారని కళాశాలల విద్య జాయింట్ డైరెక్టర్ ఏ శ్రీరాములు తెలిపారు.

మరమగ్గ కార్మికులకూ 'పొదుపు' పథకం

ఈ నెల నుంచే అమలు.. 15వేల మందికి లబ్ధి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పవర్ లూం కార్మికులకు పొదుపు పథకం అమలుచేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే చేనేత కార్మికులకు 'నేతన్నకు చేయూత' పేరుతో సర్కార్ పొదుపు పథకాన్ని అమలు చేస్తుండగా ఈనెల నుంచి మరమగ్గ కార్మికులకు పొదుపు పథకాన్ని వర్తింప జేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15వేల మంది మరమగ్గ కార్మికులు, అనుబంధ కార్మికులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందనున్నారు. కార్మికుల కోసం రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి కే తారక రామారావు ఈ పథకాన్ని రూపొందించారు. కార్మికులు వారి నెల జీతంలో ఎనిమిదిశాతం తమ వాటాగా బ్యాంకులో జమచేస్తే ప్రభుత్వం మరో ఎనిమిది శాతం జమ చేయనున్నది. జమచేసిన మొత్తంపై బ్యాంకులు వడ్డీ చెల్లించనున్నాయి. మూడేండ్ల తర్వాత ఆ మొత్తాన్ని కార్మికులు డ్రా చేసుకోవచ్చు. కార్మికుల నెల వేతనం రూ.15వేలు మాత్రమే పరిగణించి ప్రభుత్వ తన వాటాగా నెలకు గరిష్ఠంగా రూ.1200ను జమ చేయనున్నది. మరమగ్గ కార్మికులతో పాటు అనుబంధ వీవింగ్, డైయింగ్, డిజైనింగ్, సైజింగ్, జాబర్, హెల్పర్, టెక్నీషియన్, మాస్టర్, వార్పిం గ్ కార్మికులను ప్రభుత్వం అర్హులుగా పరిగణించనున్నది. కార్మికులు జిల్లాల్లోని చేనేత, జౌళి శాఖ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

కొత్త పంచాయతీలపై కసరత్తు

- 25లోగా ప్రతిపాదనలు పంపాలి
- 2018-హరితహారం జిల్లా కార్యాచరణ
- వారంలో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఎస్పీసింగ్


శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 25వ తేదీ నాటికి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు, భూరికార్డుల ఆధునీకరణ, మిషన్ భగీరథ, హరితహారం పురోగతి, జిల్లాల్లో గణతంత్ర వేడుకల నిర్వహణపై సమీక్షించి, జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు ప్రతిపాదనల హార్డ్‌కాపీతోపాటు సాఫ్ట్‌కాపీ, మ్యాప్‌లను పంపాలన్నారు. నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుపై స్థానికులతో, ప్రజాప్రతినిధులతో చర్చించి అంగీకారం పొందాలని చెప్పారు.

మున్సిపాలిటీలలో విలీనం పరిశీలనకు అధికారులు
పట్టణీకరణ లక్షణాలున్న గ్రామాలను నగర పంచాయతీలుగా ఏర్పాటు చేసే అవకాశాలను గుర్తించడానికి తొమ్మిది మంది ప్రత్యేక అధికారులను పురపాలకశాఖ ద్వారా నియమిస్తున్నామని సీఎస్ తెలిపారు. వీరు జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులతో చర్చిస్తారని, తగు సలహాలు ఇస్తారని చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు సమీపంలో పట్టణీకరణ లక్షణాలున్న గ్రామ పంచాయతీలను విలీనం చేసే అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

కోరిన మొక్కలు అందుబాటులో ఉంచండి: సీఎస్
వచ్చే వర్షాకాల సీజన్‌లో హరితహారం కార్యక్రమ విజయవంతానికి జిల్లాస్థాయి కార్యాచరణ రూపొందించాలని సీఎస్ ఆదేశించారు. వాటిని టీజీఎఫ్ఎంఐఎస్ వెబ్‌సైట్‌లో వారంలో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు వారు కోరిన మొక్కలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్యకార్యదర్శి రజత్‌కుమార్, రహదారుల భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ, జీఏడీ ముఖ్యకార్యదర్శి అధర్‌సిన్హా, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌తివారి, ముఖ్యకార్యదర్శులు రామకృష్ణారావు, రజత్ కుమార్, వికాస్‌రాజ్, కార్యదర్శులు జ్యోతిబుద్ధప్రకాశ్, బెనహర్ దత్ ఎక్కా, సీసీఎల్‌ఏ డైరెక్టర్ వాకాటి కరుణ, పురపాలకశాఖ డైరెక్టర్ శ్రీదేవి, సీఎంవో ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, పీసీసీఎఫ్ పీకే ఝా తదితరులు కూడా పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు
జిల్లాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఎస్పీసింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరేడ్ నిర్వహణకు జాయింట్ కలెక్టర్లను సమన్వయ అధికారిగా నియమించి రిహార్సల్ నిర్వహించాలన్నారు.


శుక్రవారం సచివాలయంలోని డీ-బ్లాక్ ఫైనాన్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో గౌడ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, జీవన్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఇతర ప్రజా ప్రతినిధులు

టీటీడీపీలో మిగిలేదెవరు?

- రావుల తప్ప అందరూ జంపేనా?
- ముఖ్యనేతలంతా కర్చీఫ్‌లు వేసుకున్నారు
- సన్నిహితులతో మోత్కుపల్లి ఆవేదన



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రోజురోజుకు క్షీణిస్తూ.. శిథిలావస్థకు చేరుకుంటున్న టీటీడీపీలో మిగిలేదెవరు? నాయకులంతా వారివారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పార్టీని వీడనున్నారా? పొలిట్‌బ్యూరో సభ్యులు కూడా ఇతరపార్టీల్లో పదవులను ఖరారు చేసుకుంటున్నారా? నేతలంతా ఎవరికివారు కర్చీఫ్ వేసుకుని రిజర్వ్ చేసుకున్నారా? అనేవి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయి. సీనియర్ టీటీడీపీ నేతలంతా వారికి అనుకూలంగా ఉండే పార్టీల్లో అడ్వాన్స్‌బుకింగ్‌లు చేసుకున్నారని ప్రచారం జరుగుతున్నది. 'అందరూ వెళుతున్నారు.. నా పరిస్థితి ఏంటో అర్థం కావడంలేదు' అంటూ మోత్కుపల్లి నిరాశలో ఉన్నట్టు ఆయన అనుచరులు చెప్తున్నారు.

ఆశించింది రాకపాయే.. ఉన్నదానిపై నమ్మకం లేకపాయే
33 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో మోత్కుపల్లి ఒక దళిత నాయకుడిగా వెలుగు వెలిగి నేడు ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్నట్టు సమాచారం. ఊరిం చి ఆశలు రేపిన గవర్నర్‌గిరీ ఇక రాదని మోత్కుపల్లికి అర్థమైంది. అమరావతిలో మం చి ఇల్లు కేటాయించాలని, ఇక్కడే ఉండిపోతానని చెప్పినా చంద్రబాబు నుంచి స్పందన రాలేదట. మోత్కుపల్లి ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక కోసం ఎదురు చూస్తున్నారని వినవస్తున్నది. టీటీడీపీకి వలసల ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన చంద్రబాబు ఎలాంటి నష్టనివారణ చర్యలు తీసుకోవాలనే విషయమై సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డితో ఫోన్‌లో మంతనాలు జరిపినట్టు తెలిసింది.

పీఐబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా మారియప్పన్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పత్రికా సమాచార కార్యాలయం అదనపు డైరెక్టర్ జనరల్‌గా ఈ మారియప్పన్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన సమాచార ప్రసార మంత్రిత్వశాఖ తెలంగాణ ప్రాంత అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా కూడా వ్యవహరిస్తారు. తిరువనంతపురం పత్రికా సమాచార కార్యాలయ అదనపు డైరెక్టరుగా పనిచేస్తున్న మారియప్పన్ బదిలీపై హైదరాబాద్ వచ్చారు. రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా హైదరాబాద్ కార్యాలయ అదనపు ప్రెస్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖలో కొత్తగా ఏర్పాటుచేసిన రీజినల్ అవుట్ రీచ్ బ్యూరోకు అధిపతిగా వ్యవహరిస్తారు. క్షేత్ర ప్రచార విభాగం, దృశ్య ప్రకటనల విభాగం, గేయ, నాటక విభాగాలను కలిపి రీజినల్ అవుట్ రీచ్ బ్యూరోగా పేరు మార్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రచురణల విభాగం కూడా అడిషనల్ డైరెక్టర్ జనరల్ పరిధిలో పనిచేస్తున్నది. హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియాగా పనిచేస్తుందని, పత్రికల సర్క్యులేషన్ వెరిఫికేషన్ హైదరాబాద్ కార్యాలయం చేపడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

22 నుంచి జంతుగణన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అటవీ జంతువులను లెక్కించబోతున్నారు. దేశవ్యాప్తంగా ఈ నెల 22 నుంచి 29 వరకు పులులు, జంతుగణన చేపట్టి.. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ చర్యలు చేపడుతుంది. శుక్రవారం సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నతాధికారులు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి.. జిల్లాలవారీగా జంతుగణన ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) డాక్టర్ మనోరంజన్ భాంజా, ప్రత్యేకాధికారి శంకరణ్, పీసీసీఎఫ్ పీకే ఝా, అధికారులు పృథ్వీరాజ్, లోకేశ్ జైస్వాల్, డో్రబియల్, సునీల్‌కుమార్‌గుప్తా, తిరుపతయ్య పాల్గొన్నారు.

అయేషా హత్యకేసులో మళ్లీ దర్యాప్తు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విజయవాడ బీ ఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా హత్యకేసును మళ్లీ దర్యాప్తు చేయాలని ఏపీ పోలీసులను ఉమ్మడి హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నిర్వహించే ఈ దర్యాప్తును తామే పర్యవేక్షిస్తామని తెలిపింది. దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలని , దర్యాప్తు పురోగతిపై ఈ ఏడాది ఏప్రిల్ 20లోగా తమకు నివేదికను సమర్పించాలని ఆదేశించింది. దర్యాప్తు సందర్భంగా ఏవైనా ఒత్తిళ్లు ఎదురైతే తెలియచేయాలని కూడా సిట్‌కు హైకోర్టు స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు దర్యాప్తు చేసి అసలైన దోషులను చట్టం ముందు నిలబెట్టడంలో విఫలమైన అధికారులపై అపెక్స్ కమిటీ ద్వారా చట్టప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని నిర్దేశించింది. అయేషామీరా హత్య కేసులో పిడతల సత్యంబాబును హైకోర్టు నిర్దోషిగా ప్రకటించిన విషయం తెలిసిందే. మళ్లీ దర్యాప్తు చేయాలని ఓయూ విశ్రాంత ప్రొఫెసర్ రమా మెల్కోటే తదితరులు హైకోర్టులో పిటిషన్ వేశారు. వీటిని విచారించిన ధర్మాసనం తాజా తీర్పును వెలువరించింది.

ఉబర్ టాక్సీ బైక్‌లపై కేసులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లో శుక్రవారం లైసెన్స్ లేకుండా రోడ్డుపైకి వచ్చిన ఉబర్ సంస్థకు చెందిన నాలుగు బైక్‌లపై కేసు నమోదుచేసి సీజ్ చేసినట్టు రవాణాశాఖ జేటీసీ రమేశ్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో మొదటిసారిగా ఉబర్ సంస్థ తమ టాక్సీ బైక్‌లను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

29న సర్పంచ్‌లు, వార్డుసభ్యుల ఎన్నికలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో ఖాళీ అయిన 22 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు, 166 గ్రామ పంచాయతీ వార్డులకు ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎన్నికలు నోటిఫికేషన్‌ను విడుదల చేశామని చెప్పారు. నామినేషన్ల దాఖలు గడువు శనివారం (ఈ నెల 20వ తేదీ) వరకు ఉంటుందని తెలిపారు. 24న ఉపసంహరణ, 29న పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే ఉంటుందని, అదేరోజు ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నామని చెప్పారు.

వెయిటేజీ మార్కులపై సమగ్ర విచారణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ట్రాన్స్‌కో ఎలక్ట్రికల్ సబ్ ఇంజినీర్ పోస్టుల భర్తీలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు 20 శాతం వెయిటేజీ మార్కుల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ అవసరమని ఉమ్మడి హైకోర్టు అభిప్రాయపడింది. ఈ కేసుల విచారణను ఏ ధర్మాసనం కేటాయించాలనే ది నిర్ణయించేందుకు వాటి వివరాలను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్‌కు అందుబాటులో ఉంచాలని శుక్రవారం జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది.

9న దక్షిణాది ఆర్థికశాఖ కార్యదర్శుల సమావేశం

- హైదరాబాద్‌లో నిర్వహణకు ఏర్పాట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దక్షిణాది రాష్ట్రాల ఆర్థికశాఖ కార్యదర్శుల సమావేశాన్ని ఫిబ్రవరి 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ సమావేశానికి 15వ ఆర్థికసంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్ కూడా హాజరవుతారని సమాచారం. ఈ విషయాన్ని ఆర్థికశాఖ ఉన్నతాధికారులు అధికారికంగా నిర్ధారించనప్పటికీ విశ్వసనీయంగా తెలిసిన వివరాల ప్రకారం దక్షిణాదిరాష్ట్రాల ఆర్థికశాఖ కార్యదర్శుల సమావేశం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల కేంద్రంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

లక్షిత దాడి ఎలా జరిగిందంటే..

అప్పటి అనుభవాలను పంచుకున్న ఆర్మీ ఉన్నతాధికారులు
డాక్యుమెంటరీని రూపొందించిన హిస్టరీ టీవీ-18 చానల్

న్యూఢిల్లీ, జనవరి 19: గత ఏడాది సెప్టెంబర్ 29న భారత ఆర్మీ సర్జికల్ స్ట్రైక్స్‌తో పాక్‌కు చెందిన ఉగ్ర శిబిరాలపై పంజా విసిరిన రోజు! జమ్ముకశ్మీర్ రాష్ట్రం యూరీలోని ఆర్మీ క్యాంప్‌పై ఉగ్రవాదులు దాడి చేసి 19 మందిని పొట్టనబెట్టుకోవడంతో ప్రతీకారంగా భారత ఆర్మీ లక్షిత దాడి నిర్వహించిన సంగతి తెలిసిందే. దాడికి ముందు పరిణామాలు, సన్నద్ధతను ఆర్మీ అధికారులు 'హిస్టరీ టీవీ-18'తో పంచుకున్నారు. లక్షిత దాడి కోసం ఆర్మీ మెరికల్లాంటి సైనికులను ఎంపిక చేసి స్ట్రైక్ టీమ్-1, టీమ్-2గా విభజించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లక్షిత ప్రాంతాలను నిర్దేశించింది. సెప్టెంబర్ 27న మధ్యాహ్నం 3 గంటలకు దాడి సన్నాహాలు మొదలయ్యాయి. సెప్టెంబర్ 28న ఆర్మీ హెలికాప్టర్‌లో టీమ్-1ను ఎల్‌వోసీ సమీపంలో నిర్దేశించుకున్న ప్రాంతానికి చేర్చారు. ఈ బృందం రాత్రి 11.40 గంటలకు ఎల్‌వోసీ దాటే పనిని ప్రారంభించింది. భారత్, పాక్ సైనికులెవరికీ కంటపడని ప్రాంతం నుంచి సరిహద్దును దాటారు. అదే సమయంలో దక్షిణ ప్రాంతం నుంచి టీమ్-2 ఎల్‌వోసీని దాటింది. రెండు గంటల 20 నిమిషాల తర్వాత సెప్టెంబర్ 29 తెల్లవారుజాము 2 గంటల సమయానికి రెండు బృందాలు లక్ష్యానికి దగ్గరగా చేరుకొని నాలుగు గంటలపాటు చీకట్లోనే దాగి ఉండి ఉదయం 6 గంటల ప్రాంతంలో ఒకేసారి దాడి చేసి దేశం గర్వించే విజయాన్ని సాధించాయి. పాక్‌కు గట్టి సందేశం పంపామని లక్షిత దాడికి ప్రణాళిక రచించిన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ హూడా పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీని చానల్ ఈ నెల 22న ప్రసారం చేయనున్నది.

ఏపీలో హైదరాబాద్ రేస్‌క్లబ్‌కు అనుమతి

హైదరాబాద్/అమరావతి, నమస్తే తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో హైదరాబాద్ రేస్‌క్లబ్ ఏర్పాటుకు అనుమతిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, కర్నూలులో రేస్‌కోర్సు సెంటర్లకు ప్రభుత్వం అనుమతి మంజూరుచేసింది.

సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్


హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వైసీపీ నేత వైఎస్ జగన్ శుక్రవారం అక్రమాస్తుల కేసుల్లో విచారణకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. జగన్‌తోపాటు ఆడిటర్ విజయసాయిరెడ్డి, రాంకీ గ్రూప్ అధినేత అయోధ్యరామిరెడ్డి వచ్చారు.

మేడిన్ ఆంధ్ర తొలి డ్రోన్ కెమెరా ఆవిష్కరణ

హైదరాబాద్/ అమరావతి: ఏపీలో తయారుచేసిన మొదటి డ్రోన్‌ను కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఏపీ ఇన్నోవేషన్‌సొసైటీ, డ్రోన్ తయారీ సంస్థ ఓమ్నిప్రెసెంట్ భాగస్వామ్యంతో కంపెనీ నెలకొల్పాక తయారుచేసిన తొలి డ్రోన్ ఇదే.

కనుమ్మగప్పుతున్న నేరగాళ్లు

గ్యాస్, రేషన్ ఆధారంగా చిరునామాలు సేకరించే ప్రయత్నాలు..తొలి రెండురోజుల్లో 60% సర్వే పూర్తి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ:
నేరస్థుల వివరాల సేకరణకు వెళ్తున్న పోలీసు బృందాలకు రకరకాల అనుభవాలు ఎదురవుతున్నాయి. నేరాలను వృత్తిగా చేసుకొన్న కరుడుగట్టిన నేరస్థులు పోలీసుల కంటపడకుండా తప్పించుకొంటున్నారు. కొన్నేండ్ల కిందట నేరాలు చేసి, చాలాకాలంగా వాటికి దూరంగా ఉన్న పాత నేరస్థులు మాత్రమే ఇండ్లల్లో ఉంటున్నారు. నేరస్థుల ఇండ్లకు వెళ్లిన పోలీసు బృందానికి.. కరడుగట్టిన నేరస్థులు కనిపించకపోవడం.. కొన్నిచోట్ల కుటుంబసభ్యులు కూడా అందుబాటులో లేకపోవడంతో వారు వెనుదిరుగాల్సి వస్తున్నది. కొన్నిచోట్ల పోలీసు రికార్డుల్లో నమోదైన చిరునామాలో నేరస్థులు లేకపోవటం స్థానిక పోలీసు నిఘా వైఫల్యాన్ని బయటపెడుతున్నది. గురువారం నుంచి ప్రారంభించిన సకల నేరస్థుల సమగ్ర సర్వేలో పదేండ్ల నుంచి ఉన్న నేరస్థుల వివరాలు సేకరిస్తున్నారు. నేరస్థుల ఇండ్లకు వెళ్లి.. వారి ఫొటోలు, ఫింగర్‌ప్రింట్స్‌తోపాటు సమగ్ర సమాచారం సేకరించి జియోట్యాగింగ్ చేస్తున్నారు. మొదటిరోజు నేరస్థుల ఇండ్లకు వెళ్లిన పోలీసు సర్వే బృందాలకు దాదాపు పాత నేరస్థులే కనిపించారు. కరుడుగట్టిన ప్రొఫెషనల్ నేరస్థులు సర్వే బృందానికి కనిపించకుండా చాలాప్రాంతాల్లో తప్పించుకొన్నారు. కొన్నిప్రాంతాల్లో పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొని.. స్థానిక పోలీసులు చేస్తున్న సర్వేను పరిశీలిస్తున్నారు. 'వీళ్లంతా ఒకనాడు నేరాలు చేశారు. కేసులు ఎదుర్కొంటున్నారు. వీరు నేరాలు చేయడం మానేసినా.. నేరాలు ఆగడంలేదు కదా?! ఇటీవల నేరాలుచేసి పట్టిబడి, జైలుకెళ్లి విడుదలైన నేరస్థులు ఎక్కడ?' అంటూ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మొదటిరోజు ఎదురైన సమస్యలు, సవాళ్లపై సర్వేలో పాల్గొన్న పోలీసు బృందాలు రెండోరోజు కొంత సమాచారం సేకరించే ప్రయత్నాలు చేశారు. పోలీసురికార్డుల్లో ఉన్న చిరునామాలో నేరస్థులు లేకపోతే.. పాత చిరునామా ఆధారంగా ఇంటి యజమాని నుంచి సమాచారం సేకరిస్తున్నారు.

కొత్త చిరునామా కోసం వేట
నేరస్థుడి కుటుంబ వివరాలు, గ్యాస్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, ఆధార్‌కార్డు వివరాలను సేకరిస్తున్నారు. అదృశ్యమైన, చిరునామా మార్చిన నేరగాళ్ల కోసం రెండోరోజు సర్వేలో ఆరాతీశారు. పాత చిరునామాలో ఉన్నప్పుడు.. గ్యాస్ సిలిండర్, రేషన్ సరుకులు ఎక్కడి నుంచి తీసుకొన్నారో గుర్తించి.. సంబంధిత కార్యాలయంలో సంప్రదిస్తే.. నేరస్థుల కొత్త చిరునామా లభిస్తుందని పోలీసులు భావిస్తున్నారు. కొన్నిచోట్ల ఆయా నేరస్థులకు ఇండ్లు అద్దెకిచ్చిన యజమానుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. సకల నేరస్థుల సమగ్ర సర్వే ద్వారా సేకరించిన వివరాలను టీఎస్ కాప్ మొబైల్‌యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ యాప్ ఉన్న ట్యాబ్‌లను బందోబస్తు పోలీసులకు ఇస్తున్నారు. దీనితో పెట్రోలింగ్ పోలీసులు 24 గంటలూ నేరగాళ్లపై నిఘా పెట్టనున్నారు. బందోబస్తు పోలీసుల చేతిలో ఉండే ట్యాబ్‌లను అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో సెక్టార్లవారీగా జియోట్యాగింగ్ చేస్తున్నారు. తొలి రెండురోజుల్లో 60 శాతం సర్వే పూర్తయినట్టు సీనియర్ పోలీసు అధికారులు చెప్తున్నారు. మూన్నాలుగు రోజుల్లో సర్వే ఓ కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు. సర్వే ద్వారా నేరస్థుల వివరాలు సేకరించడమే గాక, ఏ తరహా నేరాలు చేస్తున్నారు? చైన్‌స్నాచింగ్ గ్యాంగులెన్ని ఉన్నాయి? దొంగతనాలు చేసే గ్యాంగులెన్ని ఉన్నాయి? గ్యాంగ్‌ల మధ్య సంబంధాలేమిటనే విషయాన్ని గుర్తిస్తున్నట్టు తెలిపారు.

భక్తులకు 'భగీరథ' నీరు

- మేడారానికి గోదావరి జలాలు
- నాలుగు లక్షల లీటర్ల సామర్థ్యంతో ట్యాంక్
- జాతర పరిసరాల్లో 100మీటర్లకో నల్లా
- క్యూలైన్లలోనూ పుష్ ట్యాప్‌లు



మేడారంలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్



జయశంకర్ జిల్లా ప్రతినిధి/నమస్తే తెలంగాణ: సమ్మక్క–సారలమ్మ దర్శనం కోసం మేడారం వచ్చే భక్తులకు తీపి కబురు. భక్తులకు ఈసారి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే మేడారంలో వాటర్‌ట్యాంక్, పైపులైన్ నిర్మించారు. ఆన్‌ఆఫ్ సిస్టంతో కూడిన నల్లాలను అమర్చుతున్నారు. ఈ నెల 25లోగా పనులు పూర్తి చేసి మరుసటి రోజునుంచి నీటిని అందించనున్నారు. నీటి సరఫరా కోసం మేడారంలోని జంపన్నవాగులో ఇన్‌ఫిల్టరేషన్‌వెల్స్ నిర్మించారు. ఈ వెల్స్ నుంచి భక్తులకు తాగునీరందించేందుకు మేడారం పరిసరాల్లో పైపులైన్లు వేశారు. వీటికి నల్లాలు అమర్చారు. ఇన్‌ఫిల్టరేషన్ వెల్స్ నుంచి విద్యుత్ మోటర్ల సహాయంతో పైపులైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

శరవేగంగా పనులు..

మేడారం వచ్చే భక్తులకు మిషన్ భగీరథ జలాలు అందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏటూరు నాగారం మండలం రొయ్యూరు వద్ద గోదావరి నది ఒడ్డున ఉన్న హెడ్‌వర్క్ నుంచి తాడ్వాయి మీదుగా మేడారం వరకు పైపులైన్ నిర్మించారు. మేడారంలో నాలుగు లక్షల లీటర్ల సామర్థ్యంతో చేపట్టిన వాటర్ ట్యాంక్ పనులు తుది దశకు చేరుకున్నాయి. మేడారంలోని సమ్మక్క–సారలమ్మ గద్దెల ప్రాంగణం నుంచి జంపన్నవాగు, చిలుకలగుట్ట, ఆర్టీసీ కాంప్లెక్స్, ఇంగ్లిష్ మీడియం రెసిడెన్షియల్, వనం మీదుగా వంతెనకు వెళ్లే రహదారుల పక్కన ఇంటర్నల్ పైపులైన్ నిర్మించి వంద మీటర్లకు ఒకటి చొప్పున నల్లాలను అమర్చుతున్నారు. ఇప్పటివరకు భక్తులు ఎక్కువగా విడిది చేసే, ప్రయాణించే ఈ ఆరు రహదారుల్లో 80 నల్లాలు ఏర్పాటు చేసినట్టు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రాంచంద్ వెల్లడించారు. ఈనెల 25లోగా ట్యాంక్, పైపులైన్, నల్లాల ఏర్పాటు మిగులు పనులన్నీ పూర్తి చేస్తామని, 26వ తేదీ నుంచి ఈ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. ఒక్కొక్కరికి ఐదు లీటర్ల తాగునీరు అందించాలనే ప్రణాళికతో మేడారంలో మిషన్ భగీరథ కార్యక్రమం పనులు చేస్తున్నట్టు రాంచంద్ తెలిపారు. క్యూలైన్లలో సైతం పుష్‌పుల్ ట్యాప్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

సాగర్‌లో రివర్సబుల్ పంపింగ్ సక్సెస్

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ డ్యాం ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో టర్బయిన్ల ద్వారా నీటి రివర్స్ పంపింగ్ విధానాన్ని విజయవంతంగా నిర్వహించినట్టు హైడల్ డైరెక్టర్ వెంకట్‌రాజన్ తెలిపారు. నాగార్జునసాగర్‌లో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టర్బయిన్ల ద్వారా విద్యుదుత్పత్తి తరువాత దిగువకు వెళ్లే నీటిని తిరిగి ప్రధాన డ్యాంలోకి రివర్సబుల్ పంపింగ్ విధానం ద్వారా తోడనున్నట్టు తెలిపారు. ప్రధాన విద్యుత్ కేంద్రంలోని 8 టర్బయిన్లలో మనదేశానికి చెందిన ఒకటి మినహాయిస్తే మిగతా ఏడు జపాన్‌కు చెందిన టర్బయిన్లను రివర్సబుల్ విధానానికి వినియోగించవచ్చని సూచించారు. 1980–85లో ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పుడే తొలిసారి పనిచేస్తున్నట్టు తెలిపారు. అప్పట్లో దానికి దిగువన నీటిని నిల్వ చేసేందుకు వీలు లేనందున రివర్స్ పంపింగ్ చేయలేదన్నారు.

6 గంటలు.. 22 కిలోమీటర్లు

బుల్లెట్‌పై రంగనాయకసాగర్ ఎడుమ కాల్వ పనుల పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్ ఎడుమ కాల్వ పనులను బుల్లెట్‌పై తిరుగుతూ పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ: 6 గంటలు.. 22 కిలో మీటర్లు చుట్టేసి రిజర్వాయర్ కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు. శుక్రవారం ఆయన సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్ రిజర్వాయర్ నుంచి ఎడువ కాల్వ నిర్మాణ పనులను బుల్లెట్‌పై తిరుగుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులు, ఏజెన్సీలకు దిశా నిర్దేశం చేశారు. ఆయా గ్రామాల్లోని రైతులతో మంత్రి నేరుగా మాట్లాడారు. 'జూలైలో రంగనాయకసాగర్‌కు గోదావరి జలాలు వస్తున్నాయి.. ఇక మీకు మంచిగా పంటలు పండుతాయి..' అంటూ మంత్రి హరీశ్‌రావు రైతులకు భరోసానిస్తూ ముందు కు సాగారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం ఇబ్రహీంపూర్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలతో కరువు పీడిత ప్రాంతాల రైతుల కళ్లల్లో ఆనందం నింపుతామని, ప్రాజెక్టుల నిర్మాణం లో తెలంగాణ కొత్త చరిత్రను సృష్టిస్తున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణ వేగం చూసి దేశమే ఆశ్చర్యపోతున్నదన్నారు. రికార్డు సమయం లో పూర్తిచేసి తెలంగాణ కోటి ఎకరాల మాగాణి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. సిరిసిల్ల జిల్లా అనంతగిరి, సిద్దిపేట జిల్లాలోని మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గౌరవెల్లి, గండిపెల్లి రిజర్వాయర్లకు భూసేకరణ దాదాపుగా పూర్తి కావొచ్చిందని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని చెప్పారు. భూమిలిచ్చిన రైతులకు చేతులు జోడించి నమస్కరిస్తున్నట్టు తెలిపారు. నష్టపరిహారంతోపాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రైతులు కోరిన చోటనే ఇండ్లు కూడా కట్టిస్తున్నామని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కోటి క్యూబిక్ మీట ర్ల మట్టి తరలింపు లక్ష్యంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 25 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తరలించామని, వచ్చే ఆరునెలల్లో 75 లక్షల క్యూబిక్‌మీటర్ల మట్టిని తరలిస్తామన్నారు. రాష్ట్రంలో పాలమూరు, సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని తెలిపారు. ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. మంత్రి వెంట కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ హరిరామ్, ఎస్‌ఈ వేణు, ఈఈ ఆనంద్ ఉన్నారు.

ఆదివాసీల సమస్యకు త్వరలో పరిష్కారం

- గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- దర్బార్‌లో ప్రస్తావించిన అంశాలు ప్రభుత్వం దృష్టికి
- అటవీశాఖ మంత్రి జోగు రామన్న





దర్బార్‌లో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న.. నాగోబాను దర్శించుకుంటున్న మంత్రి జోగు రామన్న, ఎంపీ నగేశ్

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి: ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని అటవీ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందర్భంగా శుక్రవారం నిర్వహించిన దర్బార్‌కు మంత్రి హాజరయ్యా రు. ఏటా నాగోబా జాతరలో ఆదివాసీలు సమూహంగా ఏర్పడి తమ సమస్యలను చర్చించుకుంటున్నారని, 63 ఏండ్లుగా దర్బార్ జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ఇరువర్గాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, డీజీపీ మహేందర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు జిల్లాలో పర్యటించి ఇరువర్గాల నాయకులతో చర్చించినట్టు మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. వివిధ పథకాల అమలు కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నట్టు చెప్పారు. భూ సమగ్ర సర్వేలో భాగంగా రెండో విడతలో గిరిజనులకు పంపిణీ చేసిన ఆర్‌వోఎఫ్ఆర్ భూములను సర్వే చేయించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీ జీ నగేశ్, జెడ్పీ చైర్‌పర్సన్ శోభారాణి, ఆదిలాబాద్, మంచిర్యాల కలెక్టర్లు డీ దివ్య, ఆర్వీ కర్ణన్, ఎస్పీ విష్ణు వారియర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాళేశ్వరంలో గవర్నర్ పర్యటన

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: గవర్నర్ నరసింహన్ శనివారం కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించనున్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆయన వెంట వస్తున్నారు. ఉదయం 7.45 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలీక్యాప్టర్‌లో బయలుదేరి 8.30 గంటలకు కాళేశ్వరానికి చేరుకొని కాళేశ్వర, ముక్తేశ్వర క్షేత్రంలో పూజలు చేస్తారు. అనంతరం కన్నెపల్లి, మేడిగడ్డ పంప్‌హౌస్ పనులు పరిశీలిస్తారు. ఉదయం 10గంటలకు ఏరియల్ వ్యూ ద్వారా మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించి అన్నారం బ్యారేజీ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి సుందిళ్ల బ్యారేజీ వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు పెద్దపల్లి జిల్లా నందిమేడారం వద్ద నిర్మిస్తున్న ఆరో ప్యాకేజీ పనులు చూసి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌కు చేరుకొని ఎనిమిదో ప్యాకేజీ పనులు పరిశీలించి అక్కడే భోజనం చేస్తారు. పంప్‌హౌస్‌లు, సర్జ్‌పూల్స్ పనులను పరిశీలించి నేరుగా హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.



'పల్లె ప్రగతి నిద్ర'తో ప్రజల వద్దకు

- స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

శాయంపేట: 'పల్లె ప్రగతి నిద్ర' పేరిట కార్యక్రమాలు చేపడుతూ మారుమూల పల్లెలకు సైతం వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకుంటున్నట్టు అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా శాయంపేట మండలం కొప్పులలో గురువారం రాత్రి 'పల్లెప్రగతి నిద్ర' చేపట్టారు. శుక్రవారం ఉదయం ఎడ్ల బండిపై వెళ్తున్న మహిళా కూలీలతో మాట్లాడి ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. కొద్ది దూరం ఆయన ఎడ్లబండిని నడిపారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేశారు.



కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ నాయకులు

గులాబీ పార్టీలో భారీగా చేరికలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: గులాబీ పార్టీలోకి వలసలు జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం కూడా భారీగా పార్టీలో చేరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో ఉమ్మడి పాలమూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మురళీధర్‌తోపాటు టీడీపీ, కాంగ్రెస్‌లకు చెందిన 500 మందికిపైగా మంత్రి జూపల్లి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ముదిగొండ, కొత్తగూడెం మండలాలకు చెందిన పలువురు ఎంపీ పొంగులేటి సమక్షంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల ఎంపీపీ చాట్ల పద్మతోపాటు మరో 8 మంది న్యూడెమోక్రసీ నేతలు టీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే పాయం సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. టీఆర్ఎస్‌కు బాసటగా నిలుస్తామంటూ నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం పెద్దమ్మకాడి తండావాసులు తీర్మానం చేశారు. ఈ ప్రతిని మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి అందజేశారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోడిపుంజులతండాలో 55 కుటుంబాల వారు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

రైతుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: మంత్రి తుమ్మల

తిరుమలాయపాలెం: రైతుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో ఆకేరుపై రూ.9.60 కోట్ల వ్యయంతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణానికి, కేజీబీవీలో రూ.2.05 కోట్ల వ్యయంతో తరగతి గదుల నిర్మాణానికి ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. కోటి ఎకరాలకు నీరందించే లక్ష్యంతో సాగునీటి పథకాల నిర్మాణాలు చేపట్టామన్నారు.

వేగంగా మిషన్ కాకతీయ

జూన్ చివరికల్లా పూర్తి చేయాలి.. డిప్యూటీ సీఎం కడియం ఆదేశం



సమీక్షలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎంపీ దయాకర్, మేయర్ నరేందర్, కలెక్టర్ ఆమ్రపాలి కాట

వరంగల్ ప్రధాన ప్రతినిధి/నమస్తే తెలంగాణ : మిషన్ కాకతీయ నాల్గోదశతో పాటు మొదటి మూడు దశల పనులను జూన్ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఆదేశించారు. రైతాంగాన్ని ఆదుకొనేందుకు సీఎం కేసీఆర్ పడుతున్న తపనను అధికారులు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఇందు కోసం జేసీలు చెరువుల వారీగా, పనుల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్–భూపాలపల్లి జిల్లాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులతో డిప్యూటీ సీఎం కడియం శుక్రవారం సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తే కాకతీయుల రాజధానిగా ఉన్న వరంగల్ అని గుర్తు చేశారు. నాల్గవ దశలో చేపట్టే చెరువుల పునరుద్ధరణ పనులను ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభించే విధంగా చూడాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం కింద నాల్గవ దశలో చేపట్టనున్న 708 చెరువుల పునరుద్ధరణ పనులకు అంచనాలు, పరిపాలనపరమైన అనుమతులు, టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మొదటి మూడు దశల పనులను పెండింగ్‌లో ఉంచకుండా చెల్లింపుల ప్రక్రియతో సహ పూర్తిచేయాలన్నారు. పెండింగ్ బిల్లులు, అనుమతుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇంజినీర్లందరూ 11వ శతాబ్దంలో కట్టిన పాకాల చెరువును సందర్శించి, మిగులు జలాలు తిరిగి కాల్వల ద్వారా పొలాలకు వెళ్లడంపై అధ్యయనం చేయాలన్నారు. వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు పసునూరి దయాకర్, అజ్మీరా సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు వారి వారి నియోజకవర్గాల్లో ఉన్న వాస్తవ పరిస్థితిని వివరించారు.

కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెప్తారు

కోటగిరి: సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారని, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం బస్వాపూర్‌లో మంత్రి 50 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు పనిగట్టుకొని లేనిపోని విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదోళ్ల ఇండ్లు కట్టకుండానే బిల్లులు దోచుకున్నారన్నారన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు పంటలకూ రూ. 8 వేల చొప్పున పెట్టుబడి కింద మే నెల నుంచి చెక్కులను అందజేయనున్నట్టు తెలిపారు. కాళేశ్వరం పనులు పూర్తి కాగానే నిజాంసాగర్ కింద ఆయకట్టుకు సరిపడా నీరందుతుందని చెప్పారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి



అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

బాన్సువాడ / నమస్తే తెలంగాణ : రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషిచేస్తున్నట్టు మంత్రి పోచారం అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని తన స్వగృహంలో శుక్రవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ , సీపీఐ, సీపీఎం, బీజేపీ తదితర పార్టీల నాయకుల సూచనలను పరిశీలిస్తామన్నారు. బాన్సువాడ నుంచి రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా, ఎంపీతో తాను ఈ విషయమై మాట్లాడానని మంత్రి చెప్పారు. వారంతపు సంత నిర్వహించిన స్థలంలో మున్సిపాలిటీ భవనం నిర్మాణం చేపడుతే బాగుంటుందా అని అడుగగా వారు ఏవైనా కార్యక్రమాల కోసం ఖాళీ స్థలం ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

మళ్లీ పెరిగిన చలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిన్నమొన్నటి వరకు పెరిగిన ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరి అయిన జనం తాజాగా పెరిగిన చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 5.6 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 8.5, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో 9 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా శని, ఆదివారాల్లోనూ చలి తీవ్రత పెరిగే అవకాశం ఉన్నదని టీఎస్‌డీపీఎస్ (తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ) అధికారులు తెలిపారు.

చలి వణుకు

జిల్లా	గరిష్ఠం	కనిష్ఠం
కుమ్రంభీం ఆసిఫాబాద్	34.6	5.6
ఆదిలాబాద్	34.6	8.5
కామారెడ్డి	33.2	9.0
నిర్మల్	35.1	9.0
మంచిర్యాల	35.6	9.1
మేడ్చల్	35.2	9.6
రాజన్న సిరిసిల్ల	35.8	9.6
జగిత్యాల	34.8	9.7
వికారాబాద్	34.9	9.7
నిజామాబాద్	36.0	9.9
పెద్దపల్లి	35.7	10.3
సంగారెడ్డి	32.9	10.5
నాగర్‌కర్నూల్	32.8	10.6
రంగారెడ్డి	34.6	10.7
జయశంకర్ భూపాలపల్లి	35.1	10.9
సిద్దిపేట	32.4	11.0
మహబూబ్‌నగర్	35.4	11.0
భద్రాద్రి కొత్తగూడెం	35.7	11.1
కరీంనగర్	35.3	11.2
మహబూబాబాద్	35.4	11.5
వరంగల్ అర్బన్	33.2	11.8
వరంగల్ రూరల్	34.6	11.9
మెదక్	34.6	12.1
జనగామ	34.6	12.5
యాదాద్రి భువనగిరి	34.9	12.5
జోగుళాంబ గద్వాల	34.9	13.1
హైదరాబాద్	35.4	13.5
నల్లగొండ	35.8	13.8
ఖమ్మం	34.9	14.1
వనపర్తి	34.9	14.6
సూర్యాపేట	35.8	15.7

ప్రజలు మెచ్చేలా పోలీసు వ్యవస్థలో మార్పులు

- నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటించిన డీజీపీ



నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి/సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి: ప్రజలు మెచ్చేలా పోలీసు వ్యవస్థలో మార్పులు తీసుకు వస్తున్నట్టు డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటించారు. సంగారెడ్డిలో సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాల పోలీసు అధికారులతో శాంతిభద్రతలపై సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంతోపాటు పోలీసులకు శిక్షణనిచ్చి నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని పోలీసు స్టేషన్లలో ఒకే రకమైన సేవలు అందేలా.. స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలకన్నా రేటింగ్‌లో నంబర్–1గా నిలిచేలా పోలీసులు పనిచేయాలని సూచించారు. బాధ్యతాయుతంగా పనిచేసి నేర రహిత తెలంగాణగా నిలుపాలన్నారు. ఆయా సమావేశాల్లో నిజామాబాద్ కలెక్టర్ ఎం రామ్మోహన్‌రావు, హైదరాబాద్ రీజియన్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర, డీఐజీ ఎన్ శివశంకర్‌రెడ్డి, సీపీ కార్తికేయ శర్మ, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాల ఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, చందనదీప్తి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

నర్సంపేటలో ప్రేమికుల ఆత్మహత్య



మహ్మద్ నజ్మిన్, భరత్(ఫైల్)

నర్సంపేట, నమస్తేతెలంగాణ: వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేటలో ప్రేమజంట ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. దుగ్గొండి మండలం రేఖంపల్లికి చెందిన కొలుగూరి భరత్(25) నర్సంపేటలో కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్నాడు. డిగ్రీ చదువుతున్న ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన మహ్మద్ నజ్మిన్(22) అదే ఇన్‌స్టిట్యూట్‌లో కంప్యూటర్ శిక్షణలో చేరింది. వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. నజ్మిన్ పీజీ పూర్తి చేసింది. గత మూడు నెలలుగా ఆమె సదరు ఇన్‌స్టిట్యూట్‌లో ఇన్‌స్ట్రక్టర్‌గా చేరింది. ఈ క్రమంలో ఆమెకు మరో యువకుడితో వివాహం నిశ్చయమైంది. ఈనెల 22న ఎంగేజ్‌మెంట్ జరుగాల్సి ఉంది. ఈ విషయాన్ని బుధవారం భరత్ దృష్టికి తీసుకెళ్లింది. అదేరోజు సాయంత్రం ఆన్‌లైన్‌లో క్రిమిసంహారక మందును ఎంపిక చేసుకున్నారు. బయటకు వెళ్లి కొనుగోలు చేసుకొని తిరిగి ఇన్‌స్టిట్యూట్‌కు చేరుకుని మందు తాగారు. ఆ వెంటనే భరత్ మందు తాగిన విషయాన్ని బంధువులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చాడు. వెంటనే వారి బంధువులు వీరిద్దరిని స్థానిక ఏరియా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించారు.

గూడ్స్ రైలు ఢీకొని ముగ్గురు మృతి

- తెల్లవారితే పుట్టినరోజనగా బాలుడి దుర్మరణం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



నవ్య, సర్వేంద్ర(ఫైల్)

కామారెడ్డి, నమస్తే తెలంగాణ: కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ప్లాట్‌ఫారం దాటుతుండగా గూడ్స్ ఢీకొని ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో నాలుగేండ్ల బాలుడు కూడా ఉన్నాడు. తెల్లవారితే పుట్టిన రోజనగా ఆ బాలుడు మృత్యువాత పడటం కలిచివేసింది. భిక్కనూరు మండలం తిప్పాపూర్‌కు చెందిన బోయిని నవ్య (19), లింగంపేటకు చెందిన బాలవ్వ(60), ఆమె మనుమడు మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్‌కు చెందిన సర్వేంద్ర(4) మొదటి ప్లాట్‌ఫాంపై ఉదయం 9 గంటలకు కాచిగూడ–మన్మాడ్ ప్యాసింజర్ నుంచి దిగారు. ప్లాట్‌ఫారం దాటుతుండగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న గూడ్స్ రైలు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో నవ్య, సర్వేంద్ర అక్కడికక్కడే మృతి చెందారు. బాలవ్వ కామారెడ్డి ఏరియా దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సంక్రాంతి పండుగకు బాలవ్వ ఝాన్సీలింగాపూర్ వెళ్లింది. కూతురు ఉమ, ఇద్దరు మనుమలతో కలిసి అక్కన్నపేటలో రైలు ఎక్కి కామారెడ్డిలో దిగారు. కూతురు, ఆమె పెద్దకుమారుడు మొదట పట్టాలు దాటగా బాలవ్వ, సర్వేం ద్ర వారి వెనుకే ఉన్నారు. అదే సమయంలో వచ్చిన గూడ్సు వీరిని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. నవ్య రోజూ తిప్పాపూర్ నుంచి రైలులో వస్తుంది. జిల్లా కేంద్రంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో బీకాం ఫైనలియర్ చదువుతున్నది. కళాశాలకు వెళ్లేందుకు రైలు పట్టాలు దాటే క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. నవ్య తండ్రి నర్సింలు బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. శనివారం సర్వేంద్ర పుట్టిన రోజు కావడంతో వేడుకలు అమ్మమ్మ ఇంట్లో జరుపుకొందామని బయలుదేరగా ఈ ఘటనతో విషాదఛాయలు అలుముకున్నాయి.

నమస్తే తెలంగాణ
ఆట
[హైదరాబాద్]
శనివారం 20 జనవరి 2018



జాతీయ ఎస్‌జీఎఫ్ కరాటే చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన హైదరాబాద్ విద్యార్థిని చందనను సన్మానిస్తున్న రాష్ట్ర క్రీడల మంత్రి పద్మారావు గౌడ్. జపాన్‌లో జరుగనున్న ఆసియా కరాటే చాంపియన్‌షిప్‌నకు చందన అర్హత సాధించింది.



'సీఎం కప్' కరాటే పోటీలు ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో చీఫ్ మినిస్టర్ కప్-2018 3వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగే ఈ పోటీలను ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కరాటేతో విద్యార్థులు, యువతీ యువకుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, యుద్ధ విద్యకు సంబంధించిన పోటీలకు విద్యార్థినులు ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో 24 రాష్ర్టాల నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

20 వికెట్లు తీయడం సానుకూలాంశం!

- టెస్టు సిరీస్ ఓటమిపై స్పందించిన ధోనీ
- చెన్నైకే నా మొదటి ప్రాధాన్యం



చెన్నై: దక్షిణాఫ్రికా గడ్డపై వరుసగా రెండు టెస్టుల్లో ఓడిన భారత్‌పై విమర్శల వర్షం కురుస్తున్న వేళ... మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ జట్టుకు బాసటగా నిలిచాడు. పరిస్థితులు వ్యతిరేకంగా ఉన్నా.. మ్యాచ్‌లో 20 వికెట్లు పడగొట్టడం అత్యంత సానుకూలాంశమన్నాడు. 'ఓటమి కంటే సానుకూలాంశాలను చూడాలి. మ్యాచ్ గెలువాలంటే 20 వికెట్లు తీయాలి. లేదంటే డ్రా కోసం ప్రయత్నించాలి. కానీ తక్కువ స్కోర్లు నమోదైన మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం కష్టం. ప్రతిసారి మ్యాచ్ గెలిచే స్థితిలో ఉన్నా.. పరిస్థితులు తారుమారు చేశాయి' అని ధోనీ పేర్కొన్నాడు. ఐపీఎల్ రిటెన్షన్ ముగియకముందు చాలా ఫ్రాంచైజీలు తనను సంప్రదించాయని మహీ వెల్లడించాడు. అయితే తన మొదటి ప్రాధాన్యం మాత్రం సూపర్‌కింగ్స్‌నని చెప్పాడు. 'వేరే ఫ్రాంచైజీలకు ఆడాలని నేనెప్పుడూ భావించలేదు. చాలా మంది కలిశారు. కానీ చెన్నైని వదులుకోవాలనుకోలేదు. ఇది నా రెండో స్వస్థలం. ఇక్కడి అభిమానులు సొంత వాడిలా చూసుకున్నారు. నిషేధం సమయంలోనూ మద్దతుగా నిలిచారు. స్పాట్ ఫిక్సింగ్ కారణంగా ఆటగాళ్లపై ప్రభావం పడినా.. సీఎస్‌కే బ్రాండ్‌కు నష్టం వాటిల్లలేదు' అని ఈ జార్ఖండ్ ప్లేయర్ వ్యాఖ్యానించాడు. లక్ష్మీపతి బాలాజీని బౌలింగ్ కోచ్‌గా నియమించుకున్న సీఎస్‌కే హెడ్ కోచ్‌గా ఫ్లెమింగ్, బ్యాటింగ్ కోచ్‌గా హస్సీ, ఫిజియో, ట్రెయినర్లు అంత పాత వాళ్లనే తీసుకోవడానికి మొగ్గు చూపుతున్నది.

బంగ్లా 'భారీ' విజయం

- లంకపై 163 పరుగుల తేడాతో గెలుపు

ఢాకా: తమ వన్డే క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్ అతిపెద్ద విజయం (పరుగుల పరంగా) నమోదు చేసింది. ముక్కోణపు సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 163 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. దీంతో 2012లో విండీస్‌పై 160 పరుగుల తేడాతో నెగ్గిన రికార్డును బ్రేక్ చేసింది. ముందుగా బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 320 పరుగులు చేసింది. తమీమ్ ఇక్బాల్ (84), షకీబ్ (67), ముష్ఫికర్ (62), అనాముల్ హక్ (35) రాణించారు. తర్వాత శ్రీలంక 32.2 ఓవర్లలో 157 పరుగులకే కుప్పకూలింది. తిసారా పెరీరా (29) టాప్ స్కోరర్. బ్యాటింగ్‌లో రాణించిన షకీబ్ బౌలింగ్‌లోనూ 3 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. ఈ టోర్నీలో లంకకు ఇది వరుసగా రెండో పరాజయం. షకీబ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

భారత్ 'తీన్'మార్..



రాయ్ (4/20)

అండర్ - 19 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ విజయం
జింబాబ్వేపై 10 వికెట్ల తేడాతో గెలుపు
క్వార్టర్స్‌లో బంగ్లాదేశ్‌తో అమీతుమీ!



గిల్ (90★)
దేశాయ్ (56★)

మౌంట్ మౌన్‌గని:

చూడటానికి కుర్రాళ్లే... ఆటలో మాత్రం సీనియర్లను తలపిస్తున్నారు. ఆడుతున్నది విదేశాల్లోనే అయినా.. ప్రత్యర్థులకు అనుకూలంగా ఉండే పిచ్‌లపై చెలరేగిపోతున్నారు. ఫలితంగా అండర్-19 ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్లు తీన్‌మార్ మోగించారు. హ్యాట్రిక్ విజయాలతో గ్రూప్-బిలో టాప్‌లో నిలిచారు. ఇప్పటికే క్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకున్నా.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సంచలనాత్మక ప్రదర్శనతో జింబాబ్వేను చిత్తు చేశారు. ప్రత్యర్థుల అనుభవలేమితో ఆడుకున్న టీమ్‌ఇండియా బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆల్‌రౌండ్ షో చూపెట్టింది..!


అండర్-19 ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్ల జోరు కొనసాగుతున్నది.. ఎదురొచ్చిన ప్రతి జట్టును అలవోకగా ఓడిస్తూ వరుస విజయాలతో హోరెత్తిస్తున్నారు. ఫలితంగా శుక్రవారం జరిగిన గ్రూప్-బి ఆఖరి లీగ్ మ్యాచ్‌లోనూ టీమ్‌ఇండియా 10 వికెట్ల తేడాతో జింబాబ్వేపై గెలిచింది. దీంతో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించిన భారత్ 6 పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 48.1 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌటైంది. టీమ్‌ఇండియా స్పిన్నర్లు అనుకూల్ రాయ్ (4/20), అభిషేక్ (2/22) ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. శుంభ (36) టాప్ స్కోరర్. ఆరంభంలో కాస్త ఫర్వాలేదనిపించిన జింబాబ్వే.. మిడిలార్డర్ వైఫల్యంతో తక్కువ స్కోరుకే పరిమితమైంది. ఆరుగురు బ్యాట్స్‌మెన్ సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. రొచి (31), మాదెవెరె (30) ఓ మాదిరిగా ఆడారు. ఓ దశలో 110/4 స్కోరుతో పటిష్టస్థితిలో ఉన్న జింబాబ్వేకు స్పిన్నర్లు చుక్కలు చూపెట్టారు. కేవలం 44 పరుగులిచ్చి చివరి 6 వికెట్లను కూల్చారు. అర్షదీప్ 2, మావి, పరాగ్ చెరో వికెట్ తీశారు.

ఓపెనర్లే ముగించారు..

లక్ష్య ఛేదనలో భారత్ 21.4 ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా 155 పరుగులు చేసి గెలిచింది. ప్రత్యర్థుల బౌలింగ్ బలహీనంగా ఉండటంతో ఓపెనర్లు శుభమ్ గిల్ (59 బంతుల్లో 90 నాటౌట్; 14 ఫోర్లు, 1 సిక్స్), హర్విక్ దేశాయ్ (73 బంతుల్లో 56 నాటౌట్; 8 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగి ఆడారు. ముఖ్యంగా గిల్.. ప్రత్యర్థుల బౌలింగ్‌ను ఎదుర్కొన్న తీరు సూపర్బ్. అద్భుతమైన స్ట్రయిట్ డ్రైవ్స్, భారీ హిట్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఓవరాల్‌గా ఈ టోర్నీలో భారత్ 10 వికెట్ల తేడాతో గెలువడం ఇది రెండోసారి. పపువా న్యూగినియాపై ఈ ఫీట్‌ను సాధించింది. నాకౌట్ బెర్త్‌ను ఖాయం చేసుకున్న పృథ్వీసేన.. ఈనెల 26న జరిగే క్వార్టర్‌ఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడే అవకాశాలున్నాయి.

ఒకే ఓవర్‌లో 37 పరుగులు

- దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ డుమిని సరికొత్త రికార్డు



డుమిని

జొహానెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ జేపీ డుమిని సరికొత్త రికార్డు సృష్టించాడు. ఒకే ఓవర్‌లో 37 పరుగులు బాది రికార్డు పుటల్లో పేరు నమోదు చేసుకున్నాడు. సఫారీ లిస్ట్-ఎ క్రికెట్‌లో భాగంగా కేప్ కోబ్రాస్, నైట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఫీట్‌ను సాధించాడు. కోబ్రాస్ తరఫున బరిలోకి దిగిన డుమిని.. నైట్ బౌలర్ ఎడ్డీ లీ వేసిన ఇన్నింగ్స్ 36వ ఓవర్‌లో తొలి నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఐదో బంతికి రెండు పరుగులు రాబట్టాడు. ఇక ఆఖరి బంతిని బౌలర్ నోబాల్‌గా వేయగా, దాన్ని బౌండరీగా మలిచాడు. తర్వాతి బంతికి సిక్సర్ కొట్టి మొత్తం 37 పరుగులు పూర్తి చేశాడు. డుమిని 37 బంతుల్లో 70 పరుగులు చేయడంతో కోబ్రాస్ విజయం సాధించింది. ఓవరాల్‌గా డుమిని ఘనత లిస్ట్-ఎ క్రికెట్‌లో రెండోది. ఢాకా ప్రీమియర్ లీగ్ సందర్భంగా బంగ్లా బౌలర్ అల్లావుద్దీన్ బాబు బౌలింగ్‌లో చిగుంబురా 39 పరుగులు రాబట్టాడు.

ఆ ముగ్గురు వెనక్కి ఎందుకొచ్చారు!

- నెట్ బౌలర్లను తిరిగి పంపిన టీమ్ మేనేజ్‌మెంట్
- సైనీ, శార్దూల్ కోసం మళ్లీ విజ్ఞప్తి



సైనీ

జొహానెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ జట్టు ఓటమికి ఒక్కో కారణం మెల్లమెల్లగా బయటకు వస్తున్నది. బలమైన జట్టుకు తోడుగా ముగ్గురు కుర్ర పేసర్లను నెట్‌బౌలర్లను తీసుకొని సఫారీ పర్యటనకు వచ్చిన టీమ్‌ఇండియా వాళ్లను సరైన రీతిలో ఉపయోగించుకుందా? అంటే లేదనే సమాధానం వస్తున్నది. ఈనెల 5న కేప్‌టౌన్‌లో తొలి టెస్టు మొదలుకాగానే ఆశ్చర్యకరంగా మహ్మద్ సిరాజ్, బాసిల్ థంపి, అంకిత్ రాజ్‌పుత్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ భారత్‌కు పంపించేసింది. దీనికి కారణాలను అటు బీసీసీఐగానీ, ఇటు టీమ్ మేనేజ్‌మెంట్ వెల్లడించడం లేదు. ఫలితంగా సరైన సన్నాహకాలు లేకుండా తొలి రెండు టెస్టులు ఆడిన టీమ్‌ఇండియా 0-2తో ఫ్రీడమ్ సిరీస్‌ను చేజార్చుకుంది. స్వదేశానికి తిరిగొచ్చిన ఈ త్రయం ఇప్పుడు ముస్తాక్ అలీ టోర్నీలో ఆడుతున్నారు. అసలు వీళ్లను ఎందుకు తీసుకెళ్లారు.. ఎందుకు పంపించారు..? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న.



శార్దూల్

సైనీ, శార్దూల్ కావాలి..

టెస్టు సిరీస్ చేజార్చుకున్న టీమ్‌ఇండియా ఇప్పుడు చివరి టెస్టు, పరిమిత ఓవర్ల సిరీస్ నేపథ్యంలో మరో కొత్త ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రాక్టీస్ కోసం తమకు నాణ్యమైన నెట్ బౌలర్లను ఇవ్వడం లేదని మేనేజ్‌మెంట్.. దక్షిణాఫ్రికా అధికారులపై ఫిర్యాదు చేసింది. దీంతో సరైన ప్రాక్టీస్ కోసం ఢిల్లీ, ముంబై పేసర్లు నవదీప్ సైనీ, శార్దూల్ ఠాకూర్‌లను ఆదివారం వరకు దక్షిణాఫ్రికాకు పంపించాలని మేనేజ్‌మెంట్ సెలెక్టర్లను కోరింది. సెలెక్టర్లు కూడా దీనికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. వన్డే జట్టులో ఉన్న ఠాకూర్‌ను ఇక్కడే ఉంచుకోవాలని భావిస్తున్నా.. సైనీ పరిస్థితి ఏంటో తెలియదు. ఈనెల 24న జరిగే మూడో టెస్టు జరుగనుంది. ఈ ఇద్దరు ఆదివారం ఇక్కడికి చేరుకున్నా.. మధ్యలో రెండు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. మరి ఇలాంటి సన్నాహకాల మధ్య టీమ్‌ఇండియా ఎలా ఆడుతుందో చూడాలి.

ఇంగ్లండ్‌దే రెండో వన్డే

- ఆస్ట్రేలియాపై ఘనవిజయం
- ఫించ్ సెంచరీ వృథా



ఫించ్
బెయిర్‌స్టో

బ్రిస్బేన్: యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియాకు చేజార్చుకున్న ఇంగ్లండ్ ..వన్డేల్లో ఇరుగదీస్తున్నది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో ఆసీస్‌పై ఘనవిజయం సాధించింది. కంగరూలు నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్..6 వికెట్లు కోల్పోయి 44.2 ఓవర్లలో 274 పరుగులు చేసి ఛేదించింది. బెయిర్‌స్టో(60), అలెక్స్ హేల్స్(57), రూట్(46 నాటౌట్) రాణించడంతో ఇంగ్లండ్‌కు కలిసొచ్చింది. స్టార్క్(4/59) ఆకట్టుకున్నాడు. అంతకుముందు ఆరోన్ ఫించ్(106) సెంచరీతో ఆసీస్ నిర్ణీత ఓవర్లలో 270/9 స్కోరు చేసింది. వార్నర్(38), ఫించ్ జట్టుకు శుభారంభం అందించినా..మిగతా బ్యాట్స్‌మెన్ వైఫల్యంతో భారీ స్కోరు అందుకోవడంలో విఫలమైంది. రూట్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం సిడ్నీలో జరుగుతుంది.

దవాఖానలో పీలే

లండన్: తీవ్రమైన అలసట కారణంగా బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం పీలే.. గురువారం రాత్రి బ్రెజిల్‌లోని ఓ దవాఖానలో చేరాడు. ప్రస్తుతం అతనికి వైద్య చికిత్స అందజేస్తున్న వైద్యులు అలసటకు కారణాలు తెలుసుకునే పనిలో పడ్డారు. పెద్ద ప్రమాదమేమి లేకపోయినా.. వరుసగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ వారాంతంలో 77 ఏండ్ల పీలే.. లండన్‌లో ఇంగ్లీష్ ఫుట్‌బాల్ రైటర్స్ అసోసియేషన్ (ఎఫ్‌డబ్ల్యూఏ) కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. కానీ దవాఖానలో చేరడంతో ఈ పర్యటనను అతను రద్దు చేసుకున్నాడు.

ప్రి క్వార్టర్స్‌లో వోజ్నియాకి

- నాదల్, సిలిచ్, దిమిత్రోవ్ కూడా..
- సోంగా ఔట్
- ఆస్ట్రేలియన్ ఓపెన్



వోజ్నియాకి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఐదో రోజు ఎలాంటి సంచలనాలు లేకుండా సాగింది. కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ సాధించాలన్న కసితో ఉన్న ప్రపంచ రెండో ర్యాంకర్ కరోలినా వోజ్నియాకి ప్రిక్వార్టర్స్ బెర్త్‌ను ఖాయం చేసుకోగా, పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ బుల్ నాదల్ ప్రిక్వార్టర్స్‌కు చేరుకున్నాడు. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్‌లో రెండోసీడ్ వోజ్నియాకి (డెన్మార్క్) 6-4, 6-3తో కికీ బెర్టన్స్ (నెదర్లాండ్స్)పై గెలిచింది. గంటా 26 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఒకసారి సర్వీస్‌ను కోల్పోయింది. కోర్టు ఆటకు అనువుగా లేదని కాసేపు అంపైర్‌తో వాగ్వాదానికి దిగిన ఈ డెన్మార్క్ ముద్దుగుమ్మ.. తొలిసెట్‌ను 41 నిమిషాల్లోనే ముగించింది. రెండోసెట్‌లో సర్వీస్‌ను చేజార్చుకోవడంతో కాస్త అసంతృప్తికి లోనైన వోజ్నియాకి రాకెట్‌ను నేలకేసి కొట్టింది. ఇతర మ్యాచ్‌ల్లో నాలుగోసీడ్ స్వితోలినా 6-2, 6-2తో కోస్టుక్‌పై, రెబరికోవా 7-5, 3-6, 6-1తో బొండారెంకోపై, కొంటావెంట్ 6-3, 1-6, 6-3తో ఒస్టాపెంకోపై గెలిచి తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించారు.

సోంగా ఔట్:

పురుషుల సింగిల్స్‌లో నాదల్ ముందంజ వేయగా, ఫ్రాన్స్ ప్లేయర్ విల్‌ఫ్రెడ్ సోంగా ఇంటిముఖం పట్టాడు. మూడోరౌండ్‌లో టాప్‌సీడ్ నాదల్ 6-1, 6-3, 6-1తో దామిర్ జుమ్‌హుర్ (బోస్నియా)పై ఏకపక్షంగా గెలిచాడు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్పెయిన్ స్టార్ బలమైన సర్వీస్‌లతో ప్రత్యర్థిని కట్టిపడేశాడు. మరో మ్యాచ్‌లో కిర్గియోస్ 6-7 (5/7), 6-4, 6-7 (6/8), 6-7 (5/7)తో సోంగాను చిత్తు చేశాడు. చెరో 28 ఏస్‌లు సంధించిన ఈ మ్యాచ్‌లో ఫ్రాన్స్ ఆటగాడు అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. ఇతర మ్యాచ్‌ల్లో దిమిత్రోవ్ 6-3, 4-6, 6-4, 6-4తో రుబ్లెవ్‌పై, బుస్టా 7-6 (7/4), 4-6, 7-5, 7-5తో ముల్లర్‌పై, ఆండ్రీ సెప్పి 6-3, 7-6 (7/4), 6-7 (3/7), 6-7 (5/7) కార్లోవిచ్‌పై, సిలిచ్ 7-6 (7/4), 6-3, 7-6 (7/4)తో హారిసన్‌పై గెలిచారు.

బోపన్న, శరణ్ ముందంజ



బోపన్న

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత ఆటగాళ్ల జోరు కొనసాగుతున్నది. శుక్రవారం వేర్వేరు మ్యాచ్‌ల్లో విజయాలతో రోహన్ బోపన్న, దివిజ్ శరణ్ ప్రి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. భారత్,అమెరికా జోడీ శరణ్, రామ్ 4-6, 7-6(7-4), 6-2 తేడాతో ఇటలీ స్పెయిన్ ద్వయం ఫాబియో ఫాగ్నిని, మార్సెల్ గ్రానోలెర్స్‌పై ఉత్కంఠ విజయాన్నందుకుంది. రెండు గంటల ఎనిమిది నిమిషాల సుదీర్ఘ పోరులో రెండు జోడీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరుస్తూ శరణ్..కీలకమైన రెండో సెట్‌లో నెట్‌తో ఆకట్టుకున్నాడు. అంతేగాక కళ్లుచెదిరే ర్యాలీలతో ప్రత్యర్థి జోడీని కంగుతినిపించాడు. మరోవైపు భారత్, ఫ్రాన్స్ ద్వయం బోపన్న, రోజర్ వాసెలిన్ 6-2, 7-6(3)తో పోర్చుగల్, అర్జెంటీనా జంట జావో సౌస, లియోనార్డో మేయర్‌పై అలవోక విజయం సాధించారు. మొదటి నుంచే దూకుడైన ఆటతీరుతో కనబర్చిన బోపన్న, వాసెలిన్..వరుస సెట్లలో ప్రత్యర్థిని మట్టికరిపించింది. ఆదివారం జరిగే ప్రీక్వార్టర్స్‌లో బోపన్న, వాసెలిన్ జోడీ పెవిక్, మారక్ ద్వయాన్ని ఎదుర్కొంటుంది.

రెండో ర్యాంక్‌లో మానవ్



మానవ్

న్యూఢిల్లీ: భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడు మానవ్ తక్కర్ అండర్-18 విభాగంలో ప్రపంచ రెండో ర్యాంకుకు దూసుకెళ్లాడు. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో మానవ్ 6452 పాయింట్లు సాధించి అగ్రస్థానానికి అడుగు దూరంలో నిలిచాడు. అంతకుముందు 18వ స్థానంలో ఉన్న మానవ్ ఏకంగా 16 స్థానాలు ఎగబాకడం విశేషం. స్నేహిత్ (24), మానుష్ (33), జీత్‌చంద్ర (36), పార్థ్ (43) ర్యాంకుల్లో నిలిచారు. ఇక బాలికల అండర్-15 విభాగంలో దియా చితాలె ఐదో ర్యాంకును దక్కించుకున్నది. అండర్-18 విభాగంలో అర్చన 34 నుంచి 18వ ర్యాంకుకు ఎగబాకింది. అండర్-15 బాలుర విభాగంలో జాతీయ జూనియర్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న పయాస్ జైన్ (11), జెహో (12), యశాంశ్ (46) టాప్-50లో స్థానం దక్కించుకున్నారు.

ద్యుతీచంద్‌కు ఊరట

న్యూఢిల్లీ: భారత అథ్లెట్ ద్యుతీ చంద్‌కు మరోసారి ఊరట లభించింది. పురుష హార్మోన్లు (హైపర్ ఆండ్రోగోనిజమ్) ఎక్కువ స్థాయిలో ఉన్న మహిళా అథ్లెట్లు పోటీల్లో పాల్గొనకుండా అంతర్జాతీయ అథ్లెటిక్ సమాఖ్య (ఐఏఏఎఫ్‌ఐ) తీసుకొచ్చిన వివాదాస్పద నిబంధనను క్రీడల మధ్యవర్తిత్వ కోర్టు (సీఏఎస్) మరో ఆరు నెలలు సస్పెండ్ చేసింది. దీంతో కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొనేందుకు ద్యుతీకి మార్గం సుగమమైంది. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్‌ఐ) క్వాలిఫయింగ్ ప్రమాణాలు అందుకుంటే ఆమె పోటీల్లో పాల్గొనొచ్చు. ఈ ఆరు నెలల కాలంలో హైపర్ ఆండ్రోగోనిజమ్ విధానాలను ఎలా ముందుకు తీసుకెళ్లే అంశంలో సీఏఎస్.. ఐఏఏఎఫ్‌కు సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది. పురుష హార్మోన్స్ ఎక్కువగా ఉన్నందున మిగతా మహిళా క్రీడాకారుల కంటే ఎక్కువ లబ్ది పొందుతున్న కారణంతో ఐఏఏఎఫ్ 2014లో ద్యుతీచంద్‌పై నిషేధం విధించిన సంగతి తెలిసిందే.

కివీస్ క్లీన్‌స్వీప్

- పాకిస్థాన్‌పై 5-0తో సిరీస్ కైవసం



వెల్లింగ్టన్: న్యూజిలాండ్ జట్టు గెలుపు లాంఛనాన్ని పూర్తి చేసింది. వరుస విజయాల జోరును కొనసాగిస్తూ ఆఖరిదైన ఐదో వన్డేలోనూ పాకిస్థాన్‌పై 15 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 5-0తో క్లీన్‌స్వీప్ చేసింది. అన్ని ఫార్మాట్లలో కలిపి వరుసగా 12 విజయాల రికార్డును కివీస్ సొంతం చేసుకున్నది. విలియమ్సన్ సేన నిర్దేశించిన 272 పరుగుల లక్ష్యఛేదనలో మ్యాట్ హెన్రీ(4/53), సాంట్నర్(3/40) ధాటికి పాక్ 49 ఓవర్లలో 256 పరుగులకు కుప్పకూలింది. హారిస్ సోహైల్(63), షాదాబ్ ఖాన్(54) అర్ధసెంచరీలతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టె ప్రయత్నం చేశారు. వీరిద్దరు కలిసి ఆరో వికెట్‌కు 105 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలుత ఓపెనర్ మార్టిన్ గప్టిల్(100) సెంచరీతో కివీస్ నిర్ణీత ఓవర్లలో 271/7 స్కోరు నమోదు చేసింది. ఆదిలోనే కొలిన్ మున్రో(34)ను ఔట్ చేసి రుమాన్ రయిస్(3/67) కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. కెప్టెన్ విలియమ్సన్(22)తో కలిసి గప్టిల్ ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశాడు. పాక్ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ తన కెరీర్‌లో 13వ సెంచరీని నమోదు చేసుకున్నాడు. రాస్ టేలర్(59) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు.

జిమ్నాస్టిక్స్ వైద్యుడిపై లైంగిక ఆరోపణలు

చికాగో: అమెరికా జిమాస్టిక్ మాజీ వైద్యుడు లార్రీ నాసర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఇప్పటికే వంద మందికిపైగా బాధితులు ఉండగా... ఈ వారం రోజుల్లో పదిమందికి పైగా నాసర్ వేధింపుల బాగోతాన్ని బయటపెట్టారు. తాజాగా ఒలింపియన్ జిమ్నాస్ట్ మెక్‌కైలా మరోనే కూడా తనను నాసర్ కొన్నేండ్లపాటు లైంగికంగా వేధించాడని ఆరోపించింది. తాను ఆట నుంచి తప్పుకున్న తర్వాత కూడా ఇప్పటికీ వేధిస్తున్నాడని స్థానిక కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నది. పదిహేనేండ్ల వయసులో ఉన్నపుడు టోక్యో పర్యటన సందర్భంగా డాక్టర్ తనకు నిద్రమాత్రలు ఇచ్చి ఆఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిపింది. జాతీయ జట్టు శిక్షణ శిబిరంలో ఉన్న సమయంలోనే డాక్టర్ నాసర్ వికృత చేష్టలు చేసేవాడని, తల్లిదండ్రులు అక్కడికి రాకుడదన్న నిబంధన కారణంగా ఎవరూ అతని చేష్టలను గమనించలేదని వాపోయింది. నాసర్‌కు ఇప్పటికే 60 ఏండ్ల జైలు శిక్ష పడగా...తాజాఆరోపణల నేపథ్యంలో శిక్షను పొడగిస్తారా అన్నది తేలనుంది.

ఇరిగేట్ గ్యాప్ ఆయకట్టుకు పరిపాలన అనుమతులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రామప్ప చెరువు నుంచి వంగపల్లి ములుగు ఘన్‌పూర్ చెరువుకు ఫీడర్ చానల్ ద్వారా గ్యాప్ ఆయకట్టుకు నీరందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫీడర్ చానల్ కోసం రూ.17.58 కోట్ల పరిపాలన అనుమతులు ఇచ్చింది. శుక్రవారం నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కేజోషి ఉత్తర్వులు జారీచేశారు.

వరంగల్‌లో మైనార్టీ సంక్షేమ కమిటీ పర్యటన నేడు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర అసెంబ్లీ మైనార్టీ సంక్షేమ కమిటీ శనివారం వరంగల్(అర్బన్) జిల్లాలో పర్యటించనున్నది. జిల్లాలో కబ్జాలకు గురైన వక్ఫ్ భూములను పరిశీలించనున్నా రు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో డిప్యూటీ కలెక్టర్, అధికారులతో సమావేశమై వక్ఫ్ఆస్తుల పరిరక్షణ, మైనార్టీ సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నారని అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు తెలిపారు.22న పీఏసీ కమిటీ గీతారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీహాల్‌లో అగ్రికల్చరల్ కో-ఆపరేషన్, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖలకు సంబంధించి పెండింగ్ ఆడిట్‌పై, 25న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అధ్యక్షతన వ్యవసాయరంగంపై అసెం బ్లీలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు, 27న కే యాదవరెడ్డి అధ్యక్షతన శాసనమండలి హామీలఅమలు కమిటీ సమావేశమై పాఠశాల, ఉన్నత విద్యపై కౌన్సిల్‌లో ఇచ్చిన హమీల అమలుపై చర్చించనున్నది. 29న అసెంబ్లీహామీల అమలు కమిటీ వైద్యారోగ్యరంగంపై ప్రభుత్వ హామీలను సమీక్షించనున్నది. అసెంబ్లీ బీసీసంక్షేమ కమిటీ గంగాధర్‌గౌడ్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయాన్ని సందర్శించి అక్కడ రూల్ ఆఫ్ లా, బీసీ వర్గాలకు కల్పిస్తున్న సౌకర్యాలపై చర్చించనున్నది.





